ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

7-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 277, పేజీలు : 10+4 వెల : 6.50



విద్యార్థినులకు స్కూటర్లు: హిమాచల్ బిజెపి మేనిఫెస్టో

విక్టోరియా సరస్సులో కూలిన విమానం 5లో


# ఉపాధి హామీకి ప్రాధాన్యం

● గ్రామీణ దారుల అభివృద్ధి, మురుగునీటి వ్యవస్థ పనుల్లో ఉపాధి కూలీలకు అవకాశం ● చిన్న, సన్నకారు రైతులకు ప్రతి పైరుకోసం బోరు ఏర్పాటు ● పనిదినాల కల్పనలో దేశంలోనే మొదటి స్థానం ● ఉపాధి కూలీలకు తాజా ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి 15.11 కోట్ల పనిదినాలు ● రూ.3,084.94కోట్లు వేతనాలు చెల్లింపు



**విజయవాడ,నవంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ఉపాధిహామీ పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం తలపెట్టిన విద్యా.వైద్యం.అనుబంధ సేద్యపు పథకాల్లో, రోడ్ల నిర్వాహణ, విస్తరణాంశాల్లో ఉపాధి కూలీలకు పని కల్పిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం స్థిరమైన ప్రణాళికతో కార్యచరణను అమలు చేస్తోంది. ఇప్పటికే పనిదినాల కల్పన, వేతనాల చెల్లింపులో ఏపి నంబర్‌వన్‌గా నిలిచింది. తాజా ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో 15.11 కోట్ల పనిదినాలను కూలీలకు కల్పించారు. గ్రామీణప్రాంత శ్రామిక వర్గాలకు పనిలేదనే మాట రాకుండా ఉపాధి హామీ పథకంకీలకం కావాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇప్పటికి మనం ఉపాధి కల్పన, వేతనాలు విషయంలో దేశంలో ముందంజన ఉన్నామన్నారు. కూలీలకు వేతనాలుగా 3,084.94కోట్లు అందించామన్నారు.జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఉపాధి కూలీలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది.జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, జగనన్న పచ్చతోరణం, వైఎస్సాఆర్ జలకళ, గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్‌కింద కార్యమ్రాలు,గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కార్యక్రమాలను కచ్చితమైన ప్రాధాన్యతను ఇస్తూ నిర్వహించాలని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలకు అత్యంత ప్రయోజనం చేకూర్చే రోడ్ల మరమ్మత్తులు, మురునీటి పారుదల వ్యవస్థ తదితరాలను ప్రాధాన్యతా క్రమంలో ఉపాధి హామీని చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సాఆర్ హెల్త్‌క్లినిక్, వైఎస్సాఆర్ డిజిటల్ లైబ్రరీల నిర్మాణాల పూర్తికి ఉపాధి హామీ పథకం పరిధిలో పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.

అమూల్‌పాలసేకరణ పథకంకింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. బీఎంసీయూలను పూర్తి చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వస్తున్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రయారిటీ క్రమంలో వీటిని పూర్తి చేయడానికి తగిన కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలను ఇస్తూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, ప్రాసెస్‌లపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ఉపాధిహామీ పనులు అత్యంత నాణ్యాతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. పటిష్టమైన రహదారుల నిర్మాణం, మంచినీటి సరఫరా,గ్రామాల్లో పారిశుద్ధ్యం,స్వచ్ఛా సంకల్పం కార్యక్రమాలు అన్ని నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు.గ్రామాల్లో సాగునీటి ≫2

## మునుగోడులో టిఆర్ఎస్ ఘన విజయం

### పార్టీ మారిన రాజగోపాల్‌కు పరాజయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 6:** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అత్యంత ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల్లో టిఆర్ఎస్ సత్తా చాటింది. దాదాపు 10వేల ఓట్లకు పైగా మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. అధికార టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మధ్య హోరాహోరీగా కొనసాగిన పోరులో బిజెపిపై టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10,309 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు దీన్ని సెమీ ఫైనల్‌గా భావించిన ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించి, సర్వశక్తుల్ని ధారపోశాయి. దేశ రాజకీయాల్లోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్న ఈ ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకుని తమ సత్తా చాటాలని బిజెపి తీవ్ర ప్రయత్నాలు చేయగా, సిఎం కెసిఆర్ తన వ్యూహాలతో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి డిపాజిట్ కోల్పోగా, టిఆర్ఎస్-బిజెపి మధ్య సాగిన ఈ ఉత్కంఠ పోరులో 'కారు'పార్టీ విజయానికి దోహదం చేసిన అంశాలు కీలకంగా మారాయి.

**ముందు నుంచే పక్కా ప్లాన్...**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరి పదవికి రాజీనామా చేస్తారని, ఉప ఎన్నికలు వస్తాయన్న అంచనాలతో కొన్ని నెలల ముందునుంచే టిఆర్ఎస్ మునుగోడుపై దృష్టి కేంద్రీకరించింది. 2018 ఎన్నికల్లో కోల్పోయిన ఈ స్థానాన్ని తిరిగి సొంతం చేసుకోవాలన్న కసితో బరిలో దిగింది. గతంలో దుబ్బాక, హుజురాబాద్‌లో ఎదురైన అనుభవాలను గుణపాఠంగా తీసుకుని పక్కా వ్యూహంతో అడుగులు వేసింది. ఈ సీటును అనేక మంది నేతలు ఆశించినప్పటికీ వాళ్లను కాదని 2014లో ఇక్కడ గెలుపొందిన కూసుకుంట్ల ప్రభా ≫2

## హిమాచల్‌లో కాంగ్రెస్ కోటను బద్దలు కొడతాం

### ఈసారి ఎగువ, దిగువ ప్రాంతాల్లోనూ కాషాయ జెండా రెపరెపలు: అమిత్‌షా



**నగ్రోటా, నవంబరు 6:** హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎగువ, దిగువ ప్రాంతాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం అన్నారు. ఈనెల 12న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న సంగతి విదితమే. కంగ్రా జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు.

ఆ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను విమర్శించారు. పర్వత సానువులతో కూడిన హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని ఎగువ, దిగువ ప్రాంతాలుగా విభజించారు. అయితే రాష్ట్రంలోని ఎగువ ప్రాంతంలో మండి, కుల్లు, షిమ్లా, సోలన్, కిన్ననూర్, లాహౌల్-స్పిటి, సిర్‌మావుర్, చంబా జిల్లాలుఉండగా, దిగువప్రాంతంలో చంబా, ఉనా, కంగ్రా బిలాస్‌పూర్, హమీర్‌పూర్ ≫2

## 4 సీట్లతో బిజెపి ఆధిక్యం

### మూడు చోట్ల ప్రాంతీయ పార్టీలు గెలుపు

**న్యూఢిల్లీ:** ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 3న జరిగిన ఉప ఎన్నికల ఫలితాలువెల్లడయ్యాయి. ఉప ఎన్నికల్లో బిజెపికి ప్రాంతీయ పార్టీల నుంచి గట్టి పోటీ ఎదురైంది. మొత్తమ్మీద బిజెపి నాలుగు స్థానాల్లో విజయం సాధించగా, మిగతా మూడింటిని ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు గెలుచుకున్నాయి. తెలంగాణలో టిఆర్ఎస్, ఉత్తర్‌ప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ, బీహార్‌లో ఆర్‌జెడి, ఒడిషాలో బిజెడి నుంచి బిజెపి గట్టి పోటీని ఎదుర్కొంది.

యుపిలోని గోలాగోకరణ్‌నాథ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి అమన్‌గిరి తన సమీప ఎస్‌పి అభ్యర్థి వినయ్‌తివారీపై 34 వేల ఆధిక్యంతో గెలుపొందారు. ఆయన తండ్రి అరవింద్‌గిరి మరణంతో ఇక్కడ ఉపఎన్నిక జరిగింది. దాంతో, బిజెపి తనస్థానాన్ని నిలబెట్టుకున్నట్టయింది. హర్యానాలోని అదంపూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి భవ్య బిష్ణోయ్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి జైప్రకాశ్‌పై విజయం సాధించారు. భజన్‌లాల్ కుమారుడు కుల్‌దీప్ బిష్ణోయ్ ఎమ్మెల్యే పదవితోపాటు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక జరిగింది. ఇప్పుడు గెలుపొందిన భవ్య బిష్ణోయ్ తండ్రే కుల్‌దీప్ బిష్ణోయ్ అన్నది గమనార్హం. బీహార్‌లోని గోపాల్‌గంజ్ ≫2



## సుబ్బరామిరెడ్డికి మాస్క్ తొడిగిన రాహుల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు 6:** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఘనంగా సాగుతోంది. ఆయన యాత్ర తెలంగాణలో సాగుతుండగా ఆదివారం నాటికి 60వ రోజుకు చేరుకుంది. రాహుల్ గాంధీ యాత్ర ఎమ్మెల్యే జగ్గారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డిలో సాగింది. ఈ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ టి.సుబ్బరామిరెడ్డి, రాహుల్‌ను కలిశారు. భారత్ జోడో యాత్రకు మద్దతును పలికారు. రాహుల్‌తో కలిసి నడుస్తూ రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డికి మాస్క్‌ను రాహుల్‌గాంధీ స్వయంగా తొడగటం విశేషం. సంతోషం వ్యక్తం చేసిన సుబ్బరామిరెడ్డి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు

### పాదయాత్ర పేటెంట్ ఒక్క వైఎస్ కుటుంబానికే

### 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యం

### మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్

**సచివాలయం. నవంబరు 6. ప్రభాతవార్త:** వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో పాల్గొన్న వారికి దుస్తులు పెట్టి గౌరవించడంతో పాటు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో 341 రోజులకు పైగా 3648 కిలోమీటర్ల ప్రజాసంకల్పయాత్రతో పాద యాత్ర చేయాలని నిర్ణయించి విజయవంతంగా పూర్తి చేశారనన్నారు. ఆ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వాటిని పరిష్కరించడంతో పాటు రాష్ట్రంలో సంక్షేమ రాజ్యానికి నాంది పలికి సిఎం జగన్ మహానేతగా ఎదిగారన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌కు, భావితరాలకు బంగారు బాట వేయడానికి ఆ పాదయాత్ర అవకాశం కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పరిపాలించారు, కాని ప్రజలతో మమేకమైన సీఎంలు జగన్, వైయస్సార్ తప్ప మరొకరు కనిపించరనన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల మాటలు నమ్మవద్దన్నారు. పాదయాత్ర పేటెంట్ ఒక్క వైఎస్ కుటుంబానికే దక్కుతుందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో జనగ్ ప్రజాసంకల్పయాత్ర లిఖింప బడుతుందన్నారు. రాష్ట్రంలో అణగారిన వర్గాల భవిష్యత్తుకు భరోసా కల్పించిన నేత జగన్ అన్నారు. పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల సమస్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడమే కాకుండా అధికారం చేపట్టిన మూడు సంవత్సరాలలోనే దాదాపు 95 శాతంకు పైగా పరిష్కారం చూపిన మార్గదర్శకుడు సీఎం జగన్ అన్నారు. కూలిపోయిన టిడిపి, కుదేలయిన జనసేన కలిసి వచ్చినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటను కదిలించలేరన్నారు. పారదర్శకంగా లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. 175 ≫2



జగన్ పాదయాత్ర దృశ్యం (ఫైల్)

## త్వరలో సిపిఐ రాష్ట్ర వ్యాప్త కార్యాచరణ

### 11 మందితో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గం

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాలు, దౌర్జన్యాలు,దుర్మార్గాలు ప్రజాస్వామిక వ్యతిరేక విధానాలపై త్వరలో సిపిఐ కార్యాచణ చేపట్టనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడించారు. విజయవాడ దాసరిభవన్‌లో ఆదివారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఒక దుర్మార్గమైన, రాక్షస పాలన కొనసాగిస్తోందన్నారు. ఈ నెల 4,5 తేదీలలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయన్నారు., ఈసందర్భంగా పార్టీ అన్యున్నతమైన రాష్ట్ర కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామ ≫2

# కొండలరాయుడే కోట్లాధిపతి!

● గత ఎనిమిదినెలల హుండీ ఆదాయం రూ.1,033 కోట్లు పైనే ● బ్యాంకుల్లో నిల్వలు రూ.15,938.68 కోట్లు

**పి.పద్మనాభమ్/తిరుమల**



సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా సప్తగిరులపై కొలువై కోట్లాదిమంది హిందూ భక్తులకు ఆరాధ్యదైవమ్‌గా విరాజిల్లుతున్నాడు. రోజువారీగా ప్రపంచనలుమూలల నుంచి లక్షమందికి పైగా భక్తులు ఏడుకొండలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కుబడుల రూపంలో హుండీకి కానుకలు సమర్పిస్తున్నారు. అనాదిగా భక్తులు హుండీలో వజ్ర వైఢూర్యాలు, నగదు,బంగారు,వెండి ఆభరణాలు చెల్లించిన వాటి ఖరీదు అమూల్యంగానే చెప్పుకోవచ్చు. ఆనందనిలయంలో వెలసిన దేవదేవుడిని ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటల సమయంలో "కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తితే'అంటూ సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు, పరిచారకులు అర్ధరాత్రి దాటిన తరువాత "జో అచ్యుతానంద జోజో ముకుందా"లాలిపాటతో ఏకాంతసేవనిర్వహించి నిద్రపుచ్చుతున్నారు. ఈ మధ్యసమయంలో గంటకు 4వేలమంది లెక్కన రోజుకు 90వేలమంది వరకు భక్తులకు దివ్యమంగళస్వరూపాన్ని దర్శించుకునేభాగ్యం కల్పిస్తున్నారు. అంతటి స్వామికి ప్రపంచంలోనే మరే దేవునికి లేనంత సంపద చేకూరుతోందంటే అతిశయోక్తిలేదు. తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వడ్డీకాసుల వెంకన్న ఆస్తులు, సంపద గణించి, గత సెప్టెంబర్‌కు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్న నగదు మాత్రమే 15,938.68కోట్లుగా తేల్చారు.

ఈ మొత్తాలను పలు రకాలుగా ఆయా బ్యాంకుల్లో డిపాజిట్లు చేసిఉన్నారు. 2019 జూన్‌నెలకు ఏడుకొండలస్వామి సంపద భారతీయ స్టేట్‌బ్యాంకులో 10.20కోట్లు ఉండగా 2022 సెప్టెంబర్‌కి 5,358.11కోట్ల రూపాయలు డిపాజిట్లు రూపంలో ఉంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 1,694.25కోట్లు రూపాయలు, బ్యాంకు ఆఫ్ బరోడాలో 1,839.36కోట్లు, కెనరా బ్యాంకులో 1,351కోట్లు, యాక్సిస్‌బ్యాంకులో 1,006.20కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌లో 2,122.85 కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో 779.17కోట్లు ,ఏపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 2019లో 10కోట్లు, 2022లో 4కోట్లు, రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులో 1.30కోట్లు రూపాయలు ఇలా పలు బ్యాంకుల్లోఉన్న డిపాజిట్లు 15,938.68కోట్లు రూపాయలుగా అంచనావేశారు. 2019తరువాత తిరుమలేశుని సంపదను సౌత్ ఇండి ≫2



## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతన్న

### పార్టీలకతీతంగా ధర్నా, రాస్తారోకో

### మద్దతు పలికిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**గండేపల్లి, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేసే నాథుడే లేక.. ప్రభుత్వం పట్టించుకోక..ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకోలేక.. తమ సమస్యలను పరిష్కరించాలంటూ కాకినాడ జిల్లా గండేపల్లి మండలానికి చెందిన రైతులు జెడ్ రాగంపేట వద్ద జాతీయ రహదారిపై బైఠాయించారు. తాము పండించిన పంటలను తక్షణం కొనుగోలు చెయ్యాలని జిల్లా అధికారులు తరలివచ్చి తమకు హామీఇచ్చేంతవరకూ రోడ్డు పైనుండి ≫2



ఆదివారం సంగారెడ్డిలో జరిపిన జోడో యాత్రలో రాహుల్‌ను ముద్దాడుతున్న ఓ చిన్నారి

# ఘన విజయం

>> కరోరెడ్డికి అభ్యర్థిగా రంగంలోకి దించింది. మునుగోడులో బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత బూర నర్సయ్యగౌడ్ లాంటి నేతలు పార్టీని వీడి బీజేపీలో చేరినా ఏ మాత్రం పట్టు సడలకుండా పార్టీ శ్రేణుల్ని భారీగా మోహరించింది. పైగా గతంలో టీఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన పలువురు కీలక నేతలను తిరిగి పార్టీలోకి చేర్చుకుంది. మండలానికో ఇన్‌ఛార్జిని నియమించి బూత్ స్థాయి నుంచే నేతల్ని,కార్యకర్తల్ని సమన్వయం చేసుకుని విజయం కోసం అహర్నిశలు శ్రమించింది.

**వామపక్షాల మద్దతు...**

మునుగోడులో విజయం సాధించి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా మారాలన్న బిజెపి నేతల ఆశలపై సిఎం కెసిఆర్ పూర్తిగా నీళ్ళు చల్లాయి. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఆగస్టు 20న అక్కడ ఏర్పాటు చేసిన ప్రజాదీవెన సభలో కమ్యూనిస్టులతో పొత్తును ప్రకటించడం టీఆర్ఎస్ పార్టీ విజయానికి బాగా కలిసి వచ్చిందని చెప్పాలి.

ఒకప్పుడు నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు లకు కంచుకోటలా ఉండేది. ఈ నియోజకవర్గంలో గతంలో వామపక్షాలు ఐదుసార్లు విజయం సాధించాయి. ప్రస్తుతం వామపక్షాలు బలహీనపడినా ఇక్కడ సిపిఎం,సిపిఐలకు గణనీయమైన ఓట్లు ఉన్నాయి. దీన్ని ముందే పసిగట్టిన సిఎం కెసిఆర్ వామపక్షాల నేతలతో కలిసి మునుగోడుకు వెళ్లి సభలో పొత్తు అంశాన్ని ప్రకటించడం, ప్రచారం లోనూ వామపక్ష పార్టీల రాష్ట్ర స్థాయి ముఖ్యనేతలు చురుగ్గా పాల్గొని బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం వంటి పరిణామాలు టీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి దోహదంపడ్డాయి.

మునుగోడులో భారీసంఖ్యలో మంత్రులు, ఎమ్మెల్యే లను మోహరించి రాష్ట్రంలో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూపించి టీఆర్ఎస్ ఓట్లు అడిగింది. మిషన్ భగీరథ, రైతుబంధు, దళితబంధు, కళ్యాణలక్ష్మీ,రైతుబీమా తదితర పథకాలన్నింటినీ ప్రచారంలో భాగంగా చేసుకోవ డంతో పాటు పోలింగ్ దగ్గరపడుతున్న సమయంలో చేపట్టిన పక్కా పోల్ మేనేజ్‌మెంట్ ఆ పార్టీకి బాగా కలిసి వచ్చింది. కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలతో వరుస సమావేశాలతో పాటు కెటిఆర్ వరుస పర్యటనలు, నియోజక వర్గంలో పెండింగ్ సమస్యలపై దృష్టి,గట్టుప్పలను మండలంగా ప్రకటించడం వంటివి అధికార పార్టీ విజయానికి బాగా కలిసి వచ్చాయనే చెప్పాలి.

**ఫ్లోరైడ్ అంశం.. మునుగోడు దత్తతకు కెటిఆర్ హామీ**

దేశంలోనే భూగర్భ జలాల్లో ఫ్లోరిన్ ఎక్కువగా ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం. ఈ ఫ్లోరైడ్ రక్కసిని పారదోలడానికి సిఎం కెసిఆర్ మిషన్ భగీరథను నల్లగొండ జిల్లా నుంచే ప్రారంభించారు. గత నాలుగైదేళ్లలో ఒక్క ఫ్లోరైడ్ కేసు కూడా నమోదు కాలేదు. ఇటువంటి అంశాలను టీఆర్ఎస్ ప్రధానంగా ఈ ఎన్నికలోన ప్రస్తావించింది. ఇతర పార్టీలు ఈ ప్రాంతానికి ఏం చేశాయో చెప్పాలని నిలదీసింది. తమ పార్టీకి అవకాశం ఇస్తే రూ.వేల కోట్లతో మరింత అభివృద్ధి చేస్తామని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టీఆర్ఎస్ నేతలు హామీలు గుప్పించారు. అంతేకాకుండా టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే మునుగోడును దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానంటూ మంత్రి కెటిఆర్ హామీ ఇవ్వడం కూడా టీఆర్ఎస్ విజయావకాశాలను పెంచింది.

# ఉపాధి హామీకి ప్రాధాన్యం

>> కొరతను అధిగమించేందుకు చిన్న,సన్నకారు రైతాంగానికి చెందిన భూముల్లో జలకళ కింద బోర్ల విస్తరణం వేయాలన్నారు. ఇందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున రిగ్గు అందుబాటులో ఉండాలన్నారు.గ్రామీణ వికాసానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో కార్యదరణలో ఎలువంటి అడ్డంకులు లేకుండా నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రహదారులను దారుణంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణంలోను అలసత్వం ప్రదర్శించిందన్నారు.ఇందుకు భిన్నంగా మన ప్రభుత్వం చేపట్టిన రహదారుల పనులు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆ శాఖ పరిధిలో వివిధ కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలను అధికారులను సీఎం జగన్ జారీ చేసారు.గత ఏడాది నవంబరులో గ్రామీణ ప్రాంతాల్లో 22శాతం ఇళ్ళ నుంచి చెత్త సేకరణ ప్రారంభమై ప్రస్తుతం 90శాతానికిపైగా చేరుకున్నట్టు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికలపై మరింత పురోగతి ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. గ్రామాల్లో నూటికి నూరు శాతం పనులు పూర్తి లక్ష్యంగా పరిశుద్ధత మెరుగుపర్చాలని సీఎం ఆదేశాలు జారీ చేసారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మురుగునీటి నిల్వలున్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినందున అక్కడ సాయిల్ బయోట్రీట్మెంట్,వెట్ ల్యాండ్ ట్రీట్మెంట్, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ తదితర పద్ధతుల్లో శుద్ధికి ప్రణాళికలు అమలు చేయాలన్నారు.ఇప్పటి వరకు జరిగిన పనులను సమీక్షించుకుంటూ..వీటన్నింటిని నిర్దిష్ట వ్యవధిని పెట్టుకుని ఆ లోపు పనులు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.పాద యాత్రలో గ్రామాల్లో పరిస్థితులను చూసినప్పుడు ఆవేదన కలిగిందన్నారు.అలాంటి పరిస్థితులను మార్చాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలన్నారు.ఎఫ్ఎస్టీపీ ప్లాంట్ల ఏర్పాటుపైన ప్రణాళికను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.వీటి నిర్వహణపైన దృష్టి పెట్టాలన్నారు. వైఎస్సార్ జలకళపైనా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు మరింత శ్రద్ధనుపెట్టాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక రిగ్గును అప్పగించాలన్నారు. ఆ రిగ్గు ద్వారా రైతులకు బోర్లు వేయాలన్నారు.దీని వల్ల బోర్లు వేసే క్రమంలో ముందుకు సాగుతుందన్నారు.బోరువేసిన వెంటనే మోటారును బిగించాలన్నారు. రోడ్ల నిర్మాణం,నిర్వహణ వాటి కేటగిరీకరణ గుర్తించాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణాన్ని, మరమ్మత్తులను పూర్తిగా గాలికొదిలేసారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా మూడుట్లుగా విస్తారంగా వర్షాలు కురిసాయన్నారు. దీంతో రోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. క్రమం తప్పకుండా చేయాల్సిన రోడ్ల నిర్వహణను వదిలేయడంతో అన్ని రోడ్లను ఒకే సారి నిర్మించి,మరమ్మత్తు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఈ సారి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులను పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తులో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణపై అత్యుత్తమ కార్యచరణ ఉండాలన్నారు. ఏ దశలో కుడా నిర్లక్ష్యానికి గురికాకుండా క్రమం తప్పకుండా మెయింటైనెన్స్ పనులు నిర్వహించాలన్నారు,జగనన్న కాలనీల్లో రక్షిత మంచినీటి సరఫరా జరుగాల్సి వుందన్నారు. ఇందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేనాటికి అక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటుపైన ధ్యాస పెట్టాలన్నారు. గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.జగనన్న కాలనీల్లో అంతర్గత దారులు,ఇతర మౌలిక సదుపాయాలు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ఈ కాలనీలన్ని ప్రత్యేక ఊర్లుగా అభివృద్ధి చెందాలన్నారు.

# కార్యాచరణ

>> కృష్ణ వెల్లడించారు. రాష్ట్ర కార్యదర్శిగా కె.రామకృష్ణ,సహాయ కార్యదర్శిగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు,జెవి సత్యన్నారాయణమూర్తి, కార్య దర్శివర్గ సభ్యులుగా మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్, జి.ఓబులేసు,పి.హరినాథరెడ్డి,జి.ఈశ్వరయ్య, కెవివి ప్రసాద్,డి.జగదీష్, జంగాల అజయ్ కుమార్, పి.రామచంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఆహ్వా నితులుగా దేగా ప్రభాకర్,కేంద్ర కార్యవర్గం తరపున ఆహ్వానితులుగా అక్కినేని వనజ,రాష్ట్ర కార్యవర్గం లోకి మరో నలుగురిని ఆర్.రవీంద్రనాథ్,ఆవుల శేఖర్,సిహెచ్ కోటేశ్వరరావు,ఎ.మారుతీ వరప్రసాద్ లను తీసుకున్నామన్నారు. గతంలో 27 మంది కార్యవర్గ సభ్యులతో కలిపి మొత్తంగా 31మంది కార్యవర్గ సభ్యులు,మరో ముగ్గురు కార్యవర్గానికి ఆహ్వానితులుగా ఉన్నట్లు వివరించారు. ఈ సమా వేశంలో రామకృష్ణతో పాటు రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్,జి.ఓబులేసు,కెవివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బీహార్ ఉప ఎన్నికలో సాధించిన విజయంతో పాట్నాలోని బిజెపి కార్యాలయం వద్ద పటాసులు కాలుస్తున్న పార్టీ కార్యకర్తలు

# కాంగ్రెస్ కోటను బద్దలు కొడతాం

>>జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఎగువ ప్రాంతం లోని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపికి బలమైన ప్రత్యర్థిగా ఉన్నది. ఈ రాష్ట్రంలోని రాజకీయ నాయ కులు, వారి మద్దతుదారులు సాంప్రదాయబద్ధమైన హిమాచలీ టోపీ ధరిస్తారు. అయితే అధికార బిజెపి నాయకులు ఎర్ర టోపీలను ధరిస్తుండగా, కాంగ్రెస్ నాయకులు, వారి మద్దతుదారులు ఆకుపచ్చ టోపీలను ధరిస్తుంటారు. ఈసారి రెండు రంగులు ఎరుపు, ఆకుపచ్చ టోపీలన్నీ బిజెపి వశమవుతా యని, కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని, వారి కోటను బద్ధలు కొడతామని అమిత్‌షా పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ తన హయాంలో అవినీతికి పాల్పడిం దని హోమ్‌మంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ ఆ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలను జనం ఎలా నమ్ముతారని, వారికి ఎలా అధికారం అప్పగిస్తారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిందని, అయితే ఆ పార్టీ జనానికిచేసిన మేలు కన్నా పెద్దపెద్ద కుంభకో ణాల్లో చిక్కుకున్నదని ఆయన అన్నారు. మళ్లీ ఇప్పుడు తాజా ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లను ఫూల్ చేసేందుకు మళ్లీ ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ గుప్పిస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా ప్రధాని పరిణతి చెందిన పాలన ప్రపంచవ్యాప్తంగా వినుతికెక్కిందని హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు.

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతున్న ప్పుడు ఉక్రెయిన్‌లో ఇరుక్కుపోయిన భారత విద్యార్థుల కోసం, వారు క్షేమంగా అక్కడి నుంచి తమ దేశానికి చేరుకునేలా రెండు దేశాల అధ్యక్షులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోన్ చేసి రెండు రోజులపాటు యుద్ధానికి విరామం ఇవ్వా ల్సిందిగా కోరిన సంగతి ఈ సందర్భంగా అమిత్‌షా గుర్తుచేస్తూ, ప్రధానికి అంతర్జాతీయంగా ఉన్న గౌరవాన్ని తెలిపారు. ప్రధానిచూపిన ఆ చొరవ కారణంగానే ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు క్షేమంగా భారత్‌కు రాగలిగారని షా అన్నారు. అలాగే ప్రధాని దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కారక్రమాలను ఏకరువు పెట్టారు. అట్టడుగు ప్రజలకు సైతం సురక్షితమైన తాగునీరు అందేలా జల్‌జీవన్ మిషన్, హిమ్‌కేర్ వంటి హెల్త్‌కేర్ పథకాలను ప్రవేశపెట్టారని దేశవ్యాప్తంగా జరుగుతున్న పురోభివృద్ధిని హోంమంత్రి అమిత్‌షా గుర్తు చేశారు. ఇకపోతే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ ప్రశంసిస్తూ.. ఆయనపాలనా సామర్థ్యంవల్లనే రాష్ట్రానికి 44వేల కోట్ల పెట్టుబ డులు రావడం సాధ్యమైందన్నారు. ఎన్నికలకు గడువు మరో ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో హోమ్‌మంత్రి అమిత్ షా రాష్ట్రంలో వరుసబెట్టి ఎన్నికల ర్యాలీలు నిర్వహిస్తూ బిజెపిని మళ్లీ అధికారంలో తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**7-11-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి విశాఖ

చతుర్దశి మ.03-19; అశ్విని రా.12-29

వర్జ్యం రా.08-27 ల 10-03

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;

మ.2-48 ల 3-36 వ

# బిజెపి ఆధిక్యం

>> నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి కుసుమ్‌దేవి తన సమీప ఆర్‌జెడి అభ్యర్థిపై 1794 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆమె భర్త సుభాష్‌సింగ్ మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. దాంతో, బిజెపి తన స్థానాన్ని నిలబెట్టుకున్నట్టయింది. బీహార్‌లోని మొకామా నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి నీలందేవి తన సమీప బిజెపి అభ్యర్థిపై 16 వేల ఓట్ల ఆధి క్యంతో గెలుపొందారు. ఆమె భర్త అనంత్‌కుమార్ సింగ్‌పై ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. మహారాష్ట్రలోని తూర్పు అంధేరీ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఉద్ధవ్‌ఠాక్రే శివసేన అభ్యర్థి రుతుజలట్కే 66 వేల ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు.

ఒడిశాలోని ధామ్‌నగర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి సూర్యబంషి తన సమీప బిజెడి అభ్యర్థి అబంతిదాస్‌పై 9881 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. తెలంగాణలోని మునుగోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్ని కలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన సమీప బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10 వేలకుపైగా మెజార్టీతో గెలుపొందారు.

# సంకల్పయాత్ర

>> నియోజకవర్గాలలో విజయమే లక్ష్యంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పనిచేయాలని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ జంగా కృష్ణ మూర్తి, కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు, ఎంఎల్‌సీ లేళ్ల అప్పిరెడ్డి, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), పార్టీ కార్యకర్తల సమన్వయకర్త పుత్తాప్రతాప్‌రెడ్డి, ఎంఎల్‌సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అనుకోని నష్టాలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు పరి ష్కారం. వివాదాలకు దూరంగా ఉండండి.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సమన్వయం పాటించండి. వాహన ప్రాప్తి.

**తుల:** భూ వివాదాలు తీరుతాయి. తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ యోగం.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి. ఊహించని వార్తలు వింటారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ సూచనలు. హోల్ సేల్ వ్యాపారులకు పోటీ అధికం.

**మీనం:** శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:06/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 169525
2nd Prize Rs.7000/- 34854
3rd Prize Rs.3500/-
00840 26930 32454 44574 68016
69162 73011 74067 81606 93684
4th Prize Rs.200/-
0896 1878 4029 4032 4552 4673 5057
6146 6567 9750
5th Prize Rs.100/-
1780 2542 2823 3044 4693 4736 4889
5137 7952 8480
6th Prize Rs.50/-
0067 1261 3133 3993 5605 6755 8648
0158 1338 3165 4400 5698 6763 8754
0178 1662 3187 4582 5729 6785 8947
0209 1721 3255 4705 5803 6792 8984
0247 1812 3315 4769 5873 6987 9054
0270 1876 3328 4773 5883 7182 9161
0323 1921 3347 4779 5966 7185 9335
0519 1932 3356 4899 6274 7211 9424
0776 2029 3379 4953 6278 7783 9696
0864 2087 3445 5222 6364 7918 9699
1089 2394 3489 5325 6416 7956
1103 2624 3683 5346 6499 8294
1166 2634 3769 5433 6543 8422
1184 2642 3782 5441 6612 8499
1259 3035 3925 5570 6675 8638

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 156857
2nd Prize Rs.7000/- 17209
3rd Prize Rs.3500/-
18166 21419 42105 55679 55943
59315 61057 77290 83697 97717
4th Prize Rs.200/-
0073 1295 2060 2572 3337 4590 6357
8670 9015 9135
5th Prize Rs.100/-
1495 2012 3220 4818 5405 5906 6524
8228 8442 9331
6th Prize Rs.50/-
0223 2118 3531 4652 5751 7365 9312
0234 2527 3590 4728 5823 7395 9327
0602 2539 3687 4798 5888 7550 9360
0752 2547 3688 4881 6100 7820 9484
0853 2595 3717 4967 6131 8032 9530
0898 2727 3732 4982 6404 8043 9686
1086 2768 4140 4995 6500 8073 9760
1324 2770 4149 5006 6570 8371 9763
1369 2788 4175 5029 6612 8387 9801
1571 2865 4192 5038 6769 8400 9868
1592 3007 4193 5076 6802 8406
1599 3024 4531 5147 6924 8455
1604 3118 4559 5195 6989 8532
1645 3206 4577 5232 7059 8727
1885 3304 4641 5379 7257 9251

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:06/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 755672
2nd Prize Rs.7000/- 12073
3rd Prize Rs.3500/-
04603 14194 17853 18646 43765
49008 58391 60517 84840 89159
4th Prize Rs.200/-
0667 1788 1896 4287 4865 5340 6150
6396 9007 9745
5th Prize Rs.100/-
1126 2299 2367 3967 6373 6401 7030
9096 9643 9900
6th Prize Rs.50/-
0052 1153 2849 4989 6519 7875 9191
0079 1378 2870 5634 6573 7890 9194
0116 1427 2938 5694 6664 8000 9269
0143 1610 3132 5748 6779 8010 9348
0170 1612 3180 5770 6812 8032 9463
0365 1647 3286 5858 6817 8057 9470
0427 1716 3365 5880 6949 8066 9664
0710 1875 3423 5908 7133 8462 9687
0866 1892 3479 5964 7213 8463 9732
0930 2052 3749 6063 7377 8472 9772
0958 2072 3826 6184 7464 8559
0964 2157 3896 6347 7466 8586
1008 2277 4593 6374 7671 8636
1014 2785 4900 6378 7776 8836
1106 2806 4931 6409 7849 9148

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 739493
2nd Prize Rs.7000/- 10960
3rd Prize Rs.3500/-
19721 20850 38186 41472 59499
71587 72586 89923 91630 94714
4th Prize Rs.200/-
0912 2958 3289 3305 4448 5544 6199
6645 7498 8168
5th Prize Rs.100/-
0208 2245 2799 3377 4593 5713 7454
9365 9801 9998
6th Prize Rs.50/-
0114 1743 3351 4942 6544 7952 8959
0155 1816 3376 4958 6783 8057 9246
0454 1844 3491 4971 6882 8104 9433
0613 2036 3564 4987 6888 8131 9449
0645 2163 3824 5419 6998 8154 9530
0792 2185 3933 5491 7021 8183 9592
0854 2240 3965 5545 7332 8190 9692
0894 2257 4026 5599 7352 8291 9710
0902 2495 4108 5956 7489 8515 9742
1026 2678 4290 6008 7561 8522 9934
1045 2770 4439 6059 7600 8528
1163 2894 4695 6068 7640 8592
1166 3203 4754 6073 7791 8669
1434 3266 4876 6204 7806 8788
1664 3286 4917 6297 7878 8866

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:06/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 576438
2nd Prize Rs.7000/- 39871
3rd Prize Rs.3500/-
06158 10425 21633 25133 36186
47250 54049 63701 67913 87760
4th Prize Rs.200/-
0784 3700 4099 4449 4511 4987 6169
6210 8750 8878
5th Prize Rs.100/-
0042 0585 0587 0589 2154 3668 4995
6406 7946 9762
6th Prize Rs.50/-
0036 1040 2493 4025 5079 7219 8582
0133 1170 2519 4066 5371 7400 8710
0161 1235 2823 4081 5424 7447 8994
0202 1265 2994 4107 5641 7487 9114
0271 1451 3092 4116 5901 7576 9469
0315 1574 3146 4128 5990 7625 9533
0466 1939 3263 4175 6045 7717 9699
0468 2017 3304 4272 6055 7752 9749
0566 2097 3364 4340 6515 7821 9817
0612 2168 3385 4394 6536 7905 9856
0655 2177 3406 4622 6649 8018
0689 2250 3609 4809 6692 8032
0746 2269 3738 4813 6719 8050
0941 2299 3863 4872 7035 8531
1011 2448 3895 4991 7158 8574

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 384976
2nd Prize Rs.7000/- 01155
3rd Prize Rs.3500/-
12912 15584 24012 24264 29688
41694 46006 50586 88401 90923
4th Prize Rs.200/-
0399 0670 1255 1839 2443 3391 3642
3761 7371 9380
5th Prize Rs.100/-
0266 0787 1481 4598 4743 5824 6202
7009 7161 8016
6th Prize Rs.50/-
0083 1356 3056 5028 6866 8595 9657
0102 1380 3113 5031 6916 8628 9691
0116 1447 3212 5218 6996 8693 9705
0139 1535 3225 5439 7097 8736 9721
0276 1689 3320 5449 7291 8765 9722
0371 1962 3513 5809 7421 8823 9730
0403 2164 3670 5957 7673 8826 9782
0427 2390 3844 6256 7745 8835 9887
0545 2487 4377 6319 7871 8915 9894
0580 2511 4394 6454 7973 8996 9940
0639 2586 4414 6730 8220 9078
0963 2685 4497 6776 8329 9139
0969 2825 4531 6809 8400 9507
1032 3009 4776 6832 8474 9562
1069 3013 4829 6860 8550 9577

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:06/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 618314
2nd Prize Rs.7000/- 20155
3rd Prize Rs.3500/-
07210 19179 22455 31023 41462
65466 81625 91049 92765 97262
4th Prize Rs.200/-
0417 1849 2503 2950 5195 5330 5531
5701 6966 8589
5th Prize Rs.100/-
0160 1507 2785 3690 3907 4956 9184
9252 9894 9905
6th Prize Rs.50/-
0012 2047 3041 4743 6013 7155 9465
0025 2103 3063 5030 6078 7160 9493
0202 2219 3361 5196 6109 7253 9498
0268 2241 3466 5338 6142 7452 9513
0299 2282 3575 5501 6281 7674 9603
0367 2293 3748 5510 6370 7794 9709
0415 2297 3927 5541 6417 8358 9767
0571 2318 4006 5568 6488 8549 9872
0722 2366 4092 5624 6685 8575 9930
0727 2476 4204 5638 6710 8857 9992
1374 2516 4216 5681 6759 9130
1564 2606 4370 5682 6812 9196
1768 2888 4562 5742 6878 9315
1865 2945 4606 5749 6949 9325
1896 3016 4646 5771 7035 9369

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 984183
2nd Prize Rs.7000/- 42586
3rd Prize Rs.3500/-
04011 09409 29202 32331 48470
59417 65811 68529 71232 86469
4th Prize Rs.200/-
0229 1057 3234 3481 3489 5539 7309
7538 8299 8694
5th Prize Rs.100/-
2669 2821 3433 4254 4612 5061 6981
9271 9663 9734
6th Prize Rs.50/-
0002 1148 2106 4208 5945 7133 9150
0014 1163 2300 4312 6016 7417 9239
0053 1165 2355 4415 6093 7456 9261
0059 1309 2605 4449 6496 7605 9327
0090 1318 2817 4472 6520 7722 9357
0129 1418 2819 4828 6562 7852 9509
0233 1446 3042 4848 6581 7869 9751
0334 1644 3105 5191 6590 8014 9792
0341 1675 3248 5392 6713 8368 9837
0417 1696 3260 5522 6736 8373 9963
0432 1707 3402 5549 6774 8392
0435 2012 3416 5728 6884 8409
0729 2046 3794 5741 6899 8834
0750 2067 4148 5759 6930 8903
1041 2090 4150 5899 6933 9051

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:06/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 229400
2nd Prize Rs.7000/- 62579
3rd Prize Rs.3500/-
00323 13044 23320 29794 48337
58331 61180 62581 69715 96504
4th Prize Rs.200/-
0615 1645 1673 2074 4500 5024 6422
6571 7717 7749
5th Prize Rs.100/-
0409 1698 4125 5683 5831 5977 6528
6730 6751 8021
6th Prize Rs.50/-
0051 1095 2489 4192 5593 7116 9027
0099 1379 2616 4343 5718 7303 9301
0235 1398 2645 4345 5803 7634 9364
0313 1436 2768 4530 6024 7747 9638
0516 1476 2832 4531 6042 7769 9721
0553 1622 2888 4712 6153 7910 9814
0556 1701 3005 4733 6158 8133 9862
0595 1827 3012 4778 6194 8173 9921
0644 1858 3166 4782 6202 8203 9962
0687 2117 3475 4802 6287 8230 9974
0864 2134 3488 4977 6388 8439
0882 2223 3555 5072 6502 8714
1007 2333 3665 5121 6535 8807
1065 2458 3945 5171 6792 8890
1084 2478 3979 5462 6965 8938

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 738526
2nd Prize Rs.7000/- 54220
3rd Prize Rs.3500/-
02769 07876 09716 15300 19779
24392 29725 53816 55773 77925
4th Prize Rs.200/-
0121 1270 1576 2179 5399 6490 6691
7926 8998 9977
5th Prize Rs.100/-
0798 1121 1201 2022 4384 4888 6614
7002 7035 9972
6th Prize Rs.50/-
0216 1977 3160 5004 6111 7334 8480
0233 1992 3301 5006 6199 7419 8516
0277 2233 3325 5078 6307 7442 8544
0413 2343 3428 5108 6457 7514 8942
0452 2507 3559 5279 6520 7548 9458
0461 2766 3566 5392 6615 7694 9694
0507 2813 3583 5467 6774 7698 9704
1084 2870 3646 5514 6855 7763 9765
1142 2879 3863 5520 6968 7849 9992
1143 2927 4362 5716 6982 7950 9998
1206 2996 4405 5732 7188 7977
1397 3076 4553 5768 7213 8087
1596 3084 4655 5821 7240 8201
1670 3104 4693 5851 7257 8433
1738 3111 4877 5920 7330 8463

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:06/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 153148
2nd Prize Rs.7000/- 53791
3rd Prize Rs.3500/-
18612 29716 31818 42437 53314
64237 64932 75102 86715 97548
4th Prize Rs.200/-
1536 2357 3098 4027 4819 6533 6891
7369 7592 9185
5th Prize Rs.100/-
1049 2013 4907 5093 5844 7889 8372
8836 9020 9373
6th Prize Rs.50/-
0178 1284 2618 3849 5319 7468 8952
0185 1330 2763 3882 5428 7622 8994
0316 1503 2974 3982 5480 7647 9049
0348 1609 3002 4038 5551 7742 9079
0527 1652 3070 4087 5632 7782 9415
0711 1673 3153 4323 5655 7832 9539
0867 1736 3188 4395 5746 8222 9683
0898 1784 3265 4630 5877 8231 9705
0980 1805 3307 4891 5962 8279 9707
1065 1876 3329 5064 6199 8315 9732
1123 1884 3519 5111 6240 8471
1140 1912 3530 5136 6307 8701
1182 1985 3642 5225 6784 8704
1199 2093 3682 5271 6958 8815
1260 2560 3803 5300 7357 8847

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 863333
2nd Prize Rs.7000/- 74987
3rd Prize Rs.3500/-
17397 28688 39695 41290 52506
63982 74199 74653 85359 96892
4th Prize Rs.200/-
2458 5212 5726 7452 7981 8343 8785
9432 9891 9948
5th Prize Rs.100/-
0272 1115 3019 3313 4001 6165 6449
6576 7638 8668
6th Prize Rs.50/-
0261 1496 2621 3903 5895 7758 8890
0278 1537 2683 4059 6104 7767 8952
0285 1603 2897 4230 6447 7823 8953
0432 1668 3015 4263 6509 7903 8978
0531 1716 3054 4284 6589 7976 9093
0569 1785 3073 4521 6648 8016 9210
0592 1848 3237 4539 6690 8110 9322
0845 1852 3326 4576 6750 8194 9439
0964 1993 3334 4705 6836 8198 9655
1040 2179 3348 4839 7089 8207 9745
1054 2193 3353 4933 7175 8328
1106 2266 3361 4945 7226 8437
1109 2356 3412 5286 7544 8637
1286 2372 3675 5373 7660 8669
1447 2498 3706 5466 7744 8685

# రోడ్డెక్కిన రైతన్న

>>లేచేదే లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతులకు అన్ని విధాలా భరోసా కేంద్రాల ద్వారా భరోసా ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినా ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప ఎక్కడా అమలు కావడం లేదని విమర్శించారు. జాతీయ రహదారిపై ధాన్యం బస్తాలను పెట్టి రోడ్డుపై బైఠాయించి సుమారు గంటకు పైగా రైతులు కూర్చుని ఉండటంతో ఇరువైపులా పది కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించింది. ఇదే సమయంలో రాజమండ్రి నుండి అయ్యన్న పాత్రుడుకు సంఘీభావం తెలిపేందుకు అటుగా వెళ్తున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రైతులకు సంఘీభావం తెలుపుతూ తక్షణమే ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చెయ్యడంతో పాటు పామాయిల్, ధాన్యంలను సరైన మద్దతు ధర కల్పించి పది రోజుల్లోనే సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మద్దతుతో రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని నినాదాలు చేశారు. ఇదే సమయంలో అక్కడకు పోలీసులు రావడంతో కొంతసేపు రైతులకు బుచ్చయ్య చౌదరికి మధ్య వాగ్వాదం జరిగింది. తమ సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని జిల్లా అధికారులు వచ్చే వరకు రాస్తారోకో విరమించేది లేదంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అధికారులకు సమస్యను తెలియపరుస్తామంటూ పోలీసులు హామీ ఇవ్వడంతో బుచ్చయ్యచౌదరితో పాటు రైతులు రాస్తారోకోను విరమించారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

# కొండలరాయుడే కోట్లాధిపతి!

>> యస్ బ్యాంకు,ఇండస్ ఇండ్‌బ్యాంకు, ఎస్‌బ్యాంకు లిమిటెడ్,ఫెడరల్ బ్యాంకు,బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయలేదని టిటిడి వర్గాలు వెల్లడించింది. ఇక స్వామివారికి బంగారుకానుకలుగా వచ్చిన వాటిని భారతీయ స్టేట్ బ్యాంకులో 9,819.38కిలోలు, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకులో 438.99 కిలోలు నిల్వలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సంపదను ప్రైవేటు బ్యాంకుల్లోగానీ, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల వద్ద డిపాజిట్‌లు చేయడం జరగదని స్పష్టం చేశారు.

**హుండీ ఆదాయంలోనూ రికార్డే!:**

ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెందిన కలియుగప్రత్యక్షదైవమ్,వడ్డీకాసుల వెంకన్నను దర్శించుకుని, కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న ఆదాయం కూడా గత ఎనిమిదినెలల్లో ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి రెండున్నరేళ్ళ తరువాత గత మార్చినెల నుంచి తిరుమలేశుని హుండీ ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. కానుకలు కూడా భారీగా చేకూరుతుండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే గత ఎనిమిదినెలల హుండీ ఆదాయమే 1,033.92కోట్లు రూపాయలు చేకూరింది. సాధారణంగా ఏటా దేవుని వార్షిక బడ్జెట్ 3వేల కోట్ల రూపాయలవరకు ఉంటే ఇందులో హుండీ కానుకలే 1,200కోట్లరూపాయల వరకు చేకూరు తుంది. అలాంటిది ఈ ఏడాది గత మార్చినెల నుంచి అక్టోబర్ వరకు వెయ్యికోట్లు దాటడం రికార్డే. గత మార్చినెలలో 128కోట్లు రూపాయలు, ఏప్రిల్‌లో 127.05కోట్లు, మేనెలలో 130.05కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.45కోట్లు, ఆగస్టులో 140.14కోట్లు, సెప్టెంబర్‌లో 122.19కోట్లు, అక్టోబర్‌నెలలో 122.83కోట్ల రూపాయలు హుండీ ద్వారా రావడం విశేషం. సాధారణంగా మార్చినెల నుంచి స్వామివారి ఆదాయం లెక్కిస్తారు. ఇలా గత మార్చినెల నుంచి 2023 ఫిబ్రవరి వరకు హుండీ ద్వారా లభించే ఆదాయాన్ని బట్టి వార్షిక బడ్జెట్ అంచనాలు రూపొందిస్తారు. 2023-24 బడ్జెట్‌లో కూడా ఆదాయం గణనీయంగా పెరిగే సూచనలు తెలుస్తోంది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.76కోట్లు

మరణాలు-66.05 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1127

మరణాలు - 9

**తెలంగాణలో**

తాజా కేసులు- 36

మృతులు -0

# శివయ్య ఆలయ లీకేజీపై స్పందించిన అధికారులు



ఆలయ ఉపరితలం పరిశీలిస్తున్న చైర్మెన్, ఇఓ, ఐఐటి నిపుణుల బృందం

## ఐఐటి నిపుణులచే పరిశీలన

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మూలిస్తాం: అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబరు 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వేల సంవత్సరాల క్రితం చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించబడి వెయ్యి సంవత్సరాలు దాటిన పంచభూత ఒకటై దక్షిణ భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్‌లో వెలసిన చారిత్రక,పురాణ ప్రసిద్ధి చెందిన వాయులింగేశ్వరుని ఆలయ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.ఆదివారం ఆలయంపై భాగం నుంచి వస్తున్న లీకేజీలను పరిశీలించుటకు స్తానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ఐఐటి నిపుణుల బృందం పరిశీలించింది. వారికి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎక్కడెక్కడ ఉరుస్తుందో వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వేల సంవత్సరాల నాటిది.అయితే 1906లో చెన్నైకు చెందిన నాటుకోటు చెట్టియార్లు జీర్ణోద్ధారణ గావించారు. అప్పటిలోనే సుమారు రూ.6లక్షలు వెచ్చించినట్లు సమాచారం.

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ...**

శ్రీకాళహస్తీశ్వరాలయం పై భాగంలో ఏర్పడిన లీకేజీల సమస్యను పరిష్కరించుటకు తమ వద్ద ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బాగు చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు ఇంజనీరింగ్ బృందం వివరించారు.తిరుపతి ఐఐటి ప్రొఫేసర్ ప్రసన్న కుమార్ సారథ్యంలో నిపుణుల బృందం వచ్చారు.వారికి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమస్యను వివరిస్తూ వారితో పాటు ఆలయ పైభాగంలో పరిశీలనలు జరిపారు. గతంలో వేసిన మరమ్మత్తుల ప్యాచ్‌లను వారు పరిశీలించారు.మొదట లీకేజీల నివారణకు టెస్టింగ్ ప్రక్రియనుచేపట్టారు. గతంలో ఆలయ పై భాగంలో మూడుసార్లు మరమ్మత్తులు చేపట్టి ఉన్నట్లు గుర్తించారు.గతంలో వేసిన కాంక్రీట్ మూడుచోట్ల డ్రిల్లింగ్ చేసి మూనాలను సేకరించారు. పాత సున్నపు కట్టడంపై పెంకు పరచి ఉండటం గమనించారు. దానిపై సన్నటి పెంకు దానిపై మెస్, దానిపైచిప్స్ కాంక్రీట్ వేసి ఉన్నారు.దానిపై మరో సారి కాంక్రీట్ వేసి ఉన్నారు.

ఐఐటి నిపుణులు మూడులేయర్లుగా వేసిన కాంక్రీట్‌ను పరిశీలించారు.వారు డ్రిల్లింగ్‌చేసిన చోట ఆధునిక పద్దతిలో పురాతన కట్టడాలనిర్మాణాలు కాపాడటానికి ఉపయోగించే రసాయన పద్దార్థాలను రంధ్రాల్లో వేసారు. పది రోజుల పాటు పరిశీలించిన మీదట రసాయన పదార్థాలు ఎంత వరకు అరికడుతుందో అంచనా వేసి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఐఐటి నిపుణులు పురాతన కట్టడం నిర్మాణంలో వినియోగించే గవ్వసున్నం, తాటిబెల్లం, కరక్కాయ, జాబికాయ, మెత్తటి ఇసుకతో తయారు చేసిన రసాయాన్ని వారు వినియోగించినట్లు సమాచారం.ఈ రసాయనం పాత కట్టడంలో ఎంత వరకు చొచ్చుకొని పోయి లీకేజీని అరికడుతుందో పరిశీలిస్తామన్నారు. తరువాత నూతనంగా వేసిన మూడులేయర్ల కాంక్రీట్‌ను పూర్తిగా తొలగించి పాత సున్నపు శ్లాబుపై మిశ్రమ రసాయనం పూత వేస్తామని వివరించారు. అయితే రసాయన పూత వేయాలంటే ఎండలు ఉండాలని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేసారు.ప్రస్తుతం తొలిప్రక్రియ పూర్తి చేసామని తరువాత పరిశీలిస్తామని వివరించారు.

**సమస్యాత్మకంగా మారిన లీకేజి: చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లీకేజీలను అదుపుచేసి ఆలయ నిర్మాణాన్ని కాపాడుటకు ఐఐటి బృందాన్ని రప్పించారన్నారు. చిన్నపాటి వర్షం కురిసినా లీకేజీ సమస్యతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.పురాతన కళాఖండాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తించి చర్యలు తీసుకున్నామని వివరించారు.ఇఓ వికె సాగర్‌బాబు మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని గూడును పరిరక్షించాల్సిన బాధ్యతను గుర్తించి ఐఐటి నిపుణుల ద్వారా ఆధునిక పద్ధతుల్లో ఎంత వరకు సాధ్యమన్నది పరిశీలిస్తున్నామన్నారు.ఇక్కడ ఐఐటి నిపుణుల నివేదికలను దేవాదాయశాఖకు పంపి అనుమతి సాధిస్తామని వివరించారు. ఈ బృందంతో పాటు డిఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్ తదితరులున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సింగంపల్లి అశోక్‌కుమార్, పెనుగొండ లక్ష్మీనారాయణ, సర్వజిత్ తదితరులు

# 'ఆ కవులకు సమాజం నీరాజనం'

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక రుగ్మతలపై తమ రచనలతో పంజా విసిరిన కవులును,పండితులను ఆచంద్రార్కం సమాజం గుర్తుంచుకుంటుందని పలువురు వ్యక్తులు అన్నారు. సమాజాన్ని జాగృతంచేసిన అమర రచయితులను నిత్యనివాళిని అర్పించడం కనీస బాధ్యతగా స్వీకరించాలన్నారు. సమాజ హితమైన రచనలను చేసిన రచయితులు,కవులు దార్మికునిలైనందున వారిని చదవడం వారికి అందించే నివాళి అన్నారు.పొట్టి కవితలతో ఎందరో కవులకు అక్షరాల ద్వారా నివాళిని అర్పించిన సింగపల్లి అశోక్‌కుమార్ అని వారు శ్లాఘించారు.శ్రీశ్రీ సాహిత్యనిధి ద్వారా ఆయన కవిత్వానికి విశేష ప్రచారం ఇస్తున్న అభ్యుదయ కవి.హేతువాది సింగపల్లి అశోక్‌కుమార్ 72వ జన్మదిన కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఉదయం స్ధానిక ఠాగూర్ గ్రంథాలయంలో ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సంస్థ,ఆలోచన సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రచించిన అశోక నివాళిని పలువురు రచయితలు,కవులు,పాత్రికేయులు ఆవిష్కరించారు.ఎక్స్‌రే సంస్థ వ్యవస్థాపకుడు కొల్లూరి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ జర్నలిస్టు సర్వజిత్,అరసం అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ.విరసం అధ్యక్షుడు అరసవెల్లి శ్రీకృష్ణ,జన సాహితీ ప్రధాన కార్యదర్శి దివికుమార్, సాహితీ స్రవంతి సత్యాజీ తదితరలు అక్షర నివాళి పుస్తకంతో పాటు, సామాజికంశాలపై కవులు జనజాగృత రచనలు చేయాలన్నారు.అశోక్ నివాళి ఆవిష్కరణ,జన్మదినం సందర్భంగా ఏపీమేధావుల ఫోరం అధ్యక్షుడు ఘంటా విజయకుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా ఎక్స్‌రే ఆధ్వర్యంలో నెలనెలా వెన్నెల కార్యక్రమాన్ని నిర్వహించారు.కవి యాత్ర శీర్షికన జరిగిన ఈ సమ్మేళనానికి కందికొండ రవికిరణ్ అధ్యక్షత వహించారు.ఎక్స్‌రే అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొల్లూరి, బొడి ఆంజనేయరాజు.కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

### విపక్షనేత చవకబారు


# రాజకీయాలు మానుకోవాలి

### శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చవకబారు రాజకీయాలు మానుకోవాలని శాసనమండలి సభ్యుడు,వైకాంగ్రెస్ పార్టీ పూర్వపు అధికార ప్రతినిధి డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ హితవు చెప్పారు.రాజకీయాల కోసం ఛీప్ ట్రిక్కులు చేస్తే ప్రజలు చంద్రబాబును ఆయన దత్తపుత్రుడిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో భాగంగా తనపై గులకరాయితో హత్యాయత్నం చేసారని చంద్రబాబు ఆయన సొంత పార్టీ కార్యకర్తలను సైతం ఆశ్చర్యానికి గురిచేసారన్నారు. ఈ గులకరాయి రాజకీయాలేంటంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు.ఈ రకపు నీచపు ప్రచారాలను సాగించినా గత ఎన్నికల్లో ఎంత ఘోరమైన ఓటమికి గురయ్యారో ప్రజల మరిచిపోలేదన్నారు.చంద్రబాబు నందిగామలో తనపై వైకాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్ళు వేసారని చెప్పడం ఆయన నైతిక పతనానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు నందిగామ రోడ్డు షో అట్టర్ ప్లాప్ అయిందన్నారు.అది కప్పి పుచ్చుకోవడానికి రాయి నాటకం ఆడారన్నారు.తమ పార్టీ సహృదయంతో స్వాగతం చెబితేనే ఈ రోడ్డు షోకు చంద్రబాబు వచ్చారన్నారన్న విషయం గుర్తించాలన్నారు.

# విల్ట్ తెగులుతో కుదేలవుతున్న మిరప రైతు!



ఎండు తెగులు సోకిన మిరప పంట దృశ్యం

### 5వేల ఎకరాలకుపైగా పంటను తొలగించిన రైతులు

### రూ.20 కోట్లకుపైగా పెట్టుబడులకు నష్టం

**ఉరవకొండ, నవంబరు 6 ప్రభాతవార్త:** విల్ట్ (ఎండు తెగుళు) ఉరవకొండ నియోజకవర్గంలో మిరప రైతులను కష్టనష్టాల పాలు చేస్తోంది. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప మండలాల్లో ఈ ఏడాది దాదాపు 30వేల ఎకరాల పైచీలకు మిరప సాగుకాగా ఒక్క విడపనకల్లు మండలంలోనే 18వేల ఎకరాల్లో రైతులు డబ్బీ, బ్యాడిగి తదితర రకాల మిరప పంటను సాగు చేశారు. పంట 80 రోజుల వయస్సులో పిందె దశలో ఉండగా గత అక్టోబర్ నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పంట ఉన్నఫలంగా వేర్లు కుళ్లిపోయి, పూత రాలిపోయి వాడిపోతుండటంతో కంటికి రెప్పలా కాపుడుకున్న పంటను రైతులు లబోదిబోమంటూ తొలగించుకొంటున్నారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో ఇప్పటికే దాదాపు 5వేల ఎకరాలకు పైగా మిరప పంటను తొలగించారు. దీంతో రైతులు దాదాపు 20 కోట్ల రూపాయల పెట్టుబడులతోపాటు దాదాపు 80 కోట్ల రూపాయల మేర దిగుబడులను కోల్పోయినట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది దాదాపు 18వేల ఎకరాల్లో రైతులు డబ్బీ, బ్యాడిగి తదితర రకాల మిర్చి పంటను ఎకరాలకు 40 నుండి 60వేల రూపాయలు పెట్టుబడి పెట్టి (కౌలు రైతులకు 40వేలు అధికం) సాగుచేశారు. ప్రస్తుతం 80 రోజుల వయస్సు గల పంటకు అంతుచిక్కని ఎండు తెగులు సోకడంతో రైతులు పురుగుల మందుల దుకాణంవారు ఇచ్చిన సలహాలతో వివిధ రకాల మందులను వేలాది రూపాయలు ధారపోసి పంటపై పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతోంది. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ట్రాక్టర్లుపెట్టి పంటను దున్నేసి తొలగించుకొంటున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం కూడా పంటకు విల్ట్ తెగులు సోకి తీవ్రంగా నష్టపోయామని అంటున్నారు. విల్ట్ తెగులు నివారణకు ఇప్పటి వరకు ఎలాంటి కచ్చితమైన మందులు లేకపోవడంతోనే పంటను తొలగించుకోవాల్సి వస్తోందన్నారు. పెట్టుబడులతో పాటు దిగుబడులు నష్టపోయిన తమను రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని విలపిస్తున్నారు.

# చుక్కల భూమి వ్యవహారంలో ఇద్దరు ముద్దాయిల అరెస్టు



మీడియాకు అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ యు.నరసింగప్ప

### వివరాలు వెల్లడించిన గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప

**ఉరవకొండ, నవంబరు 6 ప్రభాతవార్త:** జిల్లాలోనే సంచలనం రేపిన ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కమ్మూరు గ్రామం పరిధిలోని చుక్కల భూమి స్వభావాన్ని పట్టాగా మార్చిన వ్యవహారంలో ఏ1 నిందితుడిగావున్న జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్ గాజుల మనోజ్‌కుమార్, ఏ3 కె.శ్రీనివాసులును అరెస్టు చేసినట్లు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప తెలిపారు. కూడేరు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఉరవకొండ రూరల్ సర్కిల్ సీఐ బి.శేఖర్, కూడేరు ఎస్ఐ ఎస్.సత్యనారాయణలతో కలిసి అరెస్టు వివరాలను వెల్లడించారు.

**వివరాల్లోకి వెళితే...**

కమ్మూరు పొలం సర్వే నంబర్ 513-1, 513-2, 513-3లోఉన్న 12 ఎకరాల పొలంను అనంతపరం జిల్లా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ గాజుల మనోజ్ కుమార్, ఏ2 డి.వెంకటనాయుడు, ఏ3 కె.శ్రీనివాసులు, ఏ4 ఎస్.శ్రీనివాసులు (తహశీల్దార్), టి.గురుప్రసాద్ (డిప్యూటీ తహశీల్దార్), మరికొందరు కలిసి పథకం ప్రకారం ఉద్దేశపూర్వకంగా ఆయా సర్వేనంబర్ల పొలమును అడంగల్‌లో చుక్కల భూమిగా ఉన్న భూమి యొక్క స్వభావాన్ని పట్టాగా మార్చారన్నారు. తరువాత సదరు భూమిని నిషేధిత జాబితా 22(ఎ)(1)(ఎ) నుండి తొలగించి అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేసి, రికార్డులు పరిశీలించకుండానే మ్యుటేషన్ అండ్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాసు పుస్తకాలను మంజూరు చేసి అడంగల్‌లో ఉన్న డి-పట్టాను పట్టాగా మార్చడానికి ఒక జిల్లా అధికారి ఇచ్చినట్లు ఒక నకిలీ ఎన్‌ఓసీని సృష్టించారన్నారు. అందులో ఈ-సూపరింటెండెంట్ సంతకాన్ని, వర్కర్ యొక్క సంతకాలను పోర్జరీ చేసి దాన్ని అనంతపురం కలెక్టర్ ఇచ్చినట్లుగా తయారు చేశారన్నారు. ఈ విషయమై ఈనెల 4వ తేదీన ఆత్మకూరు తహశీల్దార్ (ప్రసుత్తం కూడేరు ఇంచార్జ్ తహశీల్దార్) పి.నాగభూషణం కూడేరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారన్నారు. దీంతో సెక్షన్లు 167, 420, 467, 468, 471, 477 (ఎ), 120 (బి), రెడ్‌విత్ 34 ఐపీసీ కింద కేసు నిందితులపై నమోదు చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు తన నేతృత్వంలో ఉరవకొండ రూరల్ సీఐ బి.శేఖర్, కూడేరు ఎస్ఐ ఎస్.సత్యనారాయణ బృందం కుణ్ణంగా కేసు దర్యాప్తు చేయడం జరిగిందని డీఎస్పీ చెప్పారు. ఆదివారం ఉదయం కచ్చితమైన సమాచారంతో కూడేరు మండలం ఆత్మకూరు వద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి బస్‌స్టాప్‌కు ఎదురుగా రోడ్డు పక్కన చెట్టుకింద కేసులోని ఏ1గావున్న గాజుల మనోజ్ కుమార్, ఏ3 కె.శ్రీనివాసులు ఉండగా అరెస్టుచేయడం జరిగిందని వివరించారు. కేసు విచారణలో భాగంగా పిర్యాదితోపాటు సాక్షులను విచారించగా ప్రాథమిక దర్యాప్తులో వివిధ శాఖలకు చెందిన గాజుల మనోజ్‌కుమార్ (సస్పెండ్ అయిన సీనియర్ అకౌంటెంట్), ఎస్.శ్రీనివాసులు, (ఇదివరకు కూడేరు మండలం తహశీల్దార్‌గా పనిచేశారు), టి.గురుప్రసాద్ (ప్రస్తుతం ఉరవకొండ డిప్యూటీ తహశీల్దార్), రాంప్రసాద్ (అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ), త్రినాథ్ (ఇదివరకు అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్), మరి కొందరు అధికారులు ఉన్నట్లు తెలిపారు.

# సొంత కులానికి పెద్దపీట వేసిన సిఎం జగన్!

### 1978 నాటి పరిస్థితులు పునరావృతం కాబోతున్నాయి

### మాజీ కేంద్ర మంత్రి డా॥చింతా మోహన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబరు 6 ప్రభాతవార్త:** ప్రధానమైన అన్ని పదవుల్లో తన సొంత కులానికి పెద్దపీట వేసి సామాజిక న్యాయం చేశామని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం చూస్తుంటే నవ్వేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ కేంద్ర మంత్రి డా॥చింతా మోహన్ అన్నారు.ఆదివారం నగరంలోని 12 స్ట్రీట్ కార్నర్స్‌లో రాహుల్ చేస్తున్న భారత్ జోడో యాత్ర తరపున ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పర్యటిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉదాహరణకు తిరుపతి జిల్లా తీసుకుంటే..జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఆర్డీఓ,ఆర్టీఓ,జిల్లా మంత్రి,తిరుపతి ఎమ్మెల్యే,టిటిడి ఈఓ,చైర్మన్,స్విమ్స్ డారెక్టర్, మహిళా యూనివర్సిటీ,ఎస్వీ యూనివర్సిటీ విసిలు అందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారేనని, అలాంటప్పుడు సామాజిక న్యాయం చేశామని ఎలా చెబుతారని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్‌లో 1978 నాటి పరిస్థితులు పునరావృతం కాబోతున్నాయని, దీనికి సంకేతమే నేడు కాంగ్రెస్‌కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ అని అన్నారు. నాడు ఇందిరాగాంధీ ప్రజల్లో తిరిగినప్పుడు ఎలాంటి ప్రజా స్పందన వచ్చిందో,నేడు రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రలో అలాంటి స్పందనే కనిపిస్తోందని హర్షం వ్యక్తంచేశారు.2024లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. టిటిడి నిత్యం వేలాది మందికి ప్రోటోకాల్ దర్శనం కల్పిస్తోందని,ఇందులో పారదర్శకత తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ప్రోటోకాల్ దర్శనంలో పొరపాట్లు జరుగుతున్నాయని, రోజు వారీగా ఎవరెవరికి ఇస్తున్నారు?ఎంతమందికి ఇస్తున్నారు అన్న దానిపై టిటిడి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే జిఎస్టీని ఎత్తివేస్తామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా తిరుపతిలోని పేద మహిళలకు మంజూరు చేసిన 7వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఉచితంగా కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు.

# లడ్డూకౌంటర్ క్యూలైన్లో భక్తుడు మృతి

**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భావించి భక్తులు భారీసంఖ్యలో తిరుమలేశుని దర్శనం చేసుకుంటున్నారు. ఆదివారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం లడ్డూప్రసాదం కొనుగోలు చేయడానికి ఓ భక్తుడు(45-50) లడ్డూవితరణశాల క్యూలైన్‌లో 24వ నంబర్‌కౌంటర్ వద్ద నిలబడ్డాడు. ఉన్నఫళంగా అతను అస్వస్థతకు గురై కుప్పకూలి పడ్డాడు. అక్కడేఉన్న తోటి భక్తులు అతనిని అంబులెన్స్‌లో అశ్వనీ ఆస్పత్రికి తరలించినా మధ్యలోనే ప్రాణాలువిడిచాడు. ఆస్పత్రికెళ్లేలోపు భక్తుడు గుండె పోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతనిజేబులో ఆధార్‌కార్డు, దర్శనానికి సంబంధించి స్లిప్ ఎలాంటి ఆధారాలు గానీ లేవు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.

# తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు అంగీకారపత్రాల ఆహ్వానం



**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరంకూడా నిర్వహించేందుకు అంగీకార పత్రం తెలపాలని కోరింది. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తోంది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు తమ దరఖాస్తులు, అంగీకారపత్రాలను "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు,శ్వేత భవనం,టిటిడి తిరుపతి-517502" చిరునామాకు అంగీకార పత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకార పత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి" వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పని రోజుల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

# రికార్డింగ్ డాన్స్‌లో ఎస్సై చిందులు

**టెక్కలి (శ్రీకాకుళం), నవంబర్ 6 ప్రభాతవార్త:** టెక్కలి ఎస్సై సిహెచ్ హారికృష్ణ రికార్డు బద్దలు కొట్టే డ్యాన్స్ చేశారు. దీంతో ప్రజలు ముక్కున వేలు వేసుకుని ఔరా! అంటున్నారు. వివరాల్లోకి వెళితే టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం వైఎస్సార్సీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. టెక్కలి, కోటబొమ్మాళి పోలీసులు భద్రత కల్పించారు. కార్యకర్తలు ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అత్యంత ఉత్సాహంగా రికార్డింగ్ డాన్స్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఎస్సై హారికృష్ణ కొంత మంది కార్యకర్తల ప్రోత్సాహంతో స్టేజీపైకి వెళ్లి పాటలకు అనుగుణంగా స్టెప్పులువేశారు. గ్రామాల్లో ఎక్కడైనా రికార్డ్ డాన్స్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేస్తే అడ్డుకునే పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో రికార్డ్ డ్యాన్స జరిగినా అడ్డుకోకుండా స్వయంగా ఎస్సై చిందులు వేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

# బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చడంలో రాజకీయ కుట్ర

### అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య



**రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలనే ఆలోచన ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్రతో గిరిజనులకు తీవ్ర అన్యాయానికి తలపెడుతుందని అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగిలో శనివారం జనసేన మండల అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

అనంతరం పాత్రికేయులు సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 34 గిరిజన ఉపతెగలు కలిపి 30 లక్షలు మంది ఉంటే, అన్ని రంగాలుల్లో అభివృద్ధి చెంది 40 లక్షలు జనాబా గల బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన గిరిజనులకు ఉద్యోగ, ఉపాది, వ్యవసాయ అన్ని రంగాలుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని వెల్లడించారు. హడావిడిగా జిల్లాలు విభజన చేసి రంపచోడవరం నియోజకవర్గానికి జిల్లా కేంద్రం 300 కి.మీ. దూరంలో ఉందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం అంటే ఇదేనా అని వెల్లడించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు రెన్యూవల్ చేయలేదని, అనారోగ్యాలతో గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంటే ముఖ్యమంత్రికి అభద్రతా భావంతో ఉన్నారన్నారు. ప్రజలు రాష్ట్రపాలన పట్ల అసంతృప్తి ఉన్నారని, గద్దెనుండి దించడానికి చూస్తున్నారన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 900 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు.

జనసేన అధికారంలోకి వస్తే రంపచోడవరం ప్రత్యేకజిల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రహదారుల గోతులను పూడ్చలేని స్థితిలో పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్‌ను ప్రకటించిన పార్టీకి మాత్రమే జనసేన మద్ధత్తు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డా.వంపూరి గంగులయ్య, ఉమ్మడి తూ.గో.జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాకి స్వామి, ఏడు మండలాల మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, కుంజం సిద్దు, చారపు వెంకటరాయుడు, బొదిరెడ్డి త్రిమూర్తులు, కుప్పాం జయరాం, కొచ్చా లోకేష్, పళ్ల అప్పారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భక్తిభావం పంచిన బాలకాండ అఖండపారాయణం



**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ పుణ్యక్షేత్రం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం చేపట్టిన బాలకాండ అఖండపారాయణం రామనామ స్మరణతో భక్తుల్లో భక్తిభావం పెంపొందించింది. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బాలకాండలోని 61వ సర్గ నుంచి 65వ సర్గ వరకు ఉన్న మొత్తం 137 శ్లోకాలను వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. శ్రీహనుమత్‌సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం ఆద్యంతం రామనామ స్మరణతో సాగింది. యోగవాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేదపండితులు ఆఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోకపారాయణం చేశారు.

ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య ప్రవా రామకృష్ణ సోమయాజి, ధర్మగిరి వేదపాఠశాల పండితులు కె.రామానుజా చార్యులు, పివిఎన్ఎస్ మారుతి శ్లోకపారాయణం చేశారు. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్ఛరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చుని తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడంవల్ల బాధలుతొలగి సుఖ సంతోషాలతో ఉన్నట్లు పురాణాలద్వారా నిరూపితమైందన్నారు.

వార్త


మూర్ఖుల పట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప, వాళ్లతో పోటీ పడకూడదు.

-మార్క్‌ట్వైన్

# మునుగోడుపై గులాబీ జెండా


కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ ఎస్‌పార్టీతోపాటు కాంగ్రెస్ పార్టీకి కూడా అత్యంతప్రతిష్టాత్మకంగా నిలిచిన మునుగోడులో ఎట్టకేలకు టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి 10వేలపైచిలుకు ఆధిక్యంతో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై గెలిచి మునుగోడులో టిఆర్ఎస్‌జెండా ఎగురవేసారు. గతంలో జరిగిన దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల ఫలితాలు పునరావృతం కాకుండా టిఆర్ఎస్ అన్ని జాగ్రత్తలు తీసుకుంది. గులాబీదళపతి ఎన్నికల పూర్తి బాధ్యత ఆజిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డికే అప్పగించారు. నమ్మిన బంటుగా నిలిచిన మంత్రి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి తన ఎన్నికల ప్రణాళికను పార్టీ అధినేత కెసిఆర్ కనుసన్నల్లో అత్యంత పకడ్బందీగా అమలు చేయగలిగారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోను పార్టీ ఓటర్లు చీలిపోకుండా ఉండేందుకు అన్ని రకాల కట్టుదిట్టమైన యత్నాలుచేసింది. రాష్ట్ర కేబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలకు ఈ నియోజకవర్గం ఉపఎన్నిక ఒక సవాల్‌గానే నిలిచింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరడంద్వారా ఉప ఎన్నికకు నాందిపలికిన మునుగోడు కమ్యూనిస్టులకు ఒకప్పుడు మంచి అడ్డాగా ఉండేది. ఈ ఉప ఎన్నికలో కూడా టిఆర్ఎస్ కమ్యూనిస్టులను చేరదీయడంలో విజయం సాధించింది. సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతును కూడగట్టి ఆ ఓటర్లను కూడా తమవైపునకు మలుచుకోవడం టిఆర్ఎస్‌కు కలిసొచ్చింది. భారతీయ జనతాపార్టీకి ఏకోసానా వామపక్ష పార్టీలు మద్దతిచ్చే ప్రసక్తి ఉండనే ఉండదు. ఈకోణంనుంచే ఆలోచించి టిఆర్ఎస్ అధినేత తన వ్యూహాలను అమలు చేసి విజయం సాధించారు. సహజంగానే ఉపఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు పనిచేస్తుందని నిపుణులు అంచనాలు వేస్తారు. బిజెపి అభ్యర్థికి పట్టు ఉన్న మండలాలనుంచి టిఆర్ఎస్ ముందుగా తన వ్యూహాలను అమలుచేసింది. ఓట్లలెక్కింపులో మూడురౌండ్లు మినహా ఇతర అన్ని రౌండ్లలోనూ టిఆర్ ఎస్ అభ్యర్థే ముందజంలో ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్లలో కూడా టిఆర్ఎస్ అభ్యర్థే ముందంజలో ఉన్నారు. సిట్టింగ్ సీటును కాపాడుకోవడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలం అయింది. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. నాయకులందరినీ ఐక్యంగా ఈ యుద్ధంలో సమాయత్తం చేయడంలో అధినాయకత్వం విఫలం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థికి ధరావతు కూడా దక్కలేదు. బిజెపి ఈఎన్నికల్లో రికార్డు స్థాయిలో 86వేలకుపైగా ఓట్లుసాధించి తెలంగాణలో టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తమపార్టీయేనన్న వాదనను ఉప ఎన్నికల ఫలితాలురుజువు చేస్తున్నాయని చెప్పవచ్చు. చివరి నిమిషం వరకూ అధికార పార్టీకి ఉత్కంఠను మాత్రం రేకెత్తించగలిగింది. అతికొద్ది మార్జిన్లతోనే ప్రతిరౌండ్‌లోనూ టిఆర్ఎస్ అభ్యర్థి పైచేయిగా నిలిచారు. ఈ ఎన్నికల్లో టిఆరెస్ గెలుపును మిత్రపక్షాలుగా నిలిచిన వామపక్షాలు ప్రజాస్వామ్యానికి లభించిన విజయంగా ప్రకటిస్తున్నాయి. ఈ విజయంతో బిజెపి వ్యతిరేక శక్తుల న్నింటినీ ఒకేవేదికపైకి తీసుకు వచ్చేందుకు వీలుకలిగిందని ఆనేతలు భావిస్తున్నారు. కులాలవారీగా ఓట్లను పరిగణన లోనికి తీసుకున్న అధికార టిఆర్ఎస్ ఆగ్రామాల్లో సమస్యలు, ప్రజలకు చేరని సంక్షేమంపై దృష్టిపెట్టింది. ఇప్పటివరకూ కోమటిరెడ్డిబ్రదర్స్‌కు పెట్టనికోటగా నిలిచిన మునుగోడును ఆమూలాగ్రం అభివృద్ధిచేస్తామని చెప్పడం ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ ఇచ్చే హామీగానే ఉన్నప్పటికీ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఉన్న వ్యతిరేకత కొంత ఈ ఉపఎన్నికల్లో తీవ్ర ప్రభావంచూపించింది. పార్టీ మారినా తనకు ప్రజలు పట్టం కడతారన్న అతివిశ్వాసం కూడా కొంత బిజెపి అభ్యర్థిని దెబ్బతీసింది. కోమటిరెడ్డి రాజగో పాల్‌రెడ్డి 18వేల కోట్లరూపాయల కాంట్రాక్టులకు అమ్ముడుపోయారనే ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో విఫలమయ్యారు. దీనికితోడు మొన్న ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణల వ్యవహారం కూడా బిజెపిని కొంతమేరకు దెబ్బతీసిందనే చెప్పవచ్చు. భారీబహిరంగ సభలను ప్రకటించినా చివరినిమిషంలో రద్దుచేయడం కూడా కొంత నష్టంచేసింది. ప్రతి పోలింగ్ బూత్ వారీగా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడంలో బాధ్యులు గా ఉన్న మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి. టిఆర్ఎస్ అభ్యర్థికి మొత్తం 96,854 ఓట్లు పోల్‌కాగా బిజెపి అభ్యర్థికి 86,545 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి ఈ ఉప ఎన్నికలో 23,887 ఓట్లు మాత్రమే దక్కాయి. దీనితో 10,309 ఓట్లతో అధికార పార్టీ అభ్యర్థి కూసుకుంట్లప్రభాకరరెడ్డి విజయం సాధిం చారు. ఉప ఎన్నికకు ముందు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి సమక్షంలో రాజగోపాల్‌రెడ్డి పార్టీలోచేరి మును గోడు అభ్యర్థిత్వంపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నోటిఫికే షన్ వెలువడినప్పటినుంచి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఇతర పార్టీ బాధ్యులు మొత్తం నియోజకవర్గంలో అహరహం శ్రమించినా అధి కార పార్టీ అభ్యర్థి విజయాన్ని అడ్డుకోలేకపోయారు. అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అయితే తానొక్కడినే కౌరవసైన్యాన్ని తట్టుకుని నిలబడిగట్టిపోటీ ఇచ్చానని, ఉప ఎన్నికల పుణ్యమా అని ఫామ్‌హౌస్‌లోని ముఖ్యమంత్రిని మునుగోడు ప్రజల కాళ్లవద్దకు తీసుకువచ్చానని పేర్కొంటూ ఇదితనకు నైతిక విజయమేనని చెప్పారు. కమ్యూనిస్టుల ఓట్లే తన ప్రత్యర్థి గెలుపునకు దోహదంచేసాయని ఆయన తన పోటీని సమర్థించుకున్నారు. మొత్తంగాచూస్తే ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయి అవమానకర పరాజయంపాలు కాగా భారతీయ జనతాపార్టీ ధీటుగా జవాబిచ్చి రాబోయే ఎన్నికల్లో తామే ప్రత్యర్థులమని చాటిచెప్పింది. గత ఎన్నికల్లో నష్టపోయిన అధికార టిఆర్ఎస్ ఈ ఉప ఎన్నికలో గెలుపుతో మళ్లీ తన అప్రతిహత హవాను నిలబెట్టుకున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకే ఒక సూత్రం ఉంది. ప్రపంచంలోని పనికి మాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జొనథన్ స్విఫ్ట్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగంలేని ఆరాధన, మానవత లేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### హైకోర్టు మార్చే అవకాశం లేదు!

రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు మార్చాలన్న వాదనలో హేతుబద్ధత లేదు. ఆ వాదన కేవలం ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడానికే! అలవికాని, ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకివచ్చిన వాళ్ల హామీలు అమలుపరచడంలో వైఫల్యం చెంది, సమాధానం చెప్పలేక వివిధ ప్రాంతాల ప్రజల మధ్య తగవులు పెట్టేందుకు యత్నం తప్పితే మరొకటి కాదు. గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమ తాగు నీటి, సాగునీటి అవసరాల కోసం పాలకులు చేసిన కృషి సున్నా. వ్యక్తిగత సమస్యలకు రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి పాలకుల దుర్నీతిని ప్రజలు గమనించాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలా?

జాతిపిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్, వైకాపా నాయకుడు మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను వెంటనే ఆ పదవినుంచి ప్రభుత్వం తొలగించి చర్యలు తీసుకోవాలి. శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహోన్నత మూర్తి అయిన గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన యావత్‌జాతికి బేషరతులుగా క్షమాపణ చెప్పాలి. జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే ఈ అంశంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలి.

-పద్మనాభుని మణిదీప్, గంపలగూడెం మండలం

### ముఖ్యమంత్రిది అసత్య ప్రచారం!

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా గతంలో కంటే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెబుతున్న దాంట్లో వాస్తవంలేదు. ఆస్పత్రుల్లో దూది, దారాలు, సూదులు కూడా లేని పరిస్థితి ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీనుంచి ప్రతి సంవత్సరం ఇచ్చే డబ్బులు ఇవ్వడం లేదు. గైనకాలజిస్టులు లేక ఆస్పత్రుల్లో క్యాంపులు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. అందువలన పేద గర్భిణీలకు కేంద్రం ఇచ్చే ఐదువేల రూపాయల సహాయం కూడా దక్కకుండా పోతుంది. ఆరోగ్యశ్రీ బకాయిలు లేవనడం కూడా నిజంకాదు. అధికారులు తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రిని తప్పుదారి పట్టిస్తున్నారు. సరైన తనిఖిలో లేకపోవడం, అధికారులు అవినీతికి పాల్పడడం వంటివి కూడా తప్పుడు సమాచారానికి కారణమవుతున్నాయి. మంత్రులు ఆస్పత్రుల తనిఖీకోసం పర్యవేక్షణాధికారాలను నియమించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మేడిపండు చందం

రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలద్వారా రైతులకు అద్భుతమైన సేవలు అందుతున్నాయని, దేశ విదేశాల ప్రతినిధులు ఎంతగానో ప్రశంసిస్తున్నారంటూ రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే దినపత్రికల వారు నిత్యం ఆయా కేంద్రాల నిర్వాకాలను వెలుగులోకి తీసుకువస్తున్నా పాలకులు మాత్రం అదంతా దుష్ప్రచారం అంటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా విజిలెన్స్ తనిఖీల్లో పత్రికల్లో వచ్చిన వార్తల కంటే ఎక్కువ అవకతవకలు, అవినీతి, లోపాలు వెల్లడయ్యాయి. అసత్యాలు ప్రచారం చేస్తే ఆయా పత్రికలను ఎవరూ విశ్వసించరు. అలాగే పాలకులు లోపాలు సరిదిద్దుకోకుండా లేని గొప్పలు చెప్పుకుంటుంటే ప్రజలకు దూరం అవుతారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### తిరోగమన విధానాల పర్యవసానం

దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల అమ్మకం పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కారణాలు విశ్లేషిస్తే రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తితగ్గిపోవడం, పెట్రోల్ ధరలు అత్యధికంగా ఉండటం, రోడ్ల దుస్థితితో వాహనాల వినియోగం, కొనుగోళ్లు తగ్గాయి. యువత ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లి ఇతర రాష్ట్రాలకు పోవడం మరో ముఖ్యకారణం. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతేకాకుండా పెరిగిన ధరలు ప్రజలపై భారం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిన విపరిణామాలు ఒక్కొక్కటీ వెలుగు చూస్తున్నాయి. పాలకుల తిరోగమన విధానాలతో రాష్ట్రసర్వనాశనం అయింది. ఇలాంటి విధానాలు పునరావృతం కాకుండా చూడాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### డ్యూయల్ డిగ్రీసరికాదు

ఒకే అకడమిక్‌లో రెండు కోర్సులు పూర్తి చేసే విధంగా భారత ప్రభుత్వం చట్టాన్నితీసుకొని రావడం విడ్డూరం. దీనికి యుజిసి ఆమోదం తెలపడం శోచనీయం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్యుయల్ డిగ్రీ ఆమోదం తెలపడం సరికాదు. ఒక అకడమిక్‌లో ఒక కోర్సు పూర్తి చేయడమే గగనం. అలాంటిది ఒకేసారి డ్యుయల్ డిగ్రీ అంటే సులువు కాదు. దీనివల్ల విద్యావ్యవస్థలో లొసుగులు ఏర్పడతాయి. డ్యుయల్ డిగ్రీల వల్ల ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరుగుతాయి. కావున యుజిసి భారత ప్రభుత్వం డ్యుయల్ డిగ్రీ విధానాన్ని ఉపసంహారించుకునేలా చర్యలు తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గతి తప్పిన రాజకీయాలు

**పార్టీఫిరాయించిన సభ్యులపై చర్య తీసుకోవాలని ఆయా రాజకీయ పార్టీలు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. ఈ కారణంగానే పార్టీ మార్పిడికి నిరోధక చట్టం ఉన్నప్పటికీ స్పీకర్ల ప్రవర్తన నేపథ్యంలో అధికార పార్టీలు ప్రతిపక్షపార్టీ సభ్యులను డబ్బు, పదవుల పేరుతో ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పార్టీ మారితే తమ పదవులు ఊడిపోతాయనే భయం వుంటే ప్రజాప్రతినిధులు పార్టీ మారడానికే ఇతరత్రా అవినీతి, అక్రమాలకు పాల్పడటానికి కచ్చితంగా భయపడతారు. రాజకీయం అంటే అరాచకం, రాజకీయం అంటే వ్యాపారమని, రాజకీయం అంటే దౌర్జన్యం అని అర్థం చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పీకర్లు పార్టీలకు అతీతంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తారని, పార్టీ మార్పిడులను నివారిస్తారని భావించడం అత్యాశ అవుతుందేమో!**

అన్నవరపు బ్రహ్మయ్య

రాజకీయం అంటే అరాచకమా? అధికారం కోసం ఎటువంటి ఎత్తుగడలైనా వేస్తారా? చరిత్రలో రాజ్యం కోసం తండ్రులను, తోడబుట్టినవారిని చంపిన ఫాసిస్టు సంస్కృతి నేటి ప్రజాస్వామ్యంలో కూడా కొనసాగుతుంటే మనం నాగరికులేమేనా? అని అనుమానం కలుగుతోంది. మహేష్‌బాబు ఒక సినిమాలో రాజకీయాలలో క్రియాశీలకంగా వున్న ఒక రాజకీయ నాయకుడు తనపై తానే కిరాయి హంతకునితో హత్యాయత్నం చేయించుకోవడం, ఆ తర్వాత ఆ సానుభూతితో అధికారంలోకి రావాలని ప్రయత్నించడం ఆ సినిమా చూసిన వారందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రస్తుతం దేశంలో పలు రాజకీయ పార్టీల నేతలు ఆడుతున్న నాటకాలు చూస్తుంటే సినిమాలు చూసి రాజకీయవేత్తలు నేర్చుకొంటున్నారా? లేక రాజకీయవేత్తల తీరును గమనించి సినిమాలు తీస్తున్నారా? అర్థం కావడం లేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రసమితికి చెందిన నలుగురు శాసనసభ్యులను బిజెపిలో చేరేందుకు ఒక్కొక్కరికి 100 కోట్ల రూపాయలు ఇవ్వచూపినట్టు వెలుగులోకి వచ్చిన ఎపిసోడ్ గమనిస్తే అంతా వింతగా అనిపిస్తుంది. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అధికారం కోసం ఎంతకు దిగజారడానికైనా సిద్ధమని అర్థమవుతుంది. అధికారం సంపాదించడం, సంపాదించిన అధికారం నిలుపుకోవడమే కాకుండా ప్రత్యర్థి నాయకుల వ్యక్తిత్వాన్ని అభాసుపాలు చేయడానికి ఎత్తులు వేయడం రాజకీయాలలో సర్వసాధారణమైనా, ఆ ఘటనలు మాత్రం అసహ్యం కలిగిస్తున్నాయి. గతంలోకి వెళ్లితే 1993వ సంవత్సరంలో పి.వి నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో లోక్‌సభలో పివి నరసింహారావుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు తీర్మానం వీగిపోవడానికి జార్ఖండ్ ముక్తిమోర్చ (జెఎంఎం)కు చెందిన ముగ్గురు లోక్‌సభ సభ్యులకు లంచం ఇచ్చినట్టుగా 1996, ఫిబ్రవరి 28వ తేదీన సిబిఐకి రాష్ట్రీయ ముక్తిమోర్చ నేత రవీంద్రకుమార్ ఫిర్యాదు చేశారు. ట్రయల్ కోర్టులో ఈ కేసులో పి.వి నరసింహారావుకు శిక్షపడగా, ఆ తర్వాత శిక్ష వేయడానికి అవసరమైన ఆధారాలు లేవంటూ ఢిల్లీ హైకోర్టులో కేసు కొట్టేశారు. ఈ ఘటనకు ముందు అంటే 1988లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా, పి.వి నరసింహారావు విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో వి.పి.సింగ్ కుమారుడు అజేయ్ సింగ్ సెయింట్ కిట్స్ అనే చిన్నదేశంలో ఫస్ట్‌ట్రస్ట్ కార్పొరేషన్ బ్యాంక్ అక్రమంగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి 21 మిలియన్ డాలర్లు డిపాజిట్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. సిబిఐ విచారణలో బ్యాంక్ అకౌంట్, నిధులు డిపాజిట్ చేయడం నిజం కాదని తేలింది. కేవలం విపి సింగ్‌ను అభాసుపాలు చేయడం కోసమే ఈ కేసు నడిచింది. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కొందరు అధికారం కోసం ఇతరులపై అభాండాలు వేయడమే కాకుండా సినిమా నటులను కూడా మించిపోతున్నారు. అధికారం పొందడానికి అరాచక సలహాలు ఇచ్చే ఒక నిపుణుని సూచన మేరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఎన్నికల సమయంలో కాలువిరిగినట్టు కట్టుకట్టుకొని వీల్‌ఛైర్‌లో కూర్చొని ప్రచారం చేసినట్టు వార్తాకథనాలు వెలువడ్డాయి. జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చోటు



చేసుకొన్న కోడికత్తి ఘటన వెనుక కూడా ఆ నిపుణుని సూచనే ఉందని అంటున్నారు. వై.ఎస్. వివేకానందరెడ్డి మరణం వెనుక కూడా కుటుంబ రాజకీయ కారణాలే కారణమని ఆయన స్వయంగా కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతోపాటు ప్రతిపక్షం కూడా ఉంటుంది. కాని నేటి నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్షం లేకుండా చేయాలనుకోవడం, తన అధికారాన్ని సుదీర్ఘకాలం కొనసాగాలనుకోవడం సర్వసామాన్యమైంది. ఈనేపథ్యంలో పార్టీ మార్పిడి నిరోధక చట్టం నిర్థకంగా తయారు చేస్తున్నారు. ముందుగా చెప్పుకొన్నట్టుగా పి.వి నరసింహారావు ప్రధాన మంత్రి అయినప్పుడు కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభలో పూర్తి మెజారిటీ లేదు. దాంతో ఎన్నికలు జరిగి ఏడాది కూడా కాకుండా తెలుగుదేశం పార్టీ లోక్‌సభ సభ్యులలో చీలిక తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు వచ్చిన సభ్యులు సాంకేతికంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా కాంగ్రెస్ పార్టీ అసోసియేట్ సభ్యులుగా కొనసాగారు. విచిత్రం ఏమిటంటే తగిన మెజారిటీ లేనప్పుడే కాకుండా తగిన మెజారిటీ ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలను, శాసనసభ్యలను కొనుగోలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ వైపు తిప్పుకొన్నారు. ఒకదశలో ఆయన తన హయాంలో అసలు ప్రతిపక్షమే లేకుండా చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీనేత, ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని తెలుగుదేశం పార్టీ అనుబంధ సభ్యులుగా మార్చుకొన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్‌రెడ్డి సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ తెలుగుదేశంపార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులను అనుబంధ సభ్యులుగా చేసుకొన్నారు. బాధాకరమైన విషయం ఏమిటంటే రాజకీయాలలో విలువలు కొనసాగించాలనే లక్ష్యంతో 1985సంవత్సరంలో రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ను సవరించి పార్టీనిరోధక చట్టంచేశారు. ఈ చట్టం ప్రకారం ఒకపార్టీ తరఫున విజయం సాధించిన అభ్యర్థి మరోపార్టీలోకి మారే పక్షంలో సంబంధిత పార్టీ అధ్యక్షుని ఫిర్యాదు మేరకు విచారించి, పార్టీమారిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలి. స్పీకర్ నిర్ణయాలను న్యాయస్థానాలలో కూడా విచారించే హక్కు ఉండదు. కేంద్రంలో అయితే లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లు, రాష్ట్రాలలో అయితే శాసనసభ, శాసనమండలి స్పీకర్లు పార్టీలకు అతీతంగా వ్యవహరించాలి. అందుకే వీరు పదవులలోకి వచ్చిన తర్వాత తమతమ రాజకీయ పార్టీల ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తారు. ఎంతో ఉన్నత అధికారాలు కలిగిన స్పీకర్లు తమ గొప్పతనాన్ని మరిచిపోయి రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగానే పార్టీఫిరాయించిన సభ్యులపై చర్య తీసుకోవాలని ఆయా రాజకీయ పార్టీలుఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. ఈ కారణంగానే పార్టీ మార్పిడికి నిరోధక చట్టం ఉన్నప్పటికీ స్పీకర్ల ప్రవర్తన నేపథ్యంలో అధికార పార్టీలు ప్రతిపక్షపార్టీ సభ్యులను డబ్బు, పదవుల పేరుతో ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పార్టీ మారితే తమ పదవులు ఊడిపోతాయనే భయం వుంటే ప్రజాప్రతినిధులు పార్టీ మారడానికే ఇతరత్రా అవినీతి, అక్రమాలకు పాల్పడటానికి కచ్చితంగా భయ పడతారు. రాజకీయం అంటే అరాచకం, రాజకీయం అంటే వ్యాపారమని, రాజకీయం అంటే దౌర్జన్యం అని అర్థం చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పీకర్లు పార్టీలకు అతీతంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తారని, పార్టీ మార్పిడుల నివారిస్తారని భావించడం అత్యాశ అవుతుందేమో! ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఆకలి కేకలకు అంతం ఎప్పుడు?

డాక్టర్ కోలాహాలం రామ్‌కిశోర్

ఇటీవల అక్టోబరు 13వ తేదీన అంతర్జాతీయ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) తన నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం మనదేశం ఇరుగుపొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాలకన్నా బాగా వెనుకబడి ఉంది. మొన్నటిదాకా యుద్ధంతో సతమతమైన అఫ్ఘానిస్థాన్ మాత్రమే దక్షిణాసియా దేశాల్లో భారతదేశంకన్నా అధమస్థానంలో ఉంది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ దేశాల్లో భారతదేశ పరిస్థితిని అంచనా వేసుకొని చూస్తే 2020లో 94వ స్థానంలో వున్న భారతదేశం, 2021 నాటికి ఆకలి సూచికలో 101వ స్థానం చేరింది. అది ఇప్పుడు మరింత దిగజారి 107వ స్థానానికి పతనమైంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (యఫ్.ఏ.ఓ) నివేదికను అనుసరించి చూసినట్లయితే ప్రపంచదేశాల్లో ఆకలితో, ఆహార భద్రతాలోపాలతో బాధపడుతున్నవారి సంఖ్య భారతదేశంలోనే అధికంగా ఉంది. యఫ్.ఏ.ఓ 2020 నివేదికలో పేర్కొన్నట్లు 22 కోట్లమంది ప్రజలు తీవ్రక్షుద్బాధను అనుభవిస్తున్నారు. అలాగే సుమారు 62కోట్లమంది ప్రజలు ఒక మాదిరి స్థాయి నుండి తీవ్ర ఆహారఅభద్రతను ఎదుర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే ఆకలితో అలమటించేవారి సంఖ్య మూడో వంతు మనదేశంలోనే ఉన్నారు. మన కేంద్ర ప్రభుత్వం అనుసరించే అశాస్త్రీయ విధానాలవల్ల 2014 నుండి ఆకలి అభద్రతా సమస్యలు ప్రతియేటా అంచనాలకు మించి పెరుగుతున్నాయి. 2016లో బిజెపి ప్రభుత్వం అనాలోచితంగా చేసిన పెద్దనోట్ల రద్దు, లాక్‌డౌన్ సమస్యల వల్ల జీవనోపాధిని కోల్పోయిన వారి సంఖ్య కోట్లలోపెరిగింది. కేంద్రప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే జాతీయ, అంతర్జాతీయ గణాంకాలను అధికార పార్టీ జీర్ణం చేసుకోలేకపోతుంది. పైగా భారతదేశ ప్రతిష్ఠనూ, బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించటానికే కొన్నిశక్తులు ఈ తప్పుడు గణాంకాలను ఎత్తి చూపుతున్నాయని ప్రతివిమర్శ చేస్తుంది. వాస్తవానికి ఈ ప్రపంచ నివేదికలు ఒకే విధమైన ఆమోదిత శాస్త్రీయ విధానాలను, కొలమానాలను అన్నిదేశాలకు సమానంగానే వర్తింపచేస్తాయి. దేశాలనుబట్టి సూచికల ప్రమాణాలు మారవు. నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆకలి సూచి



లో మనదేశస్థాయి గణనీయంగా పడిపోయినప్పుడు సత్వర నివారణ చర్యలు తీసుకోవడానికి బదులుగా ఈ బూటకపు విమర్శలు చేయడంవల్ల వనగూరే ప్రయోజనం ఏముంటుంది? గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ఫలితాలను భారత ప్రభుత్వం తప్పుపట్టడం వల్ల అంతర్జాతీయ సమాజం ముందు నగుబాటు తప్పమరో ప్రయోజనం కనపడదు. అసలు మనదేశంలో 2014 నుండి ఆకలి, దారిద్ర్యానికి సంబంధించిన గణాంకాల సేకరణనే కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. ఇంతవరకు ఈ విషయంలో అధికారిక ప్రకటననే వెల్లడించలేదు. ఇలా సరైన 'డేటా బేస్' లేకుండా నివారణా చర్యలు ఎలా సాధ్యం? అలాగే కొవిడ్ వల్ల మనదేశంలో 47లక్షల మంది చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనావేసి ఒకప్రకటన విడుదల చేసింది. మనప్రభుత్వం ఆ నివేదికను కూడా తప్పుపట్టింది. పోనీ మన ప్రభుత్వం దగ్గరైన సమగ్రమైన అధికారిక సమాచారం ఉందా అంటే అదీ లేదు. పైగా కొవిడ్‌వల్ల, లాక్‌డౌన్ విధించడంవల్ల ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం, ఉపాధికరవు, ఆర్థికమాంద్య సమస్యలు తలెత్తిన మాటనిజం. అయినా కేంద్రప్రభుత్వం దేశంలో నిరుద్యోగం, పెరగలేదని, ఆర్థిక సంక్షోభంలేదని కొత్తగా 'మల్టీ డైమెన్షల్ పావర్టీ ఇండెక్స్'ను రూపొందించి, నిజాలను వక్రీకరణ చేస్తుంది. పైగా ఈనూతన సూచీకి దారిద్ర్యగణన అంచనాలకు ఎలాంటి సంబంధంలేదు. ఈసూచి ఆధారంగా మన అనుభవంలో ఉన్న విషయాలనే మరుగుపరిస్తే ఎలా? ఈరోజున మన దేశంలో గణాంకశాఖ నివేదికలను పరిశీలించిచూస్తే అందులో సమాచారం కేంద్ర ప్రభుత్వ పథకాలకు 'అచ్చేదిన్, అమృత్‌కాల్ వంటి నినాదాలకు ఊతంఇచ్చేలా ఉన్నా యేగాని, వాస్తవాలను వెల్లడించడం లేదు. అవికూడా తమ వ్యాపార ప్రయోజనాలకోసం రాజీపడటమో, లేదా బెదిరింపుల కు లోనుకావటమో జరుగుతుంది. 2014 నుండి నేటి వరకు వినిమయవ్యయంపై ఎలాంటి శాస్త్రీయసర్వేలు నిర్వహించ లేదు. ఫలితంగా మనదేశంలో నానాటికీ ఆకలి, దారిద్ర్యం, ఆహారఅభద్రత పెరిగిపోతుంది. ఒకవైపు ఆహార ధాన్యాలు ఏడు నుండి తొమ్మిది శాతానికి పెరిగాయి. కోట్లాది టన్నుల ధాన్యం ప్రభుత్వగోడౌన్లలో మూల్గుతూ ఉంది. అయినా కేంద్ర ప్రభుత్వం దగ్గర నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికలు లేని కారణంగా జాతీయ ఆహార భద్రతా చట్టం (యన్.ఎఫ్.యస్.ఏ) నిర్వీర్యం అవుతుంది. ఈ పరిస్థితులు మెరుగుపడాలంటే ప్రజా ఉద్యమాలే శరణ్యం. కార్మిక, కర్షక సంఘాలు, కవులు, కళాకారులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు ప్రజాచైతన్యం కల్పించి ఉమ్మడిగా పోరాటం చేస్తేనే ప్రయోజనకరంగా ఉంటుంది. ●

# ప్రజాస్వామ్యాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలి

తండ సదానందం

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యం పొందాక ఇంతపెద్ద దేశానికి ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలించడమే మేలని ఆనాటి జాతీయ నాయకులు భావించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ వేసి వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అందులోని అత్యుత్తమ అంశాలను తీసుకొని రెండు సంవత్సరాల 11నెలల 18రోజులు శ్రమించి 395 అధికరణాలు, ఎనిమిది షెడ్యూల్లతో ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేసి 1950జనవరి 26 నుండి అమలు చేసి భారతదేశం గణతంత్ర సర్వసత్తాక రాజ్యమని, మత ప్రమేయం లేని లౌకికదేశం అని ప్రకటించారు. ఏడు దశాబ్దాలకు పైగా ప్రతియేటా జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండాఎగరవేసి ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఆ ఒక్కరోజు ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నాం. కానీ ప్రజాస్వామ్య బద్ధంగా పాలకులు వ్యవహరిస్తున్నారా? అసలు ప్రజాస్వామ్యం అంటేఏమిటి? ప్రజలకు సమన్యాయం, సమాన అవకాశాలు అందుతున్నాయా? ప్రజల సంక్షేమం కోసం, దేశాభివృద్ధి కోసం పాలకులు పాటుపడుతున్నారా? సామాన్య ప్రజలకు విద్యావైద్యం అందుతుందా? రచించుకున్న ఉత్తమ ఉద్గ్రంథం ఆధారంగా దాని ప్రవేశికలో చెప్పినట్లు భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుట, వ్యక్తి గౌరవాన్ని, సౌభాతృత్వాన్ని పెంపొందిచడానికి ఎంపిక చేసే శాసనంగా చెప్పడం జరిగింది. దీని ప్రకారమే పరిపాలన జరగడం లేదనే అభిప్రాయం బలంగా వ్యక్తంఅవుతుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పరిపాలించేది అని అబ్రహం లింకన్ అన్నారు. ప్రజాస్వామ్య ప్రయోజనం సామాన్య ప్రజల సంక్షేమమేనని స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం లేని ప్రజాస్వామ్యం నేతి బీరకాయ చందమేనని, ప్రజాస్వామ్యానికి ప్రాతిపదిక వ్యక్తులేనని వారు సమానంగా, హాయిగా జీవించడానికి కొన్ని హక్కులుండాలని, ఆ హక్కులకు రాజ్యాంగం భద్రత కల్పించాలని, రాజ్యాంగానికి లోబడి అందరూ నడుచుకోవాలని ప్రభుత్వాలు ఈ హక్కులను బాధ్యతలతో అమలుచేయాలని, అప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని అంబేద్కర్ అన్నారు. కానీ అటువంటి పరిస్థితులు కనుచూపుమేరలో కనిపించడం లేదనే విమర్శలున్నాయి. నేటి పరిస్థితులను చూస్తే ప్రభుత్వాల విధానాలు, పాలకుల మాటలు, జరుగుతున్న ఎన్నికలు, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పనిచేస్తున్నతీరు, సామాజిక న్యాయం, బలమైన ప్రతిపక్షం లేకుండా ప్రశ్నిస్తే సహించలేకపోవడం, ఆకలికేకలు మహిళల ఆర్తనాదాలు, ధరల పెరుగుదల, ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిరాశానిస్పృహలతో యువత మద్యం, మాదకద్రవ్యాల మత్తులో జోగతుండటం, ఎన్నికల సిత్రాలు, ప్రభుత్వాలను కూల్చడం, ఎమ్మెల్యేల కొనుగోలు, పార్టీ ఫిరాయింపులు దేశాన్నిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాజ్యాంగ నిపుణులు మేధావులు ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ఆశ్చపర్యపడుతున్నారు. మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో తాజాగా జరిగిన ఉపఎన్నికతీరును చేస్తే అదే భావన కలుగుతుంది. ధనం, మద్యం, ఏరులైపారుతున్నాయి. ప్రభుత్వ తాయిలాలు, రాయితీలు, పథకాలు యుద్ధప్రాతిపదికన అమలవుతున్నాయి. ఒకరికంటే ఒకరిది పైచేయిగా ప్రజలను ఆకర్షించడం, మభ్యపెట్టడం జరిగిందనేది ప్రధాన ఆరోపణలుగా కావచ్చాయి. గెలుపే పరమావధిగా నియమాలను విలువలను అన్నింటినీ పక్కనపెట్టి ప్రభుత్వ యంత్రాంగాలు అన్ని సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఊరికో ఎమ్మెల్యే, మండలానికో మంత్రిఅందరూ ఆ ప్రాంతంలోనే ఉండి ప్రచారం జోరుగా సాగించారు. చోటా, మోటా నాయకులయితే నెలల తరబడి అక్కడే ఉండి తమ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారు. అది గెలవకపోతే ప్రభుత్వం కూలిపోతుందేమోనని, దేశ భద్రతకు నష్టం వాటిల్లుతున్నట్లు పాలకుల ఆరాటం, దేశంలో రాష్ట్రంలో ఏ సమస్య లేనట్లు మొత్తం యంత్రాంగం అంతా అక్కడే ఉండి పనిచేయడం గతంలో ఎప్పుడు లేదు. ఈ మధ్యకాలంలో ఈ విపరీత ధోరణి ఎక్కువైంది. ఇంతగా ఉప ఎన్నికకు ప్రాధాన్యత ఉండకపోయేది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులు తమ స్వప్రయోజనాల కోసం, పార్టీ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టి వ్యాఖ్యలతో ఛాలెంజ్‌కాసి తమ పంతం నెరవేర్చుకోవడానికి కావాలని రాజీనామాలు చేసి ఉపఎన్నిక తెప్పించి ప్రజాధనాన్ని, విలువైన కాలాన్ని వృధాచేయడం ఏమిటి? అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరి ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేసి పోటీ చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. అదే వ్యక్తి కండువా మార్చి పోటీ చేసి గెలిచినంత మాత్రాన అక్కడి ప్రజలకు ఏమి లాభం ఉండదు. కానీ ఈ ఉప ఎన్నికలో ఓట్లు పొందాలనుకున్న అధికార పార్టీ ఆ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రకటించి గతంలో మరిచిపోయిన, పక్కన పెట్టిన పనులను ఆఘమేఘాల మీద పూర్తి చేయడం, అక్కడున్న ఉద్యోగులకు సకాలంలో వేతనాలు పెండింగ్ బిల్లులు అన్నిచెల్లించడం జరిగింది. దీంతో మిగతా నియోజకవర్గాల్లో కూడా ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెరిగింది. మీరు కూడా రాజీనామా చేస్తే అభివృద్ధిపనులు జరుగుతాయనడం విస్మయాన్ని కలిగిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని ప్రజలే రక్షించుకోవాలి. ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు ప్రజల చైతన్యవంతులై ప్రశ్నించాలి. ప్రశ్నించాలంటే ఓటుకు నోట్లకు మద్యానికి తాయిలాలకు లొంగవద్దు. నిష్పక్షపాతంగా ప్రజలకు అందుబాటులో ఉన్నవారిని ప్రజల గురించి ఆలోచించే వారిని ఆ పార్టీలకు చెందిన వారిని మాత్రమే ఎన్నుకోవాలి. స్వార్థపరశక్తుల ను ఓడించే విధంగా ప్రజల తీర్పుఉండాలి. ప్రజాస్వామ్యం మను గడలో ఉండాలంటే వర్గం, కులం, మతాధిపత్యం, నియంతృత్వం ఉండవద్దు. న్యాయం పరిపాలన సమంగా ఉండాలి. బల మైన ప్రతిపక్షం ఉండాలి. పరిపాలనలో ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలి అని అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునే బాధ్యత ప్రజలది. ప్రజాచైతన్యంతోనే సాధ్యం. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# 30.88లక్షల కోట్లకు పెరిగిన నగదు చెలామణి



## కొవిడ్‌కాలం కంటే 71.84% వృద్ధి: ఆర్‌బిఐ వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 6:** పెద్దనోట్ల రద్దు తర్వాత క్రమేపీ ప్రజల్లో కరెన్సీ నోట్ల చెలామణి కూడా పెరిగింది. ప్రజలవద్ద ఉన్న చెలామణిలోని కరెన్సీ ప్రస్తుతం 30.88 లక్షలకోట్లుగా ఉందని రిజర్వ్‌బ్యాంకు ప్రకటించింది. పెద్దనోట్ల రద్దుజరిగిన ఆరేళ్ల తర్వాత ప్రజల్లో నగదు వినియోగం చెలామణిపెరిగిందని ఈ వృద్ధి స్పష్టం చేస్తోంది. ఈనెల నాల్గవ తేదీతో ముగిసిన పక్షంలో ప్రజ ల వద్ద ఉన్న నగదు 71.84శాతం పెరిగి 30.88 లక్షల కోట్లకు చేరిందని ఆర్‌బిఐ అధ్యయనంలో తేలింది. 2016 నవంబరు ఎనిమిదవ తేదీ ప్రధాని నరేంద్రమోడీ నగదు చెలామణిలోని 500, 1000రూపాయల నోట్లను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. అవినీతిపై ఉక్కుపాదం మోపి నల్లధనం చెలామణిని అరికట్టి ప్రజలవద్ద ఉన్న నల్లధనాన్ని చెలామణిలోకి తెచ్చేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లోప్రకటించారు. అప్పట్లో ఈచర్యను అనేక మంది నిపుణులు కూడా విమర్శించారు. ప్రణాళికాలోపం ఎక్కువ కనిపించిందని, దీన్నిబట్టిచూస్తే ప్రపంచదేశాల్లో భారత్ చులకన అవుతుందని, తక్కువ నగదు ఉన్న ఆర్థికవ్యవస్థగా భారత్‌కు ముద్రపడుతుందని కూడా హెచ్చరించారు. పక్షంరోజులకోసారి సేకరించే గణాంకాలప్రకారంచూస్తే ఆర్‌బిఐ గత శుక్రవారం విడుదలచేసిన వివరాల్లో నగదు చెలామణి పెరిగింది. 2016 నవంబరు నాల్గవతేదీకి ప్రజల్లో చెలామణి ఉన్న నగదు 17.7 లక్షలకోట్లుగా ఉంది. అప్పటితోపోలిస్తే నగదు విస్తృతంగాపెరిగిందని తెలుస్తోంది. ప్రజలవద్ద ఉన్న నగదు అంటే కరెన్సీనోట్లు, నాణేల వినియోగమే లెక్కల్లోకి తీసుకుంటారు. వాణిజ్య లావాదేవీలు, వస్తువులు, సేవల కొనుగోలుకు వెచ్చించే నగదును ప్రామాణికంగా తీసుకుంటారు. ఈ మొత్తం బ్యాంకుల వద్ద ఉన్న సొమ్మును తీసేసి అనంతరం చెలామణిలో ఉన్న నగదును లెక్కిస్తారు. కొవిడ్‌పుణ్యమా అని డిజిటల్ లావాదేవీలకు ఎక్కువప్రాధాన్యం లభించింది. డిజిటల్ లావాదేవీల్లో భారీ వృద్ధిని నమోదుచేసింది. కొవిడ్‌కాలంలో నగదు కొరతను డిజిటల్ లావాదేవీలు కొంత తీర్చినట్లు తేలింది.స్థూల దేశీయోత్పత్తి(జిడిపి)కి డిజిటల్ చెల్లింపుల నిష్పత్తి గణనీయంగా తగ్గినప్పటికీ కొవిడ్‌కాలంలో డిజిటల్ లావాదేవీలు ఎంతో మేలు చేసినట్లు ఆర్‌బిఐ కూడా అంగీకరించింది.అయితే ఎస్‌బిఐ ఆర్థికవేత్తలు మాత్రం దీపావళి వారంలో నగదు చెలామణి 7600 కోట్లు తగ్గిందని రెండుదశాబ్దాల కాలంలో మొట్టమొదటిసారి ఈ వారంలో తగ్గిందని వెల్లడించారు. అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న కారణంగా 2009 పండుగ రోజుల్లోనే నగదు చెలామణి భారీగా తగ్గింది. తిరిగిమళ్లీ ఈ తగ్గుదల ఆస్థాయిలో గతవారం లోనే నమోదయిందని ఎస్‌బిఐ ఆర్థికవేత్తలు విశ్లేషించారు.

## ప్రపంచదేశాల్లో 63.76 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 66.05 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. చిన్నదేశాల్లో ఈ పెరుగుదల మరింతతీవ్రంగా వ్యక్తం అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఆదివారం నాటికి 63.76 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 66.05 లక్షలమంది చనిపోయారు. మరో 35,987 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.46 లక్షలమంది చనిపోయారు.మరో 7700 మందిపరిస్థితి విషమంగా ఉంది.రికవరీలు 22.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో46.34లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.81 కోట్లమంది దీనిపైగా కరోనా సోకి 15.55 లక్షలమంది చనిపోయారు. మరో 7809 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 15.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.35 కోట్లమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 14.90 లక్షలం దిచనిపోయారు. మరో9384 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.78 కోట్లకుపైగా ఉంటే మరో 53.64లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకు పైగా కరోనా బాధితు లుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,101మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,685 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,934 మందిపరిస్థితి ఆందోళ నగా ఉంది. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,14,818మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటేవారిలో 21,707 మందిచనిపోయారు. రిక వరీలు1.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,46,233మంది పరిస్థితి విష మించిందని ఆయాదేశాల వైద్యశాఖల అధికారులు చెపుతున్నారు.

## బిజెపి రెబల్ అభ్యర్థిపై మోడీ బ్లాక్‌మెయిల్

### ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు: అభిషేక్ సింఘ్వీ



**న్యూఢిల్లీ, నవంబరు 6:** హిమాచల్‌ప్రదేశ్ ఈ నెల 12న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాల్సిందిగా బిజెపి తిరుగుబాటు అభ్యర్థిపై ఒత్తిడి తెస్తున్నా రంటూ బిజెపిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయ నున్నది. ఈ మేరకు సదరు తిరుగుబాటు అభ్యర్థిని పోటీ నుంచి తప్పుకోవాలని ప్రధాని మోడీ ఒత్తిడి చేస్తున్నట్లు ఓ క్లిప్పింగ్‌ను కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించనున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించారు. బిజెపి తిరుగుబాటు అభ్యర్థిని పోటీ నుంచి తప్పుకోవాలంటూ ప్రధాని మోడీ ఒత్తిడి చేస్తున్నట్లుగా ఉన్న ఓ విడియో సామాజిక మాధ్యమాల్లో వెరల్ అయ్యింది. తిరుగుబాటు అభ్యర్థి కృపాల్ పర్మార్‌తో మోడీ మాట్లాడుతున్నట్లు ఆ విడియోలో స్పష్టంగా విన పడుతున్నదని ఎంపి అభిషేక్ సింఘ్వీ పేర్కొన్నారు. కంగ్రా జిల్లాలోని ఫతేపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పర్మార్ స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగారు. అయితే ఆయనను పోటీ నుంచి తప్పుకోవాల్సిందిగా ప్రధాని మోడీ ఏమోషనల్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు అభిషేక్ సింఘ్వీ ఆరోపించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగకుండా ప్రధాని తన అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ఆయన మీడియాతో అన్నారు. దీన్ని ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడమేనని స్పష్టమవుతుందని ఆయన అన్నారు. ఈ విషయమై తమ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి తప్పకుండా ఫిర్యాదు చేస్తుందని సింఘ్వీ అన్నారు. బిజెపి పాల్పడుతున్న ఇటువంటి చర్యలను గమనిస్తే ఆ పార్టీకి ఎన్నికల్లో పరాజయం తప్పదని తేటతెల్లమవుతున్నదని, అలాగే ఆ పార్టీలో అభద్రతా భావం, భయం పొడసూ పుతున్నదని ఆయన అన్నారు. ఇటువంటి చౌకబారు చర్యలు గమనిస్తే రాష్ట్రం లో బిజెపి ప్రభుత్వం తమ ప్రాధామ్యాలను వక్రీకరిస్తున్నట్లు తెలిసిపోతున్నదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పాలనను పక్కనబెట్టి ఎన్నికల్లో ఎలా గెలవాలో అన్నదానిపై ప్రభుత్వం, పార్టీ ప్రముఖులు దృష్టి పెట్టారని ఆయన అన్నారు. ప్రధాని ఎం తసేపు మతసంబంధమైన యాత్రలు చేయడానికే పరిమిత మవుతున్నారు తప్పితే రోజురోజుకు దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడం లేదని కేంద్రప్రభుత్వంపై సింఘ్వీ విరుచుకుపడ్డారు.

# ఉమ్మడి పౌరస్మృతి అమలు

### 33శాతం మహిళలకు రిజర్వేషన్లు

### విద్యార్థినులకు స్కూటర్లు

### హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపి మేనిఫెస్టో



**సిమ్లా, నవంబరు 6:** రాష్ట్రంలో బిజెపి ఖచ్చితంగామళ్లీ అధికారంలోకి వస్తుందని, ఈసారి అధికారంలోకి రాగానే బిజెపి ఉమ్మడిపౌరస్మృతిని అమలుచేస్తుందని, అలాగే 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కూడా అమలుచేస్తామని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. ఆదివారం హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా ఆయన బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసారు. ఎన్నికలపోలింగ్‌కు వారంరోజులుమాత్రమే ఉన్న తరుణంలో ఆయన సొంతరాష్ట్రంలో నడ్డా వివిధ హామీలు కుమ్మ రించారు. ఎనిమిది లక్షలమందికిఉద్యోగాలు ఇస్తామని, బాలికా విద్యార్థు లకు స్కూటర్లు, ఉన్నత విద్యకు వారికి మరింతప్రోత్సాహంతోపాటు మరో ఐదు మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. బిజెపి సంకల్ప్ పత్రను విడుదలచేసిన నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో యుసిసి అమలు తప్పదని అన్నారు. అదేసమయంలో వక్ఫ్ ఆస్తులపై సర్వేచేయిస్తామని వాటి దుర్వినియోగానికి చెక్‌పెడతామని అన్నారు. మహిళా ఓటర్లను పరిగణనలోనికి తీసుకున్న నడ్డా మహిళలకోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదలచేసారు. 33 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కల్పిస్తామన్నారు. ఆరునుంచి 12వ తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడుదలచేసిన మేనిఫెస్టోలో పారదర్శకత లేదని, ఎలాంటి ప్రయోజనాలు ఉండవని ఎద్దేవాచేసారు. ప్రజలనుంచి సలహాలు తీసుకునేందుకు మేనిఫెస్టో రూపకల్పనకు ప్రత్యేక కమిటీనే ఏర్పాటుచేసామని, బిజెపి హిమాచల్ ప్రదేశ్‌లో ఎదుర్కొంటున్న ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పాటుచేసే సంస్కృతికి చెక్‌పెట్టి ఈసారికూడా తామే అధికారంలోకి వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 68మంది సభ్యులున్న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఈనెల 12వ తేదీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

# భవబంధాలు త్యజించి దీదీమాగా ఉమాభారతి



**భోపాల్,నవంబరు 6:** సన్యాసినిగా మారి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగామధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి అన్ని కుటుంబ, వ్యక్తిగత బంధాలను త్యజిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 17వ తేదీనాటికి ఆమె సన్యాసినిగా మారి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేంద్ర మాజీ మంత్రికూడా అయిన ఉమా భారతి బిజెపి రామమందిర నిర్మాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. రెండురోజులక్రితంనుంచే ఆమె తన ట్విట్టర్ ఖాతాలో 17 ట్వీట్లుచేసారు. 30ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగానే ఆమె ట్వీట్లు చేసి నట్లు స్పష్టం అయింది. అయితే రాజకీయాలనుంచి వైదొలుగుతున్నట్లు ఎక్కడా స్పష్టంచేయలేదు. బిజెపి సిద్ధాంతాలనుంచి వైదొలగడంలేదని, దేశానికి సేవలు అందించేందుకు ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటానన్నారు. బిజెపి సర్కిళ్లలో దీదీగా పిలుచుకునే ఉమాభారతి ఫైర్‌బ్రాండ్‌రాజకీయ నేతగాపేరుపొందారు. 2022 నవంబరు 17వ తేదీనాటికి ఆమె సన్యా సినిగా మారి 30 ఏళ్లుపూర్తి చేసుకుంటున్నారు. 1992లో తాను ఇదేరోజు అమర్‌కంటక్ స్వీకరించినట్లు ఆమె తెల్లడించారు. జైన్ సాధువు విద్యా సాగర్ మహారాజ్ తనను ఈనెల 17వ తేదీనుంచి దీదీమాగా మారాలని ప్రపంచానికి మీ అవసరం ఉందని చెప్పారని, ఆయన ఆకాంక్షలమేరకే ఈ నెల 17వ తేదీనుంచి తాను అన్ని భవబంధాలను త్యజి స్తున్నట్లు తెలిపారు. అన్నిబంధాలు త్యజిస్తున్నానని, తన సోదరుని కుటుంబం, ఆమె మేన ల్లుడు రాహుల్‌సింగ్ లోధి తదితరులు ఉన్నారు. లోధి ఖర్గపూర్ స్థానం నుంచి బిజెపి ఎమ్మెల్యేగా గెలిచి కొనసాగు తున్నారు. 63 ఏళ్ల నాయ కురాలు 2003 ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసారు.పదేళ్లకాంగ్రెస్ పాలననుంచి పగ్గాలుచేపట్టడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆరోగ్యకారణాలను ఆమె చూపించారు. మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధంపై ఆమె ఉద్యమం నడిపారు. కొనిసార్లు ఆమె అధికారంలో ఉన్న బిజెపికి సైతం కంటగింపుగా మారారు. మద్యనిషేధం, మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఆమె పోరాటమే నడిపారు. ఉమాభారతి ట్వీట్లపై కాంగ్రెస్‌ప్రతినిధి నరేంద్ర సలూజా మాట్లాడుతూ ఈనెల 7వ తేదీనుంచి జనవరి 14వ తేదీవరకూ ఆమె ప్రకటించిన రాష్ట్రపర్యటన ఏమయిందని గుర్తుచేసారు. మద్యనిషేధంపై పోరాడేందుకు ఆమె షామియానాల్లో ఉండాల్సిందేనన్నారు. మీకొత్త షెడ్యూలు ఎందుకు అంతరాయం కలిగించారని, మీరు మద్యనిషేధంపై యుటర్న్ తీసుకున్నారా లేదా ప్రభుత్వంతో రాజీపడిపోయారా అని ప్రశ్నిస్తూ ట్వీట్లుచేసారు.

# 'గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దా'



### ఎన్నికల ప్రచారంలో మోడీ సరికొత్త నినాదం

**వల్సాద్ (గుజరాత్), నవంబరు 6:** అసెంబ్లీఎన్నికలకు సిద్ధం అవుతున్న గుజరాత్‌లో ఆదివారం పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ సరికొత్త నినాదం ఎంచుకున్నారు. ' గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దాను' అని వల్సాద్‌లో జరిగిన ర్యాలీలో ఆయన నినదించారు. గుజరాత్ నిరంతర అభివృద్ధికి తాను కృషిచేస్తున్నానని, ప్రతి గుజరాతీ ఆత్మవిశ్వాసంతో ఉన్నారని గుజరాత్ అభివృద్ధి వారి మనస్సుల్లోప్రతిధ్వనిస్తోందని అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలతేదీలనుక్రటించిన తర్వాత తొలిసారి స్వరాష్ట్రంలో పర్యటించిన మోడీ తన ప్రసంగంలో విపక్షాలపై విమర్శలు సంధించారు. విద్వేష వ్యాప్తిద్వారా గుజరాత్‌ప్రతిష్టను దెబ్బతీసి అవమానించేందుకు ప్రయత్నిస్తున్న విభజన శక్తులను రాష్ట్రంనుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో గత ఎన్నికల ఫలితాలనే ఆశక్తులుచవిచూస్తాయని జోస్యంచెప్పారు. ఢిల్లీలో ఉండి తాను సేకరించిన సమాచారం ప్రకారం ఈసారి గుజరాత్‌ఎన్నికల్లో బిజెపి రికార్డుస్థాయి మార్జిన్‌లో విజయం సాధిస్తుందని, బిజెపి గతంలో సాధించిన రికార్డులను బద్దలుకొట్టి సరికొత్త విక్టరీ మార్జిన్‌కోసం తానిక్కడికి వచ్చానని మోడీ అన్నారు. ప్రచారానికి సాధ్యమైనంత సమయం వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నానని కూడా పార్టీకిచెప్పఇనట్లు ప్రధాని వివరించారు. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో రెండు విడతలుగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపోలింగ్ జరగనుంది. డిసెంబరు ఎనిమిదవ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 2017 ఎన్నికల్లో మొత్తం 182 స్థానాలకుగాను బిజెపి 99 స్థానాలు సాధిస్తే కాంగ్రెస్ 77 స్థానాలు గెలిచింది. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ రంగంలోకి దిగడంతో రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యనే త్రిముఖపోటీ ఉంటుందని రాజకీయ పండితులు అంచనాలు వేస్తున్నారు. అందుకే మోడీ ఈసారి గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దాను అన్న నినాదంతో ఎన్నికల్లో ప్రచారాన్ని ముమ్మరంచేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఓటిఎస్ పథకంలో బకాయిల చెల్లింపునకు గడువు

## కోరే హక్కు రుణగ్రహీతకు లేదు: సుప్రీంకోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ:** బకాయిల చెల్లింపులకు ఏకకాల పరిష్కారం(ఓటిఎస్) పథకాన్ని అంగీకరించిన తర్వాత రుణగ్రహీత.. అందుకు గడువు పెంచాలని కోరే హక్కులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బకాయిలు తీర్చేందుకు ఓ కంపెనీకి ఆరు వారాల గడువు ఇస్తూ పంజాబ్,హర్యానా హైకోర్టు ఈ ఏడాది మార్చిలో వెల్లడించిన తీర్పును జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారి ధర్మాసనం కొట్టివేసింది. ఎస్‌బిఐ మంజూరు చేసిన ఓటిఎస్ పథకం కింద ఓ కంపెనీ వడ్డీలతోసహా బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లించాల్సి ఉండగా మరింత సమయం కావాలంటూ హైకోర్టును ఆ కంపెనీ ఆశ్ర యించింది. అందుకు హైకోర్టు సానుకూల తీర్పు ఇవ్వగా ఆ తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. గడువును పెంచడమంటే ఆ ఒప్పందాన్ని తిరగరాయడమేనని ఈ సందర్భంగా సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇం డియన్ కాంట్రాక్ట్ యాక్ట్‌లోని సెక్షన్ 62 ప్రకారం ఇరుపక్షాల పరస్పర అం గీకారం ద్వారా మాత్రమే ఒప్పందాన్ని మార్చుకునేందుకు వీలుంటుందని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

## ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల ప్రవేశాల్లో ఆర్థికంగా వెనకబడినవర్గాల(ఇడబ్ల్యూఎస్) వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ నెల 7న(సోమవారం) సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించనున్నది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యుయు లలిత్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. దాదాపు వారంపాటు వరుసగా సుదీర్ఘ వాదనలను ధర్మాసనం ఆలకించింది. తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు సెప్టెంబర్ 27న ధర్మాసనం పేర్కొంది. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధం చేనయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 103వ సవరణను తీసుకొచ్చింది. ఆర్థికప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజ్యాంగం అనుమతించదని పిటిషన్‌దారుల తరఫు న్యాయవాదులు వాదించారు. గతంలో పివి నర్సింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించగా.. సుప్రీంకోర్టు కొట్టి వేసిన విషయం గమనార్హం. మండల్ కేసుగా,ఇందిరాసహానీ కేసుగా అది ప్రసిద్ధి చెందింది. 1992లో వెల్లడైన ఆ తీర్పులో మండల్ కమిషన్ సిఫారసుల మేరకు ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగంలో అనుమతి లేదని ఆ తీర్పులో స్పష్టం చేసింది.

# ఆమెకు 82, అతడికి 28..

### హమ్‌హై దుల్హాదుల్హన్ అంటూ పెళ్లి

### పాకిస్థానీ యువకుడిని పెళ్లాడిన పోలెండ్ మహిళ



**ఇస్లామాబాద్, నవంబరు 6:** ప్రేమకు హద్దుల్లేవు, వయోబేధంలేదన్న సంబంధాలు ఎన్నో రుజువయ్యాయి. ఇపుడు తాజాగా 82 ఏళ్ల పోలెండ్ మహిళ 28 ఏళ్ల పాకిస్థాన్ యువకుడిని ప్రేమించింది. ఆతని కోసం ఏకంగా దేశాలు దాటి వచ్చి మరీ పెళ్లిచేసుకుంది. పైగా కుటుంబాల అంగీకారంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. 83 ఏళ్ల బ్రోమా అనే మహిళ ఆటోమెకానిక్ అయిన హాఫీజ్ మహ్మద్ నదీమ్‌ను ప్రేమించింది. ఆతనిని వివాహం చేసుకోడానికి పోలండ్‌నుంచి పాకిస్థాన్‌కు చేరుకుంది. ఎందుకంటే హాఫీజ్ మహ్మద్‌నదీమ్ పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తి. ఆరేళ్లక్రితం ఇద్దరికీ ఫేస్‌బుక్‌లో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పైగా వీరిద్దరిపెళ్లి ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరిగింది. బ్రోమా ఎరుపు సంప్రదాయ దుస్తులుధరించి చేతికి గోరింటాకు పెట్టుకుని పెళ్లికూతురుగా ముస్తాబయింది. ఇస్లామిక్ ఆచారాలప్రకారం అమ్మాయికి ఖచ్చితంగా చెల్లించాల్సిన హెక్‌మెహర్‌ను చెల్లించాడు. భిన్నసంస్కృతులు వ్యత్యాసం ఉన్నప్పటికీ ఇద్దరూ ఒక్కటయ్యారు. ఈ డిఫరెంట్ లవ్‌స్టోరీ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. గతనెలలో కూడా ఫిలిప్పీన్స్‌లో 78ఏళ్ల రైతు మంగాకోప్ హాలీమా అబ్దుల్లా అనే అమ్మాయిని చూసి మనసు పారేసుకున్నాడు. 15 ఏళ్ల వయసులో ఓ విందు కార్యక్రమంలో ఏర్పడిన పరిచయం కాస్తా వారి పెళ్లికి దారితీసింది. ఇద్దరూ ఇస్లామిక్ పద్ధతిలో వివాహం చేసుకున్నారు. ఇద్దరిపెళ్లి ఇంట్లో పెద్దలు కూడా అంగీకరించారు.

# తల్లిపాలను దానం చేసిన మాతృమూర్తి



### లిమ్కాబుక్ రికార్డుల్లోకి ఎక్కిన 29యేళ్ల మహిళ

**చెన్నై, నవంబరు 6:** తమిళనాడులో అత్యంత విశేష సేవలందించిన ఓ మాతృమూర్తి ఇపుడు లిమ్కాబుక్ రికార్డుల్లోకి చేరారు. తమిళనాడులోని కోయంబత్తూ రుకు చెందిన 29 యేళ్ల సింధుమోనిక గత ఏడాది జులైనుంచి ఈ ఏడాది ఏప్రిల్ మాసాలమధ్య 42వేల మిల్లీలీటర్లు అంటే 42 లీటర్ల తల్లిపాలను దానం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ నవజాత శిశు ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌కు ఈ పాలను అంద చేసారు. దీనితో మోనికపేరు ఆసియాన్ ఇండియన్‌బుక్‌ఆఫ్ రికార్డ్సులోకి ఎక్కింది. తన భర్త ప్రోత్సాహం వల్లనే ఇది సాధ్యమయిందని ఆయన మద్దతు గా నిలిచారని ఆమెతెలిపారు. మోనిక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ కాగా ఆమెభర్త మహేశ్వరన్ కోయంబత్తూరులోని ఒక ఇంజనీరింగ్‌కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరికి వెన్‌బా అనే 18 నెలల చిన్నారి ఉంది. తన బిడ్డకు పాలను ఇచ్చిన తర్వాత అమృతం అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన రూప సెల్వనాయకి సూచనల మేరకు తల్లిపాలను సేకరించి భద్రపరిచానని, ఎన్జీవో ప్రతివారం ఆ పాలను సేకరించి కోయంబత్తూరులోని బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకుకు అప్పగించిందని మోనిక తెలిపింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనారోగ్యం, తల్లిపాలులేని నవజాత శిశువులకు ఫీడింగ్ ఇవ్వడంకోసం రెండేళ్ల కిందట చొరవ తీసుకని ప్రారంభించానని, ఇపుడు మా దగ్గర దాదాపు 50 మంది మహిళలు నమోదుచేసుకున్నారని ,వారిలో 30 మందికిపైగా తల్లిపాలను దానంచేస్తున్నట్లు సెల్వనాయకి తెలిపారు.దేశవ్యాప్తంగా 70 బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకులు ఉండగా వాటిలో ఒక్క తమిళనాడులోనే 45 కేంద్రాలున్నాయి. మొత్తం 35ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఈ కేంద్రాలున్నాయి. మిగతా పది తాలూకా ఆసుపత్రుల్లో నెలకొల్పామని రాష్ట్ర శిశుఆరోగ్యనోడల్ అధికారి డా.శ్రీనివాసన్ అన్నారు. 2016 మార్చిలో తొలి మదర్‌మిల్క్ బ్యాంకును మదురై ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1127, మృతులు 9

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,60,579

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1127 కేసులు నమోదయ్యాయి. 9మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,46,60,579కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,41,15, 240మంది కోలుకోగా 14,839మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,500కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,173కి చేరగా,79,83,140మంది వరకు కోలుకు న్నారు.1,48,394మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,069కి చేరింది. అందులో 67,48,870మంది కోలుకున్నారు.71,415మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,518కి చేరింది.అందులో 40,27,377మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,92,696కి చేరింది. అందులో 35,53, 509మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# విక్టోరియా సరస్సులో కూలిన టాంజానియా విమానం



**బుకోబా(టాంజానియా), నవంబరు 6:** టాంజానియాకు చెందిన ప్రయాణీకుల విమానం బుకోబా సరస్సులో ల్యాండ్‌కావడానికి ప్రయత్నించి విఫలం అయి విక్టోరియా సరస్సులో కూలిపోయింది. ప్రెసిషన్ ఎయిర్ విమానంలో 43 మంది ప్రయాణిస్తున్నారని, వారిలో 26 మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ప్రమాదంలో గల్లంతయినవారిలో పలువురు మృతిచెంది ఉంటారని చెపుతున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న రక్షణ సిబ్బంది, స్థానిక మత్స్యకారులు సరస్సులో గల్లంతయిన ప్రయాణీకులకోసం గాలిస్తున్నారు. నీటిపైన ఉన్న విమానం దాదాపు పూర్తిగా మునిగిపోయింది. రెస్క్యూవర్కర్లు, ఫిషింగ్‌బోట్‌లతో చుట్టుముట్టారు. ఆఫ్రికాలోని అతిపెద్ద సరస్సు అయిన విక్టోరియా సరస్సునుంచి ఎటిఆర్ 42:500 విమానాన్ని బయటకు తీయడానికి అత్యవసర కార్మికులు తాళ్లను ఉపయోగిస్తున్నారు. ల్యాండింగ్ గేర్ చిక్కుకుపోయిందోలేదో చూడాలనుకుంటున్నామని, తద్వారా నీటినుంచి బయటకు నెట్టడానికి మరింత సాంకేతికసాయం అవసరం కావచ్చని ప్రాంతీయ ఉన్నతాధికారి అల్బర్ట్ చలమిలా చెప్పారు. బుకోబా విమానాశ్రయం రన్‌వే ఒకచివర తీరానికి పక్కనే ఉండటం గమనార్హం. అధ్యక్షుడు సమియా సులుహువాసన్ బాధితులకు సంతాపం ప్రకటించారు. సహాయకార్యక్రమాలు జరుగుతున్నందున ప్రశాంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. టాంజానియాలోని అతిపెద్దనగరం దార్ ఎస్ సలామ్‌నుంచి ఈ విమానం బుకోబా పట్టణం వస్తోంది. బుకోబా ఎయిర్‌పోర్టులో ల్యాండయ్యే ప్రయత్నంలో ఎయిర్‌పోర్టును ఆనుకుని ఉన్న సరస్సులో కూలిపోయింది.

# ఉత్తరాఖండ్‌లో భూకంపం

### ఇళ్లనుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

**డెహ్రాడూన్, నవంబరు 6:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఆదివారం ఉదయం భూకంపం సంభవించింది. ఉత్తరాఖండ్‌తోపాటు ఉదయం 8.33 గంటలప్రాం తంలో దేశ రాజధానితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో రిక్టర్‌స్కేలుపై 4.5 అయాస్కంత తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రజలంతా తమతమ నివాసాల నుంచి బయటకు పరుగులుతీసారు. ఉత్తరకాశీలో ఆదివారం ఉదయం భూకంపం సంభవించిందని సీస్మోజీ కేంద్రం ప్రకటించింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌తోపాటు ఉత్తరకాశీ, బర్కోట్, తెహ్రీ, ముస్సోరిల్లో కూడా భూప్రకంపనలు వచ్చాయి. తెహ్రీకేంద్రంగా ఈ భూకంపంసంభవించింది. సీస్మోలజీ కేంద్రం వివరాలప్రకారం భూకంపం ఐదు కిలోమీటర్ల లోతు, 30.67 అక్షాంశాలు, 78.60 రేఖాంశాల తీవ్రతను కలిగి ఉంది. ఈ భూకం పం కారణంగా ఎలాంటి ప్రాణ,ఆస్థి నష్టంజరగలేదు.ఇండియన్ టెక్టానిక్‌ప్లేట్ నిరంతరం ఉత్తరంవైపు కదులుతుండటంతో హిమాలయాల్లో తరచూ భూకంపాలు వస్తుంటాయి.గతంలో 2015లో దీనికారణంగానే నేపాల్‌దేశంలో భారీభూకంపం సంభవించింది. దీంతో ఎనిమిదివేలమందికిపైగా మృతి చెందినసంగతి తెలిసిందే.

## రష్యాకు డ్రోన్ల సరఫరా నిజమే..!

### ఇరాన్ విదేశాంగమంత్రి హుస్సేన్ అమిర్



**టెహ్రాన్:** రష్యాకు డ్రోన్లు సరఫరా చేసింది వాస్తవమేనని ఇరాన్ తెలిపింది. ఇరాన్ విదేశాంగమంత్రి హుస్సేన్ అమిర్ అబ్దోల్లాహియాన్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య చేపట్టడానికి కొన్ని నెలల ముందే పరిమిత సంఖ్యలో డ్రోన్లు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. రష్యాకు ఆయుధాలు సరఫరా చేస్తున్నారన్న విమర్శలను గతంలో ఇరాన్ అధికారులు ఖండించారు. ఈ క్రమంలోనే ఇరాన్ మంత్రి మాటలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఇటీవల ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా పలు నగరాలపై రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఇంధన వసతులే లక్ష్యంగా ఆ దాడులు జరిగాయి. రష్యా సైన్యం ఇరాన్ డ్రోన్లను వినియోగిస్తున్నదని ఉక్రెయిన్‌తోపాటు పాశ్చాత్య దేశాలు ఆరోపించాయి. ఆ ఆరోపణల్లో నిజం లేదంటూ ఇరాన్ ఇప్పటిదాకా బుకాయించింది. ఐక్యరాజ్యసమితిలోనూ ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ ఆ ఆరోపణలు నిరాధారమైనవంటూ కొట్టిపారేశారు. ఇప్పుడు ఇరాన్ మంత్రే స్వయంగా అంగీకరించడంతో అంతర్జాతీయంగా ఆ దేశం విశ్వసనీయతను కోల్పోనుంది.



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంఎల్ఏకు తినిపిస్తున్న దృశ్యం

## సంకల్పం ఆయన బలం: ప్రజామద్దతే ఆయన ఆయుధం

### వైఎస్సార్సీ సంబరాలు, కేక్ కట్ చేసిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,నవంబరు 6 ప్రభాతవార్త:** సత్ సంకల్పమే ఆయన బలం,ప్రజా మద్దతే ఆయన ఆయుధం అదే యువ నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పయనమని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జననేత జగనన్న ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ ఎత్తున సంబరాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతు ప్రజల కష్టాలు తెలుసుకోవటానికి జగనన్న ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్ళు పూర్తి అయ్యిందన్నారు. ఆయన పాదయాత్ర చేస్తున్నపుడు అధికారంలో ఉన్న వారు ఎన్నో ప్రతిబంధకాలు కల్పించారన్నారు. కానీ తన సంకల్పనాన్ని విరమించుకోలేదని, ప్రజా మద్దతే అయుధంగా ముందుకు సాగారన్నారు. అయన మహా సంకల్పమే ఆయనకు విజయలక్ష్మీని అందించిందని దేవుని ఆశీస్సులు లభించాయని తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారన్నారు. విశాఖ విమానాశ్రయంలో కత్తి ఘటనలో తానే ప్రత్యక్ష సాక్షి వివరించారు. జగనన్నకు లభిస్తున్న ప్రజాదరణను అప్పటి ప్రతిపక్షం ఓర్చుకోలేక, ఆయనను ఎదుర్కొలేక, ప్రతిపక్షాలు అంతంచేయాలని చూసారని దేవుని దయ వల్లనాడు జగనన్నకు ఏం కాలేదన్నారు. ఏడు అధికారంలో ఉంటూ నిరుపేదలకు అండగా నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుంటే అబద్దపు ఆరోపణలతో కులాల మధ్య, మతాల మధ్య విద్వేషాలు కల్పిస్తున్నారని చూస్తున్నారని వివరించారు. నేడు ప్రజలు గమనిస్తున్నారని జగనన్న అభివృద్దిని అడ్డుకొనుటకు ప్రతిపక్షాలు చేస్తున్న హంగామాను 2024 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా ప్రజలకు బుద్ది చెబుతారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూ ధనరెడ్డి అన్నారు.

నిత్యం పేద ప్రజల సంక్షేమానికి ఆహర్నిశలు పాటు పడుతున్న జగనన్న సేవలను జనం మరువరన్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణ, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో జరిగిన 6వ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటెక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయభేరి మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు.

### 6వ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటెక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో

## జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయభేరి

### 39 పతకాలు కైవశం చేసుకున్న స్విమ్మర్లు

### 20 స్వర్ణ, 12 రజిత, 7 కాంస్య పతకాలు

**జగ్గయ్యపేట, నవంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ఆదివారం జరిగిన 6వ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటెక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు 11 మంది 39 పతకాలు సాధించి విజయభేరి మోగించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి ఆధ్వర్యంలో స్విమ్మర్లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మరోకమారు రికార్డు సృష్టించారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో కోచ్ లక్ష్మితోపాటు 10 మంది పురుషులు పి సందీప్, పి పాండురంగారావు, కె యలమందరావు, జి మోహన్‌బాబు, ఏ రమేష్‌బాబు, సిహెచ్ మోహన్‌రావు, వై రామారావు, టి వెంకటనరేంద్ర, టి తిరుపతిరావు, షేక్ సలీమ్, డి రామకేశవులు తలబడ్డారు. వీరంతా 20 స్వర్ణపతకాలు, 12 రజిత పతకాలు, 7 కాంశ్య పతకాలు సొంతంచేసుకున్నారు. పోటీలకు ఏ కళ్యాణ్ టీమ్ లీడర్‌గా వ్యవహరించారు. ఈసందర్భంగా కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, కె నరేష్ విజేతలను అభినందించారు. విజేతలు హర్యానా అంబాలలో జరిగే జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున ఇతర రాష్ట్రాలతో తలబడనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. విజేతలకు మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభినందనలు తెలియజేశారు.



రజక ఆత్మగౌరవ దీక్షలో మాట్లాడుతున్న విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

## ధర్నాచౌక్‌లో మూడు రోజుల రజకుల ఆత్మగౌరవ దీక్ష

**విజయవాడ, నవంబరు 6, ప్రభాతవార్త :** రజక మహిళలపై సామూహిక అత్యాచారాలు, మైనర్ బాలికల లైంగిక వేధింపులు చీమకుర్తిలో యువకుని హత్య, శ్రీకాకుళం జిల్లాలో 40 కుటుంబాల నగర బహిష్కరణ, గురజాలలో నివశిస్తున్న ఇంటికి దారి లేకుండా గోడ కట్టడం లాంటి సంఘటలకు వ్యతిరేకం గా రజకుల ఆత్మగౌరవానికై దర్నా చౌక్‌లో 6, 7, 8 తేదీల్లో దీక్ష నిర్వహిస్తున్నామని, రజకులను ఎస్సీలుగా గుర్తింపు ఇవ్వాలని కోరుతూ కన్వీనర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ దీక్షకు ముఖ్యఅతిధిగా హాజరైన సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ రజకులపై అసంఘటిత కార్యకలాపాలు దురదృష్టకరమని రజకుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు దేవినేని అవినాష్, సిపిఐ నగర అధ్యక్షులు కోటేశ్వరరావు, వృత్తిదారుల సంఘ అధ్యక్షుడు కె.రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరశింహారావు, నాయి బ్రాహ్మణ యువ సేన రాష్ట్రఅధ్యక్షులు ఇంటూరు బాబ్జినంద, కుమ్మరి యువసేన రాష్ట్ర అధ్యక్షులు లలిత్ ప్రజాపతి, తదితరులుసంఘీభావంతెలుపుతూదీక్షలో పాల్గొన్నారు

## నేటి నుండి మండలంలో ఉపాధి హామీ గ్రామసభలు

**ఎ కొండూరు, నవంబరు 6, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ ఆర్‌జిఎస్) 13,14 రౌండ్ సోషల్ ఆడిట్, సామాజిక తనిఖీ గ్రామసభలు ఈ నెల 7 నుండి 12వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు తెలిపారు. 7న వల్లంపట్ల, జీళ్లకుంట, 8న ఎ కొండూరు గొల్లమందల, చీమలపాడు, కంభంపాడు, రామచంద్రాపురం, 9న రేపూడి, 11న మారేపల్లి, రేపూడి తండా, కోడూరు గ్రామాల్ల 12న పోలిశెట్టిపాడు, గోపాలపురం, కృష్ణారా వుపాలెం, కుమ్మరికుంట్ల మాధవరం గ్రామాల్లో నిర్వహిస్తారు. పంచాయతీ సెక్రటరీలు ఎం.భాస్కరరావు, ఆర్.వెంకటేశ్వరరావు, జె.శోభన్‌బాబు, కెటిరాజు పాల్గొంటారని, ఈ నెల 15న పబ్లిక్ హియరింగ్ నిర్వహి స్తారని ఎంపిడివోఇన్‌చార్జ్ పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరుఎంపిడివో) ఆదివారం ప్రభాతువార్తకు తెలిపారు.

# ప్రధాని మోడీ సభ చరిత్రలో నిలవాలి

### ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి బహిరంగ సభ విశాఖలో ఎప్పటికీ ఓ చరిత్రగా నిలవాలని, ఈమేరకు అధికారులు ప్రజాప్రతినిధులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మంత్రి అమర్‌నాథ్‌తో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారన్నారు. ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. బహిరంగ సభ వద్ద తాగునీరు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద వైద్యబృందాలు, అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విశాఖ నగరానికి ప్రజలు వాహనాల్లో వస్తారని ఈ మేరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు చేరుకునే వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి మోదీ 11వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు విశాఖ చేరుకుంటారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయనకు సాదరంగా స్వాగతం పలుకుతారని తెలిపారు. ప్రధాని రాత్రికి నేవీ గెస్ట్ హౌస్‌లో బస చేసి 12వ తేదీ ఉదయం బహిరంగ సభకు హాజరవుతారని వివరించారు. ప్రధాన మంత్రి కార్యాలయం నిర్ణయించిన విధంగా ముందుగా 7 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారని వివరించారు. అనంతరం బహిరంగ సభలో ముందుగా ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని, అనంతరం ప్రధాని మాట్లాడతారన్నారు. ఈమేరకుఅధికారులంతా ఏర్పాట్లపై పూర్తిఅప్రమత్తతతో ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్లికార్జున, పోలీసు కమిషనర్ శ్రీకాంత్, జీవీఎంసీకమిషనర్ రాజాబాబు ఏర్పాట్లపై ఇతరఅంశాలను వివరించారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ సభ ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి తదితరులు

# భాషాభిమానులున్నంత వరకు తెలుగు భాష అజరామరం

### ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి, కార్టూనిస్టు సరసికి తాపీ ధర్మారావు పురస్కారం ప్రదానం

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** భాషాభిమానులున్నంత వరకు తెలుగు భాష అజరామరమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి వ్యాఖ్యానించారు. స్థానిక ఒక సభా ప్రాంగణంలో తాపీ ధర్మారావు తెలుగువేదిక ఆధ్వర్యంలో స్థానికంగా జరిగిన తాపీ ధర్మారావు పురస్కారం 2022 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పురస్కార గ్రహీత కార్టూనిస్ట్ సరసిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ధరా ్మరావు స్మారకోపన్యాసం చేస్తూ ప్రతి పురస్కారం ఆయా పురస్కార గ్రహీతల భాధ్యత సమాజం పట్ల రెట్టింపు అవుతుందన్నారు. తాపీ పట్టుకొని సమాజాన్ని కొత్తగా నిర్మించిన జర్నలిస్ట్,సినీ రచయిత,భాషావేత్త ధర్మారావు పేరిట ప్రతి ఏడు పురస్కారం ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. సరస్వతుల రామనరసింహం (సరసి)కి తాపీ ధర్మారావు పురస్కారాన్ని భాషాసేవకుడైన జస్టిస్ శేషసాయివంటి అందించడం అభినందనీయ మన్నారు. మాజీ ఉప సభాపతి డాక్టర్ మండలి బుద్ద ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎంఎల్ఏగా ఉన్న సమయంలో తెలుగు భాషకు ప్రాచీన హోదా విషయంలో అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సభకు అధ్యక్షత వహించిన అమ్మనుడి సంపాదకులు, తెలుగు భాషోద్యమ సమాఖ్య గౌరవాధ్యక్షులు సామల రమేష్‌బాబు మాట్లాడుతూ తెలుగు వ్యవహార భాషోద్యమ నిర్మాత గిడుగు రామ్మూర్తి పంతులు శిష్యులుగా తాపీ ధర్మారావు గిడుగు వారి బాటను అనుసరించి తెలుగు వ్యవహార భాషగా పత్రికల్లో ప్రవేశపెట్టిన ఆద్యులు తాపీ ధర్మారావు అని గుర్తు చేశారు. గతంలో పలువురు జర్నలిస్టలకు ఈ పురస్కారం అందించినట్లు రమేష్‌బాబు తెలిపారు. ఈ సభలో తెలుగు భాషోద్యమ సమాఖ్య జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ గారపాటి ఉమామహేశ్వరరావు, కార్టూనిస్ట్ బాచి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాషాభిమానులు కార్టూనిస్టులు తదితరులు పాల్గొన్నారు.



తాపీ ధర్మారావు స్మారకోపన్యాసం చేస్తున్న జస్టిస్ ఆకుల వెంకట సాయి

# కక్షసాధింపులకు పాల్పడుతున్న సిఎం జగన్

### టిడిపి అంగన్‌వాడీ విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, నవంబరు 6, ప్రభాతవార్త :** అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెదిరింపులతో పోలీసులను ఉపయోగించుకుంటూ కక్షసాధింపు చర్యలకు పాల్పడటంతోపాటు, రాష్ట్రాన్ని నేరచరితంగా మారుస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇక క్లోజ్ అయినట్లేనని, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజల్ని చైతన్యవంతుల్నిచేస్తున్న నేపథ్యంలో నిజాలను ప్రజలు తెలుసుకుంటున్నారని టిడిపి అంగన్‌వాడీ విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ఆదివారం ఆమె ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ఆయన అభిమాని శ్రీనివాస్ కోడికత్తితో దాడిచేస్తే 0.5 సెంటీమీటర్ల గాయమైతే చంద్రబాబు నిందితుడిపై హత్యాయత్నం నేరం కింద ఐపిసి సెక్షన్ 307 నమోదుచేయించి చర్యలు తీసుకున్నారన్నారు. చంద్రబాబుపై వైసిపి గూండాలు రాళ్ళదాడి చేస్తే దాడిలో చీఫ్ సెక్యూరిటీ అధికారి గాయపడి రక్తం కారితే నిందితులపై కేవలం 324సెక్షన్ కింద చిన్నకేసు నమోదు చేయటం జగన్‌రెడ్డి వక్రబుద్ధిని తేటతెల్లం చేస్తుందని విమర్శించారు. జీవితమంతా నేరాలు చేయటం, నేరాలు చేసిన వారిని కాపాడటం తన వైఖరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. సొంత బాబాయి వివేకానందరెడ్డిని అతి కిరాతకంగా గొడ్డళ్ళతో నరికి చంపిన దుర్మార్గులకు కొమ్ముకాస్తూ వారిని కాపాడుతున్న తీరు ఏవగింపు కలిగిస్తుందన్నారు. ఏపి పోలీసుల పరువు సుప్రీంకోర్టుసాక్షిగా మంటగలిసిందన్నారు. హత్యచేసిన వాళ్ళకు సహకరించి, సహ నేరస్తుడిగా వ్యవహరించిన సిఐ సస్పెండ్ అయితే ఏమాత్రం బిడియపడకుండా వారంలో తిరిగి పోస్టింగ్ ఇచ్చిన అతి హేయమైన చరిత్ర ఏపి పోలీసులకే దక్కుతుందని నిందించారు.

**హత్యా రాజకీయాలు ఎవరివో ప్రజలకు తెలియదా ?:** జగ్గయ్యపేట నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు నడిపేది ఎవరో ప్రజలకు తెలియదనుకున్నారా అంటూ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఆదివారం అధికార వైసిపి నాయకులపై పలు ఆరోపణలు చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, సామినేని మనోహర్, ఇర్రి నరసింహారావు, గుంజా నరసయ్య, పార్టీ నాయకులు కర్ల జోజి మాట్లాడుతూ నియోజకవర్గంలో సీతారెడ్డి, మల్లారెడ్డి, బుచ్చయ్య చౌదరిలను ఎవరు హత్య చేశారో సిబిఐతో విచారణ చేయిస్తే సిద్ధమేనన్నారు. రేషన్ బియ్యం, మట్టి, ఇసుక, అక్రమాలు ఎవరు చేస్తున్నారో అందరికి తెలుసునని, తమ నాయకుడి గురించి మాట్లాడే అర్హత మీకు లేదంటూ వైసిపి వారు చేసిన ఆరోపణలను ఖండించారు.



## ప్రదోషకాలంలో జ్వాలాతోరణం, గిరి ప్రదక్షిణ

### చంద్రగ్రహణం సందర్భంగా 8న ఆలయ ద్వారబంధనం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 6, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆదివారం లోక రక్షణార్థం అరుణం, సౌరం, ఆదిత్య హృదయం సూర్య నమస్కారములతో ముద్రలతో సూర్యారాధన నిర్వహించారు.

**సోమవారం ప్రదోషకాలంలో జ్వాలాతోరణం,గిరి ప్రదక్షిణ :** సోమవారం కార్తీక పౌర్ణమి ప్రదోషకాలం సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపము వద్దకు చేరుకుంటుంది. అలాగే సాయంత్రం గం.6.30లకు జ్వాలాతోరణం నిర్వహించుచున్నందున యావన్మంది భక్త జనావళి పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల బ్రమరాంభ తెలిపారు.

**మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ద్వారబంధనం :** మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి సాయంత్రం 6.30 వరకు ఉపాలయాలతో సహా ఆలయ కవాట బంధనము గ్రహణ మోక్షకాల అనంతరం ఆలయ కవాట ఉద్ఘాటన చేసి దేవతా మూర్తు లకు స్నపనాబిషేకములు, అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఆలయ కవాట బంధనము నిర్వర్తించబ డుతుంది. 8న గ్రహణం సందర్బంగా ఉదయం 8 గంటల లోపు పూర్తిఅయ్యే ఆర్జిత సేవలు అనగా సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రహోమం మాత్రమే నిర్వహించబడతాయి. ఉదయం 7గంటల తరువాత నిర్వ ర్తించే ఆర్జిత సేవలైన లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచహారతులు, పల్లకీ సేవ మొదలైన సేవలు అన్నియు నిలుపుదల చేయబడతాయని, బుధవారం (9వ తేదీన) ప్రతి నిత్యము లాగానే యధావిధిగాఆలయదర్శనాలు ఆర్జిత సేవలు కొనసా గుతాయని ఆలయ ఇవో దర్భముళ్ల బ్రమరాంభ తెలిపారు.

**ఆలయాన్ని దర్శించిన ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థం ఆదివారం రాష్ట్ర డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో సహా విచ్చేయగా, ఆలయ ఇవో ఆలయ మర్యాదలతో స్వాగతించారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, పంచహారతుల సేవలో పాల్గొన్నారు. తదుపరి వారికి వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఇవో శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు.



డిజిపిని స్వాగతిస్తున్న ఆలయ ఇవో

## ఏషియన్ యూకే బిజినెస్ మ్యాన్-2022 అవార్డును సొంతం చేసుకొన్న మావూరి వెంకటరమణ



**విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 6, ప్రభాతవార్త :** సీఎంఆర్ సంస్థల అధినేత ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షలు మావూరి వెంకటరమణకు మరో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. వాణిజ్య, వ్యాపారంలో మకుటంలేని మహారాజుగా ఉన్న ఆయన ఏషియన్ యూకే బిజినెస్ మ్యాన్-2022 అవార్డు సొంతం చేసుకున్నారు. లండన్‌లో ఈనెల 4న జరిగిన ఇండో యూకే గ్లోబల్ బిజినెస్ కాంక్లేవ్-2022 పేరిట జరిగిన వాణిజ్య సదస్సుకు ఆయన హాజరయ్యారు. తెలుగు వ్యక్తి, దేవాంగుడు అయిన ఆయనకు వాణిజ్య జగత్‌లోనే అత్యుత్తమైన ఈ అవార్డు అందుకోవడంతో అన్నివర్గాల ప్రజలు ఆయన్ను అభినందించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కూడా ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు.

## కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ విజయం: కూనంనేని

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమి ఒక్క రాజగోపాల్‌రెడ్డికే కాదు, నరేంద్ర మోదీకి చెంపపెట్టు లాంటి తీర్పు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. హైద్రాబాద్‌లోని మగ్దూంభవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే డబ్బులు ఉన్నాయి, భాజపా అండ ఉన్నందున గెలవొచ్చు అని భావించారన్నారు. ఇవాళ నైతిక విజయమని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారని, మునుగోడులో బిజెపి ఓటమి, టిఆర్ఎస్ గెలుపు ప్రజాస్వామ్యానికి లభించిన విజయంగా మేము భావిస్తున్నామన్నారు. మునుగోడు ఫలితం బిజెపి వ్యతిరేక శక్తులన్నింటిని ఒకతాటిపైకి తీసుకురావడానికి దోహద పడుతుందని భావిస్తున్నామన్నారు. బిజెపిని ఓడించే శక్తితో కలిసి పని చేసేందుకు వామపక్షాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిజెపిని తెలంగాణలో అడుగు పెట్టనివ్వకుండా చేస్తామన్నారు. కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. బిజెపిని ఓడించేందుకు అందరం కలవాల్సిన అవసరం ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

## దేశ రాజకీయాల్లో కెసిఆర్ వంటి నాయకుడు అత్యవసరం

### ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాం: టిఎస్ మంత్రి జగదీశ్‌రెడ్డి

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి నా బాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, బిజెపి పతనానికి మునుగోడే నాంది అయిందని, దేశ రాజకీయాల్లో కెసిఆర్ లాంటి నాయకుడు అవసరమని విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని ఆర్జాలబావి ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల విడుదల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజలు కెసిఆర్‌పై పూర్తి విశ్వాసంతో ఉన్నారనడానికి మునుగోడు ఫలితమే నిదర్శనమన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని, మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి భాధ్యతగా పనిచేస్తానని, బిఆర్ఎస్‌ను ప్రజలంతా ఆమోదిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ విజయంలో కీలక పాత్ర వహించిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు, వామపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా టిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. మునుగోడులో బిజెపి క్షుద్రు రాజకీయాలను ప్రజలు బండకేసి కొట్టారన్నారు. బిజెపికి తెలంగాణలో స్థానం లేదన్నారు. మునుగోడు ఫలితం దేశ భవిష్యత్‌ను తెలిపిందని, బిజెపి లాంటి దుర్మార్గమైన పార్టీని తరిమివేయాలన్నారు. అంతిమంగా ఆత్మగౌరవం గెలిచిందని, డబ్బు అహంకారంతో విర్రవీగిన రాజగోపాల్‌రెడ్డిని ఇంటికి పంపిన మునుగోడు ప్రజల చైతన్యం గొప్పదన్నారు.



# రాష్ట్రంలో 40 శాతం పప్పు ధాన్యాల సేకరణ

## గతం కంటే 15 శాతం ఎక్కువకు కేంద్రం చర్యలు

## రాష్ట్రంలో తగ్గిన పప్పు ధాన్యాల సాగు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ (వానాకాలం) మార్కెటింగ్ సీజనులో రాష్ట్రాల్లో దిగుబడి అయిన పప్పు ధాన్యాల్లో 40 శాతం మేర కేంద్రం సేకరించనుంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టింది. గత ఏడాది కంటే ఈసారి 15 శాతం ఎక్కువగా సేకరిస్తోంది. గత ఏడాది రాష్ట్రాలు ఉత్పత్తి చేసిన పప్పు ధాన్యాల్లో 25 శాతం మేర కేంద్రం కొనుగోలు చేసింది. అయితే ఈ ఏడాది ఈ సేకరణను పెంచింది. ఇందుకు అనుగుణంగా తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో పప్పు ధాన్యాలు ఏమేరకు సాగు చేశారు, ఏ ఏ పంటలను పండించారు, ఎంత దిగుబడి వస్తుంది, అందులో 40 శాతం మేర తీసుకుంటే ఎంత అవుతుందనే వివరాలను సేకరించాలని కేంద్రం జాతీయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్)కు సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్రంలో పప్పు ధాన్యాల సాగు, దిగుబడికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి సమర్పించింది. కాగా తెలంగాణలో వానాకాలం సీజనులో పప్పు ధాన్యాల సాగు తగ్గింది. గత ఏడాది కంటే పప్పు ధాన్యాల సాగును పెంచాలని వ్యవసాయ శాఖ పట్టుదలతో ప్రయత్నం చేసినా రైతాంగంలో స్పందన కనిపించ లేదు. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో గత ఏడాది ఇదే సమయంలో సాగైన విస్తీర్ణం కంటే తగ్గింది. వ్యవసాయ అధికారుల వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పప్పు ధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 10,36,198 ఎకరాలు కాగా వానాకాలం పంట సమయం ముగిసిన నాటికి 64 శాతం మేర 6,59,202 ఎకరాల్లో కంది, పెసర, మినుము, ఉలవలు తదితర పప్పు ధాన్యాలను రైతులు సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 9,12,785 ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగయ్యాయి. కాగా ఈ వానాకాలం సీజనులో ఇంత వరకూ కంది 5,62,007 ఎకరాల్లోను, పెసర 66,869 ఎకరాలు, మినుములు 29,578 ఎకరాల్లోను, ఉలవలు 376 ఎకరాల్లో, బొబ్బర్లు, అనుములు 362 ఎకరాల్లో సాగయ్యాయి. గత ఏడాది ఇదే కాలానికి కంది 7,71,217 ఎకరాలు, పెసర 89,139 ఎకరాల్లోను, మినుములు 47,730 ఎకరాల్లోను, బొబ్బర్లు, అనుములు 3,681 ఎకరాల్లో సాగయ్యాయి.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## భారత్ జోడో గర్జనను విజయవంతం చేయాలి: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, నవంబరు 6, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండల పరిధిలోని మేనూరు గ్రామంలో సోమవారం నిర్వహించనున్న భారత్ జోడో గర్జనను విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్రకు అద్భుతమైన స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తూ ఈ యాత్ర సాగుతుందన్నారు. భారత్ జోడో యాత్ర చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని తెలిపారు. ఈడీ, సీబీఐ దాడులు చేసినా, తన ప్రాణానికి ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన రాహుల్ గాంధీ వెనుకడుగు వేయలేదన్నారు.

కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. దేశ ప్రయోజనాల కోసమే రాహుల్ గాంధీ ఈ పాదయాత్ర చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ యాత్రకు పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలుపుతూ పాదయాత్రలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే నెలకొన్ని క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు భరోసా కల్పించేందుకే రాహుల్ గాంధీ ఈ పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. భారత్ జోడో యాత్ర సోమవారం సాయంత్రం తెలంగాణ నుండి మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని తెలిపారు.

తెలంగాణలో ఈ పాదయాత్ర నిర్వహించినందుకు కృతజ్ఞతగా భారత్ జోడో గర్జన సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు తెలంగాణలోని 119 నియోజవర్గాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క, మదుయాష్కీగౌడ్, సురేష్ షెట్కార్, శ్రీధర్‌బాబు, సుబ్బిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉపఎన్నిక ఓటమి బిజెపికి గుణపాఠం

- రాజగోపాల్‌రెడ్డి.. దిగజారుడు మాటలు మానుకో
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి చెందడం ఆ పార్టీకి చెంపపెట్టు లాంటిదని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మునుగోడులో గెలవడానికి బీజేపీ పడరాని పాట్లన్ని పడిందన్నారు. కమ్యూనిస్టులు బపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డిని గెలిపించిన మునుగోడు ప్రజలకు సీపీఐఎం తరపున అభినందనలు తెలిపారు. ఓటమి బాధతో బీజేపీ అభ్యర్థి కోటమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవిస్తున్నాని చెబుతూనే ఎన్నికలు అక్రమంగా జరిగాయని. కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని అవాకులు, చెవాకులు పేలడం తగదని తమ్మినేని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సీపీఐఎం రాష్ట్ర కార్యాలయమైన ఎంబీ భవన్‌లో ఆదివారం తమ్మినేని మీడియాతో మాట్లాడారు. మునుగోడులో గెలిచి వచ్చే సాధారణ ఎన్నికల్లో తామే ప్రధాన ప్రత్యర్థి అనే సంకేతాన్ని పంపాలని కలలు గన్న బీజేపీ ఎత్తుగడులను ప్రజలు తిప్పికొట్టారన్నారు. అక్రమ మార్గంలో గెలిచేందుకు బీజేపీ ఎన్నో ఎత్తులు వేసిందని విమర్శించారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను బీజేపీ అప్రజాస్వామికంగా అనేక రాష్ట్రాల్లో కూల్చేసిందని.. తెలంగాణలో కూడా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని కూలగొట్టాలని నిస్సిగ్గుగా ప్రయత్నించిందని ఎద్దేవా చేశారు. ఆ కుట్ర కాస్త బట్టబయలు కావడంతో రాష్ట్ర ప్రజలు ఇలాంటి తప్పుడు పద్దతులను సహించబోరంటూ ఓటు ద్వారా తమ తీర్పును చెప్పారని తమ్మినేని చెప్పారు. రూ. 18వేల కోట్ల కాంట్రాక్ట్‌కు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అమ్ముడుపోయి ఈ ఎన్నికలను తీసుకొచ్చారని ప్రజలు అర్థం చేసుకున్నారని తమ్మినేని వీరభద్రం తెలిపారు.

**వచ్చేసారి రాజగోపాల్‌రెడ్డికి ఇన్ని ఓట్లు రావు: కూనంనేని**

మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీకి, ప్రధాని మోడీకి, ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ఎన్నికలో ప్రధాని మోడీ, బీజేపీతోపాటు రాజగోపాల్‌రెడ్డి నైతికంగా, భౌతికంగా, సాంకేతికంగా ఓడిపోయారని అన్నారు.

## రైతులకు అందుబాటులో మూడు కొత్త వంగడాలు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రస్తు యాసంగి సీజనుకు గాను కొత్తగా మూడు వంగడాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎన్ఎం 7048 (తెలంగాణ రైస్ -6), కేఎన్ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిపై చేసింది. వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. వీటితోపాటు పొలాస పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 1020 నువ్వు రకం, జేజీఎల్ 28545, జేజీఎల్ 27356 వరి రకాలను అధికారికంగా విడుదల చేసేందుకు సిఫారసు చేసింది.

## ఎస్‌బిఐ అగ్నిప్రమాదంతో రూ.15 లక్షల ఆస్తి నష్టం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ఎస్‌బిఐలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనలో దాదాసే 15 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిందే. బ్యాంకు అధికారవర్గాల వివరాల ప్రకారం రోజు మాదిరిగానే సిబ్బంది విధులు ముగించుకుని రాత్రి బ్యాంకుకు తాళాలు వేసి వెళ్లిపోయారు. తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో బ్యాంకులో అగ్ని ప్రమాదం సంభవించి ఫైర్ అలారం మోగింది. దీంతో అప్రమత్తమైన బ్యాంకు వద్దగల వాచ్‌మెన్ మేనేజరుకు సమాచారం అందించారు. దీంతో మేనేజరు ఫైర్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అక్కడకు చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు, క్యాష్ కౌంటింగ్ మిషన్లు, సోఫాసెట్లు, సిసిటివీ కెమెరాలు తదితర సమాగ్రి దగ్ధమయ్యాయి. అయితే రికార్డులు, నగదుకు మాత్రం ఎలాంటి నష్టం సంభవించలేదు.

## కిసాన్ సమ్మాన్ యోజనకు రేషన్‌కార్డు తప్పనిసరి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికిగాను ఇక నుండి విధిగా రేషన్ కార్డు కావాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తాజాగా మార్పులు చేసింది. ఇప్పటి వరకూ రేషన్ కార్డు అవసరం లేకుండా భూమి పత్రాలు, ఇతర గుర్తింపు కార్డులను రైతులు దాఖలు చేస్తే సరిపోయేది. అయితే తాజాగా రేషన్ కార్డు తప్పనిసరి చేసింది. మరోపక్క ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద తెలంగాణలో 89 శాతం మంది రైతులకు లబ్ది చేకూరుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రం మొత్తం మీద పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి 35.16 లక్షల మంది అర్హులైన రైతులు ఉన్నారు. మిగిలినవారు ప్రభుత్వ ఉద్యోగాలు చేయడం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, ధనవంతులు, ఆదాయపు పన్ను కడుతున్న తదితర అనర్హులు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ కింద వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఒక్కో రైతుకు ఏడాదికి 6 వేల రూపాయలను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది.

## ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలు చేపట్టాలి

### స్పౌజ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ.. బదలీలు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం సంఘం రాష్ట్ర ఎన్నికలు జరిగాయని.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం 2022 నుంచి 2025 వరకు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన నవాతు సురేష్ తెలిపారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా నవాతు సురేష్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర ఎన్నికల అధికారి పాలేటి వెంకట్రావు తెలిపారు. రాష్ట్ర సహాధ్యక్షులుగా నరేంద్రరావు, పాపిరెడ్డి, ఉషారాణి.. అదనపు ప్రధాన కార్యదర్శిగా బండి రమేష్, పెంటయ్య, రామకృష్ణారెడ్డి కోశాధికారిగా లక్ష్మీకాంతారావు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం 2022 సంవత్సరం నుంచి 2025 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ షెడ్యూల్‌ను జారీ చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. అలాగే బదలీలు చేపట్టాలన్నారు. 317 జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులను ఆదుకోవాలన్నారు. 14 జిల్లాల్లో బ్యాన్ చేసిన స్పౌజ్ కేసులను పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలపై తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు.

## సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కలపొద్దు

### లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు-2018లో సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కలపడం వల్ల హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ పేర్కొంది. కాబట్టి సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కపకుండా ఉండాలంటే అందుకు పోరాటం చేయాలని.. అందులో భాగంగా రానున్న హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ఎస్ రవీందర్‌ను బరిలో దింపనున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వీరాచారి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రవీందర్‌కు మద్ధతు ఇవ్వాలని తీర్మానించినట్టు తెలిపారు. వారు గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు చేసిన సేవలకు గానూ వారిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్టు చెప్పారు. ఇంటర్మీడియట్‌లో లెక్చరర్ పోస్టులకు ఫీడర్ కేటగిరి ..స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్న వారికి అవకాశం. దీనిని తొలగించిన నేపథ్యంలో దీనిని సుప్రీంకోర్టు వరకు వెళ్లి సాధించిన వ్యక్తి ఎస్ రవీందర్ అని గుర్తు చేశారు.

## రాహుల్ పాదయాత్రకు 60 రోజులు పూర్తి

### నేడు తెలంగాణ నుంచి మహారాష్ట్రలోకి ప్రవేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ఎంపీ రాహుల్‌గాంధీ సెప్టెంబర్ 7వ తేదీన కన్యాకుమారి నుంచి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం నాటికి 60వ రోజుకు చేరుకుంది. తమిళనాడు, కేరళ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్‌లలో భారత్ జోడో యాత్ర ముగిసింది. ఇక సోమవారంనాటితో తెలంగాణ నుంచి మహారాష్ట్రలో భారత్ జోడో యాత్ర ప్రవేశించనుంది. ఆ యాత్ర అక్టోబర్ 23న కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించింది. రాష్ట్రంలో సాగిన యాత్రకు పండుగల నేపథ్యంలో 4 రోజుల విరామం దొరికింది. తెలంగాణలోని 19 అసెంబ్లీ,7 పార్లమెంట్ నియోజకవర్గాల్లో మొత్తం 375 కిలోమీటర్ల మేర యాత్ర సాగింది. ఆదివారం ఉదయం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో రాహుల్‌గాంధీ 60వ రోజు భారత్ జోడో పాదయాత్ర ప్రారంభించారు. చింతల్ లక్ష్మాపూర్‌లో మధ్యాహ్నం విరామం కంటే ముందు ఆయన టిపిసిసీ చీఫ్ రేవంత్‌రెడ్డి,ఇతర రాష్ట్రాల నాయకులతో కలిసి అల్లాదుర్గంలోని వివిధ ప్రాంతాల మీదుగా నడిచారు. పాదయాత్ర సందర్భంగా రాహుల్ పలు వర్గాల ప్రజలతో ముచ్చటించారు. రోడ్డుకు ఇరువైపులా నిలబడిన వారి వైపు చేతులు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. తనతో సెల్ఫీలు దిగాలని కొందరు యువకులు చేసిన రిక్వెస్ట్‌ని కాదనకుండా వారితో ఫోటోలు,సెల్ఫీలు దిగారు. వివిధ సంఘాల ప్రతినిధులతో కొద్దిసేపు సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక సాయంత్రం నారాయణఖేడ్‌లోని నిజాం అండర్‌పాస్ వద్ద పాదయాత్ర తిరిగి ప్రారంభమై మహదేవపల్లిలో ముగియనుంది. కామారెడ్డి జిల్లా జుక్కల్ రాహుల్ రాత్రి బస చేయనున్నారు. భారత్ జోడో యాత్ర సోమవారం మహరాష్ట్రలో ప్రవేశించనుంది. కాగా, ప్రముఖ



న్యాయవాది, సామాజిక కార్యకర్త భరత్ భూషణ్ పాదయాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొన్నారు. రాహుల్‌కు మద్దతు ఇచ్చారు. రాజకీయ కార్యకర్త యోగేంద్ర యాదవ్ కూడా కలిసి నడిచారు. కాగా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మంద కృష్ణ మాదిగ కూడా పాదయాత్రలో రాహుల్‌గాంధీని కలుసుకున్నారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకోసం తమ సంస్థ దీర్ఘకాలంగా పోరాటం చేస్తోందని,పెండింగ్‌లో ఉన్న డిమాండ్ గురించి రాహుల్‌కు మంద కృష్ణ వివరించారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్న ద్వేషం... హింసను వ్యతిరేకిస్తూ ప్రజలను ఏకం చేయడానికి రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్ర శ్రీనగర్‌లో ముగియనుంది. 3,750 కిలోమీటర్లు సాగి 12 రాష్ట్రాల మీదుగా రాహుల్ యాత్ర కొనసాగనుంది.

## కామన్ పిజి ప్రవేశపరీక్షలో సూపర్‌న్యూమరీ సీట్లకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)- 2022లో సూపర్‌న్యూమరీ సీట్ల కోసం ఈ నెల 11 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్‌న్యూమరీ సీట్లలో సీఏపీ, ఎన్‌సీసీ, పీహెచ్ కేటగిరిలకు చెందిన అభ్యర్థులకు ఈ నెల 11 నుంచి 13 వరకు ఉస్మానియా యూనివర్సిటీలోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నెల 11న సీఏపీ అభ్యర్థులకు 12, 13న ఎన్‌సీసీ వారితోపాటు పీహెచ్‌సీ వారికి కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు.

## పిఆర్ ఆగ్రోస్ వారి క్లోరోపైరీఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్ కంపెనీకి చెందిన క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సిఎల్ఎస్2కె2101 అనే ఈ క్రిమిసంహారిక పురుగు మందు రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌ను విక్రయించడం, నిల్వ చేయడాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు.

## ఘనంగా శ్రీచైతన్య కో- ఫౌండర్ ఝాన్సీలక్ష్మీబాయి జన్మదినోత్సవం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** శ్రీచైతన్య విద్యా సంస్థల కో-ఫౌండర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన శుభసందర్భంగా శ్రీచైతన్య-ఎన్‌టీఆర్ ట్రస్ట్- జీవన్‌దాన్(తెలంగాణ)- మెడికవర్ హాస్పిటల్స్ సంయుక్తంగా రక్తదానం మరియు అవయవదానం కార్యక్రమం ఆదివారం మియాపూర్ శ్రీచైతన్య ఫ్యూచర్‌పాత్‌వే స్కూల్‌లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయితోపాటు ముఖ్య అతిథులుగా తెలంగాణ



రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు సీహెచ్ మల్లారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాధాపూర్ డీసీపీ శిల్పవల్లి పాల్గొని డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఈ సేవా కార్యక్రమాన్ని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలోన శ్రీచైతన్య అకడమిక్ డైరక్టర్ సీమ, డైరక్టర్ శ్రీధర్, వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్, ఆర్గాన్ డోనేషన్ సంబంధించి జీవన్‌దాన్ తెలంగాణ ఇంఛార్జ్ డాక్టర్ స్వర్ణలత, నెఫ్రాలజిస్టు డాక్టర్ పీఎస్ వలీ, మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ మాతా ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీచైతన్య అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది దేశవ్యాప్తంగా వేలాదిమంది పాల్గొన్న ఈ సేవా కార్యక్రమంలో 1850 మందికిపైగా రక్తదానం చేయగా పలువురు అవయవదాన ప్రతిజ్ఞ చేసి తమ సేవా నిరతి చాటుకున్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి బర్త్‌డేని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారిందని తెలుపుతూ.. అందుకు సహకరించిన వారికి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం, అవయవాలు ఎంత అవసరమో మనందరికీ తెలుసనీ, ఈ ప్రయత్నం కొందరికైనా సహాయపడుతుందని ఆశిస్తూ ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో పాలు పంచుకున్న శ్రీచైతన్య కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వానాకాలంలో 30 లక్షల బేళ్లకే పత్తి పరిమితం

- మూడేళ్లుగా పడిపోతున్న పత్తి దిగుబడి
- తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్న చేలు
- కష్టాల కడలిలో తెల్లబంగారం రైతులు




**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతోంది. ఈ వానాకాలం సీజనులో 30 లక్షల బేళ్లకే పత్తి దిగుబడి పరిమితం అవుతుందని అంచనా. రాష్ట్రంలో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తి చేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలంలో రాష్ట్రం మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాలోలన పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. గత ఏడాది కంటే ఈ సారి మూడు లక్షల ఎకరాలు పెరిగినా భారీ వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గ నుందని అధికారవర్గాల అంచనా. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 50 వేల ఎకరాల్లో పత్తి సాగైంది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 25 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. దీనికి తగినట్లుగా ఈ వానాకాలం సీజను జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి.

విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈ సారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా రాష్ట్రంలో పత్తి సాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీ రంగు పురుగు ప్రభావం తదితర కారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది.

ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5 క్వింటాళ్లు కూడా రాలేదని అధికారులు లెక్క తేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయ్యింది. ఒక బేలుకు 5.50 క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం.

# సమంతతో పాన్ఇండియా సినిమా ప్రయోగం అనుకోలేదు, ఎగ్జయిట్ అయ్యా...

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా 'యశోద'.. ఉన్నిముకుందన్, వరలక్ష్మీశరత్ఉమార్ , రావు రమేష్, మురళీ శర్మ, సంపత్రాజ్ కీలకపాత్రలు పోషించారను. హరిహరీష్ దర్శకత్వం వహించారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. నిర్మాతగా ఆయనకు 40ఏళ్ల అనుభవం ఉంది.. స్ట్రెయిట్ తెలుగు , కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నవంబర్ 11న విడుదల కానుంది.. ఈసినిమాతో పాటు సమంత గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు..



**సమంత నటించిన తొలిపాన్ఇండియా సినిమా 'యశోద' ఎలా మొదలైంది?**

సమ్మోహనం.. తర్వాత నేను నిర్మించిన డైరెక్టు సినిమా యశోద... దీనికి మా అంకుల్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారి ఆశీస్సులు నాతో ఉన్నాయని అనుకుంటున్నాను. ఆయన సెప్టెంబర్ 25, 2020లో పరమపదించారు. అపుడు నేను చెన్నై వెళ్లాను.. ఎస్పీచరణ్కు మద్దతుగా కొన్ని రోజులున్నాను.. అపుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాత సెంథిల్ చెప్పటంతో హరి, హరీష్ వద్ద కథ విన్నాను.. కొత్తపాయింట్ కావటంతో ఎగ్జయిట్ అయ్యాను. అపుడు కోయంబత్తూరుకు చెందిన వాళ్లు ఎవరో నిర్మాత నా సలహా అడిగితే రెండు మూడు విషయాలు చెప్పాను..

**తమిళ నిర్మాత చేయాల్సిన సినిమా మీ దగ్గరకు ఎలా వచ్చింది?**

నేను చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన 15 -20 రోజుల తర్వాత మా ఎగ్జిక్యూటివ్ ఫోన్చేశాడు. ఆ నిర్మాత కరోనా తర్వాత చేద్దామంటున్నారట.. మీకు చేసే ఉద్ధేశ్యంఉందా? అని అడిగారు. అక్టోబర్లో మరోసారి కథ విన్నా. బడ్జెట్ ఎంత ? అనిఅడిగితే మూడు నాలుగు కోట్లు అన్నారు. నేను షాకయ్యాను.. శంకర్ సినిమా తరహాలో పెద్ద పాయింట్ ఉంది.. తక్కువలో ఎందుకు చేస్తున్నారని అడిగా. తాము కొత్త దర్శకులం కాబట్టి అంత బడ్జెట్ ఎవరిస్తారని అడిగా.. మళ్లీ కథపై రీవర్క్చేశారు. ఏడె నిమిది నెలల తర్వాత స్క్రిప్టు సంతృప్తికరంగా వచ్చింది. ఆ టైమ్లో పుష్ప, కేజీఎఫ్ సినిమాల డబ్బింగ్ జరుగుతోంది.. మనం కూడ పాన్ఇండియా చేస్తే బాగుంటుందని అనుకున్నాం. ఈచిత్రానికి సమంతగారు అయితే బాగుంటుందని అన్పించింది. ఫ్యామిలీ మ్యాన్2తో ఆవిడకు దేశ వ్యాప్తంగా మరింత గుర్తింపు వచ్చింది సమంత చేస్తారా? లేదా? అసలు కథ వింటారా? అంటే అమె మేనేజర్ నిర్మాత మహేంద్ర తప్పకుండా వింటారని చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 8న సమంత కథ విన్నారు .వెంటనే చేస్తానని తెలిపారు. అన్ని భాషల్లో చేద్దామని చెబితే ఆవిడ ఒకే అన్నారు. సమంత తర్వాత మరో కీలకపాత్రకు వరలక్ష్మీశరత్కుమార్ను తీసుకున్నాం.. కథ డిమాండ్ చేయటంతో ఒక్కోపాత్రకు ఒక్కొక్కరిని ఎంపిక చేసుకున్నాం.

**సమంతతో జర్నీ, వర్కింగ్ ఎక్స్పీరియన్స్ ఎలా ఉంది?**

ఆమె స్క్రిప్టు విన్నప్పటి నుంచి యశోదతో సమంత ట్రావెల్ చేశారు.. శాకుంతలం పూర్తి కావటంతో ఫోకస్ మొత్తం ఈసినిమాపై పెట్టారు. షూటింగ్ సమయంలో బాధ్యతగా ప్రతి విషయాన్ని చూసుకున్నారు.

**సమంత ఆరోగ్యం గురించి ఎక్కువ చర్చ జరుగుతోంది.. విడుదల సమయంలో ఆవిడ అందుబాటులోని లేని లోటు?**

సినిమా షూటింగ్ కంప్లీట్ అయిన తర్వాత మాకు డబ్బింగ్ టైమ్లో మాకు సమంత హెల్త్ గురించి తెలిసింది.. తెలుగు డబ్బింగ్ చెప్పారు. తమిళంలో చెప్పే టైంకు ఎనర్జీ లెవల్స్తగ్గాయి.. వేరేవాళ్లతో చెప్పించ వచ్చని అన్నాను. తమిళంలో తన వాయిస్ అందరికీ తెలుసని ఆవిడే తెలి పారు. హిందీలో చిన్మయి చెప్పారు.. మూడు నాలుగు రోజుల డాక్టర్ను దగ్గం పెట్టుకుని డబ్బింగ్ చెప్పారామె. ఆవిడ డెడికేషన్కు హ్యాట్సాఫ్.. సోషల్మీడియాలో పోస్ట్చేయటానికి మూడు నాలుగు రోజుల ముందు మాకు తెలిసింది.

**ఈ చిత్రం కథేంటి? సరోగసీని వ్యాపారంగా మార్చేశారని చెబుతున్నారా?**

కాదండి.. సరోగసీ నేపథ్యంలో జరుగుతున్న క్రైమ్ చూపిస్తున్నాం.. క్రైమ్స్ రకరకాలు..

**గతంలో మీరు ప్రయోగాత్మక చిత్రాలు చేశారు.. ఆ సినిమాల్లో హీరోలున్నారు. తొలిసారి మీరు హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా చేశారు ఇది ప్రయోగమా?**

ప్రయోగం కాదు. ఎక్స్పరిమెంట్ అనుకుని చేయ లేదు.. ఎగ్జయిట్మెంట్తో యశోద చేశా.. 'నువ్వు.. ఆదిత్య 369 ' చెయ్యవయ్యా.. నిన్ను 30 ఏళ్లు గుర్తుపెట్టుకుంటారు.' అంటూ బాలు అంకుల్ చెప్పారు. టైమ్ట్రావెల్ను విని ఎగ్జయిట్ అయ్యా.. ఇపుడు కూడ కథ విని అలాగే చేశా..

**ఇపుడు నిర్మాతల వారసులు వస్తున్నారు. .మీ వారసులు?**

మా అబ్బాయి అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసుకుంటున్నాడు.. వాడు సినిమాల్లోకి రాడు.. కానీ సిఇనమా అంటే మహా పిచ్చి. వంద డాలర్లు పెట్టి బ్లాక్లో సినిమా చూస్తారు. ఇక్కడ ఉన్నపుడు కూడ తెల్లవారు జామున 3,4 వేలు పెట్టుకుని బెనిఫిట్ షోస్ చూసే వాడు. టిక్కెట్లకు ఎంతైనా ఖర్చుపెట్టుగానీ, సినిమాల్లోకి రావొద్దని చెప్పాను. నేను పరిశ్రమలో ఎత్తుపల్లాలు చూసి తర్వాత తీసుకున్న నిర్ణయం అది.. మా అమ్మాయి విద్య డిజిటల్లో వర్క్చేస్తోంది.. ఇపుడు తనది స్పాటిఫై లో ఉద్యోగం. సమ్మోహనం, జెంటిల్మన్ చిత్రాలకు హెల్ప్చేసింది. ఈసినిమాకూ అంతే..

**బాలకృష్ణతో వరుస సినిమాలు చేశారు. మళ్లీ ప్లానింగ్ ఉందా?**

బాలకృష్ణతో ఎపుడూ నాకు స్వీట్ రిలేషన్షిప్ ఉంది.. ఈ మధ్య కలిశా.. యశోద ఏ తరహా సినిమా అని అడి గారు. కొత్త కాన్సెప్ట్ అని చెప్పా.. మీరు చేస్తే బ్రహ్మాండం అన్నారు..ఇపుడు కూడ సినిమా గురించి డిస్కషన్స్ వస్తాయి. ఆయన ఇమేజ్, నా అభిరుచికి తగ్గ కథ ఎవరైనా తీసుకొస్తే చేయాలని నాకు కూడ ఉంది.






న్యూ ఫొటోలుక్ సోనాక్షి సిన్హా

# వైష్ణవి ఫిలింస్లో నాగశౌర్య కొత్త చిత్రం ప్రారంభం

ప్రామిసింగ్ హీరో నాగశౌర్య తన 24వ చిత్రానికి నూతన దర్శకుడు ఎస్ఎస్ అరుణాచలమ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైష్ణవి ఫిలింస్ బ్యానర్పై ప్రొడక్షన్ నెం1గా శ్రీనివాసరావు చింతలపూడి, విజయకుమార్ చింతలపూడి, డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బేబి అద్వైత, భవిష్క ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు..ఈచిత్రం ప్రారంభో త్సవం ప్రముఖుల సమక్షంలో గ్రాండ్గా జరిగిం ది.. పూజా కార్యక్రమాలకు ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ విచ్చేశారు. తొలి సన్నివేశానికి ఆయన క్లాప్ ఇచ్చారు. అభిషేక్ అగర్వాల్ కెమెరా స్విచ్చాన్ చేశాను. తొలి సన్నివేశానికి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు.. న్యూరో హాస్పిటల్స్ సాంబ శివారెడ్డి, జిఎస్కె ఇన్ఫ్రా టెక్ సంతోష్ కుమార్ స్క్రిప్టును మేకర్స్కు అందించారు. ఈ చిత్రం నాగశౌర్య తన కెరీర్ లో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొం దుతోంది.. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్కు సంబంధించిన ఎలిమెంట్స్ ఉండే యాక్షన్ ఎంటర్ టైనర్గా రూపొం దుతున్న ఈచిత్రంలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. ఇతర కీలకపాత్రల్లో ప్రముఖ తారాగణం నటించనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జయరాజ్ చాలా గ్యాప్ తర్వాత తెలుగులో ఈచిత్రానికి సంగీతం అందించటం విశేషం.. ఈచిత్రానికి ఎస్వి శేఖర్ అడిషనల్ స్క్రిప్టును అందిస్తున్నారు. కాగా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బండి భాస్కర్ వ్యవహరిస్తున్నారు.





# ఎన్టీఆర్ 30.. ప్రీప్రొడక్షన్ పనుల్లో 'కొరటాల' టీం బిజీ



టాలీవుడ్ స్టార్హీరో ఎన్టీఆర్, కొరటాల శివ కాంబి నేషన్లో ఓ భారీ బడ్జెట్ పాన్ఇండియా మూవీ రూపొందునున్న సంగతి తెలిసిందే.. అనౌన్స్ చేసినప్పటి నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉంది.. సిని మాపై భారీ అంచనాలున్నాయి.. జనతా గ్యారేజ్ వంటి సక్సెస్ఫుల్ మూవీ తగర్వాత ఎన్టీఆర్ కొర టాల శివ కాంబినేషన్లో రానున్న చిత్రమిది.. ప్రస్తుతం కొరటాల శివ తన టీంతో కలిసి సినిమా ప్రీపొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. సినిమా టోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్నసాలు సిరిల్తో కలిసి ఆడియెన్స్కు అద్భుతమైన ఎక్స్ పీరియన్స్ అందించటానికి సిద్ధమవుతున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొరటాలశివకు సన్నిహితుడైన మిక్కినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్గా వర్క్ చేస్తున్నారు.

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ.' థ్రిల్లింగ్ లవ్స్టోరీ: దర్శకుడు గురు పవన్




ఉదయ్శంకర్ హీరోగా నటిస్తున్న చిత్రం నచ్చింది గాళ్ ఫ్రెండూ. , జెన్నీ నాయికగా నటిస్తోంది. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్పై ఆర్ .సౌజన్య సమర్పణ లో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. గురు పవన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 11న విడుదల అవుతున్న సందర్భంగా విశేషాలను దర్శ కుడు తెలిపారు.. ఆయన మాటల్లోనే. నా మొదటి సినిమా ఇదే మా ప్రయాణం.. శ్రీకాంత్,భూమిక , సుమంత్ అశ్విన్ నటించారు. ఆసినిమా విడుదలైన వెంటనే ఈప్రాజెక్టు మొదలుపెట్టాం.. ఉదయ్ శంకర్ గతంలో మంచి మూవీస్ చేశారు. ఈ సినిమా కూడ ఉదయ్ కెరీర్లో ఓ డిఫరెంట్ మూవీ అవుతుంది.. వైజాగ్ నేపథ్యంలో థ్రిల్లర్ ఎలిమెంట్స్తో సాగే లవ్స్టోరీ ఇది.. సినిమాలో ఆహ్లాదకరమైన ప్రేమకథతోపాటు ఆసక్తిని పెంచే థ్రిల్లింగ్ అంశాలుంటాయి.. రోడ్ జర్నీ మూవీ అని కూడ చెప్పొచ్చు. ఈచిత్రంలో ఉదయ్ క్యారెక్టర్ గురించి చెప్పాలంటే.. తను ఎవరైనా అమ్మాయిని ఇష్టపడితే ఆమెను ప్రేమలో పడేస్తాడు. హీరోయిన్ను ట్రాఫిక్లోచూసి తనను చేజ్ చేసి లవ్ చేసేలా చేస్తాడు.. ఈ క్యారెక్టర్లో తన నటన ఆకట్టుకుంటుంది.. హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ గతంలో ఓ చిన్న సిఇమాలో నటించింది. కానీ ఇది తనకు రియల్ డెబ్యూ అనుకోవచ్చు. ఆమెకు ఈసినిమాతో మంచి పేరొస్తుంది.. ఈచిత్రంలో ఇప్పటిదాకా తెరపై చూడని ఒక అంశాన్ని చెప్పబో తున్నాం.. మనందరి ఫోన్స్లో ఇన్వెస్ట్మెంట్స్ యాప్స్ ఉంటాయి.. వాటి ద్వారా ఒక తప్పు జరిగితే దేశవ్యాప్తంగా ఎంతమంది నష్టపోతారు ..వారిని సమస్య నుంచి హీరో ఎలా బయటపడేశాడు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. శ్రీకాంత్ అయ్యంగార్, మధునందన్ కీలక పాత్రల్లో నటించారు. ఈనెల 11న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఇది అందరినీ ఆకట్టుకుంటుందని కచ్చితంగా చెప్పగలను.

# 'ఓయ్ ఇడియట్' యూనిట్కు సుకుమార్ బెస్ట్విషెస్

సహస్ర మూవీస్, హ్యాపీ లివింగ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై నిర్మాతలు సత్తిబాబు మోటూరి, శ్రీనుబాబు పుల్లేటి సమర్పిస్తున్న చిత్రం ఓయ్ ఇడియట్.. యశ్వంత్ యజ్ఞవరుపు, త్రిప్తి శంకర్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రంతో వెంకట్ కదలి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో థియేటర్లలో విడుదల కానుంది.






ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, యంగ్ టీం కలిసి చేసిన ఓయ్ ఇడియట్ ట్రైలర్ ఫ్రెష్గా ఉందన్నారు. టీనేజ్ లవ్ స్టోరీని స్క్రీన్పై అందంగా చూపించారన్నారు. ఇండస్ట్రీకి ఇలాం టి కొత్త నటీనటులు, టెక్నీషియన్లు ఎందో రావాలని అన్నారు.. ఈచిత్రం పెద్ద విజయం సాధించి అందరినీ మంచి పేరు తెచ్చిపెట్టాలని

# ఈ సక్సెస్ను ఎంజాయ్ చేస్తున్నా: అల్లు శిరీష్



సినిమా యునానిమస్ టాక్ రావటం సంతోషంగా ఉంది.. చాలా గ్యాప్ తర్వాత 'ఊర్వశివో ..రాక్షసివో' చిత్రం నంచి వచ్చిన సక్సెస్నుచాలా రిలీఫ్గా ఫీలవుతున్నానని యువ నటుడు అల్లుశిరీష్ అన్నారు.. తాను డైరెక్టర్గారు కలిసి పర్ఫెక్షన్ స్టార్ట్చేశామన్నారు. ఓ క్యారెక్టర్ను బాగా అబ్జర్వ్ చేశామని, అతను మా కజినే అన్నారు. ఈ మూవీలో హీరో క్యారెక్టర్ అతడినే పోలి ఉంటుందన్నారు. అతని బాడీ లాంగ్వేజ్ తీసుకున్నామని, కొన్ని సబ్జెక్టులు స్టడీ చేశామ న్నారు. తర్వాత ఈ మూవీని అరవింద్గారు సూచన మేరకు చేశామన్నారు.. నాకు కూడ బాగా నచ్చిందని, ముందుగా వేరే హీరో అనుకున్న ది చివరకు నాకు సెట్ అయ్యిం దన్నారు. రీమేకన్సలో చాలా జాగ్రత్తలు తీసుకుని మన నేటివిటీకి కనెక్ట్ అయ్యేలా కొన్ని మార్పులు చేశామని అన్నారు. స్క్రీన్ప్లే కొంత మార్చామన్నారు.. కామెడీ సన్నివేశాలు పెంచటం జరిగిందని తెలిపారు సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నానని, దర్శకుడు ఏం కావాలో అది నటుల నుంచి రాబట్టుకున్నారని తెలిపారు. ఈ మధ్య ఆడియెన్స్ ఓటీటీలలకు అలవాటు పడ్డారని, అయతే వాటిల్లో ఉండే వల్గారిటీ మా సినిమాలో ఉండదన్నారు. ఆడియెన్స్ యాక్సెప్ట్ చేసేలా ఉంటుందన్నారు. రొమాంటిక్ సన్నివేశాలే తప్ప, అసభ్యకరమైనవి లేకుండా చూసుకున్నామని తెలిపారు. ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ ఉంటుందని అంతేకానీ బోరింగ్ సీన్స్ , సాగదీతలు ఉండకుండా చేసుకున్నామని తెలిపారు.సోషల్మీడియాకు ఇటీవల దూరంగా ఉంటున్నానని, అందువలనే ఏ కామెంట్ను రిసీవ్ చేసుకోవటం లేదన్నారు.

# 'వాల్తేరు వీరయ్య'లో పోలమన్ సీజర్



మెగాస్టార్ చిరంజీవి మెగామాస్, కమర్షియల్ ఎంటంర్టైనర్ వాల్తేరు వీరయ్య.. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో పవర్ఫుల్ పాత్రలో మాస్ మహారాజా రవితేజ నటిస్తున్నారు.. ఇద్దరు స్టార్స్ ను కలిసి తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తు న్నారు.. అన్ని కమర్షియల్ ఎలిమెం ట్స్తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతోంది.. ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతి హాసన్ హీరో యిన్గా నటిస్తోంది. వాల్తేరు వీరయ్య చిత్రంలో నేషనల్ అవార్డు విన్నర్ నటుడు బాబీ సింహా ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆది వారం ఈచిత్రం నుంచి ఆయన ఫస్ట్లుక్ను విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆయన సోలమన్ సీజర్ పాత్రలో కన్పించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థా యిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత. సుసిత్మ కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్గా పనిచేస్తున్నారు.2023 సంక్రాంతికి రాబోతోంది.

# మధ్యప్రదేశ్ టూరిజం శాఖ ఆఫర్:

## 50శాతం షూటింగ్ చేసే చిత్రాలకు రూ.2 కోట్ల రాయితీ



మధ్యప్రదేశ్లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఆ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ ప్రత్యేక ఆఫర్ అందిస్తోంది.. ఆ రాష్ట్రం లో యాభైశాతం చిత్రీకరణ జరిపేచిత్రాలకు గరిష్టంగా రూ.కోటిన్న నుంచి రెండు కోట్లు వరకు నగదు పురస్కారాలు అందిస్తోంది. అక్కడ ప్రభుత్వం లోకేషన్లకు చెల్లించే సొమ్ము లో 75శాతం సైతం వెనక్కి ఇస్తోంది.. అంతే కాదు.. ఆ రాష్ట్రం నలు మూలలా ఇబ్బం దులు లేకుండా షూటింగ్ చేసుకునేం దుకు అనుమ తులు కూడ చాలా సులభంగా లభించేలా చర్యలు తీసుకుంటోంది.. ఈ విషయాలను వెల్లడించే నిమిత్తం మధ్యప్రదేశ్ టూరిజమ్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఉమాకాంత్ చౌదరి తన సిబ్బందితో సహా హైదరాబాద్కు విచ్చేశారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఈ అవకాశాన్ని చిత్రాల మేకర్స్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటించారు. ఇందుకు సంబంధించి ప్రతి విషయం అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, షూటింగ్ పర్మిషన్లు జారీ చేయటం మొదలుకొని, నిర్ణీత వ్యవధిలో రాయితీ అందించటం వరకు ప్రతి ఒక్కటి పారదర్శకంగా ఉంటుందన్నారు. దేశంలో మరెక్కడా లేని అద్భుత సందర్శనీయ ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేయటం, ఈ ప్రోత్సాహకాల ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు. ఇందుకోసం రూపొందించిన వెబ్సైట్ ద్వాఆర అన్నివిషయాలు సమగ్రంగా తెలుసు కోవచ్చని ఉమాకాంత్ ప్రకటించారు. ఈఅవకాశం దక్షిణాది భాషా చిత్రాలన్నింటికీ వర్తిస్తుందని తెలిపారు. మధ్యప్రదేశ్ పర్యాటక సంస్థ కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని 'తప్పించుకోలేరు' చిత్రాన్ని తెరకెక్కించి. సౌత్ ఇండియాలనే తొలి సారి నగదు ప్రోత్సాహం అందు కున్న దర్శక,నిర్మాత రుద్రాపట్ల వేణుగోపాల్ తన అనుభవాన్ని పంచుకున్నారు. నిర్మాతలు ఆచంట గోపీనాథ్, బెక్కెం వేణుగోపాల్, డిఎన్రావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, యువదర్శకులు చందా గోవిందారెడ్డి, గౌతమ్ రాచిరాజు, రైటర్ రవిప్రకాష్ తదితరులను వేణు గోపాల్ మధ్యప్రదేశ్ టూరిజమ్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఉమాకాంత్చౌదరిని పరిచయం చేశారు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని ఆయన కోరార.తన రెండో చిత్రం మధ్యప్రదేశ్లోని పలు అద్భుతమైన లొకేషన్స్లో త్వరలో ప్రారంభం కానుందని వేణుగోపాల్ తెలిపారు.

# యూత్ఫుల్ ఎంటర్టైనర్గా 'చిక్లెట్స్'

ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా పనిచేసిన ఎం.ముత్తు దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం చిక్లెట్స్.. తెలుగు,తమిళ, భాషల్లో ఏక కాలంలో రూపొందుతోంది. ఈసినిమాను యూత్ఫుల్ ఎంటర్టైనర్గా తెరకెక్కిస్తున్నారు.. ఈసినిమాలో బాలనటుడిగా





సుపరి చితుడైన సాత్విక్ వర్మ, జాక్ రాబిన్సన్, రీజీమ్ హీరో లుగా నటిస్తున్నారు. నయన్ కరిష్మా, అమిర్తా హల్దార్, మంజీరా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎస్ఎస్బి ఫిల్మ్ బ్యానర్లో ఏ.శ్రీనివాసన్ గురు ఈచిత్రాన్ని రెండు భాషల్లో నిర్మిస్తున్నారు. పూర్తి యూత్ కంటెంట్తో ఈచిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించారు. బాలమురళి బాలు సంగీతం అందిస్తున్నారు.. అజిత్ వలిమై సినిమాకు ఎడిటర్గా పనిచేసిన విజయ్ వేలుకుట్టి ఈసినిమాను ఎడిట్ చేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్లుక్ను ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల విడుదల చేశారు.

# ఆనంద్ రవి 'కోరమీను' టీజర్



ఆనంద్ రవి హీరోగా ఫుల్ బాటిల్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై పెల్లికూరు సమన్య రెడ్డి నిర్మిస్తున్న సినిమా కోర మీను..శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తు న్నారు. స్టార్ డైరెక్టర్ గోపీ చంద్ మలినేని ట్విట్టర్ ద్వారా ఈసినిమా టీజర్ ను విడుదల చేశారు.. దర్శకుడు మాట్లాడుతూ, టీజర్ను విడుదల చేసిన గోపీ చంద్కు ధన్యవాదాలు తెలిపారు. కథ విషయానికొస్తే.. జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసుల మీసాల రాజు మీసాలు ఎవరు తీసేశారనేది ఆసక్తికరమైన అంశంగా ఉంటుందన్నారు. ఓ డ్రైవర్ అహంకారంతో కూడిన ,బాగా డబ్బున్న అతని యజ మాని, వైజాగ్లో శక్తివంతమైన పోలీసు..ఈ ముగ్గురి పాత్రల చుట్టూ కథ ఉంటుం దన్నారు. మంచి కంటెంట్తో వస్తున్న చిత్రమన్నారు. అందరికీ నచ్చుతుం దన్నారు. కోటి పాత్రలో ఆనంద్రవి, కరుణగా హరీష్ ఉత్తమన్, మీసాల రాజు పాత్రలో శత్రు, మీనాక్షిగా కిశోరీ దత్రక్, దేవుడు పాత్రలో రాజా రవీంద్ర, సిఐ పాత్రలో గిరిధర్ తదితరులు నటిస్తున్నారని తెలిపారు.

# పరగడుపునే ఇవి తీసుకోవాలట!



కొందరికి నిద్ర లేచింది ఆలస్యం.. కాఫీ లేద టీ గొంతులో పడకపోతే ఉండలేరు. అయితే వీటికి బదులు పరగడుపున కొన్ని పదార్థాల్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇలా తీసుకోవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా మ సొంతమవుతాయట! అయితే ఆలస్యమెందుకు.. ఆ పదార్థాలేంటో తెలుసుకొని మనమూ వాటితో రోజును ప్రారంభించేద్దాం ..



**ఉసిరి...** ఉసిరిలో విటమిన్-సి అధికంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో తోడ్పడతాయి. ఈ క్రమలో పరగడుపునే దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. ఉసిరి గుజ్జును గోరువెచ్చని నీటిలో కలుపుకొని ఉయాన్నే తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఉసిరిలో చర్మ సౌందర్యం, శిరోజాల సంరక్షణకు సంబంధించిన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయట! క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం ద్వారా చర్మానికి మెరుపు, జుట్టుకు పట్టుత్వం అభిస్తాయి.



**తేనె...** పరగడుపునే గోరువెచ్చటి నీటిలో తేనెను కలిపి తీసుకోవడం ద్వారా బోలెడు ఆరోగ్య ప్రయోజ నాలు సొంతం చేసుకోవచ్చు. ఇందులోకి కాస్త నిమ్మరసం జోడిస్తే రుచితోపాటు రోగనిరోధక శక్తిని సైతం పెంపొందించకోవచ్చు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలోని హానికారక బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులతో పోరాడడానికి కావాల్సి న శక్తిని శరీరానికి అందిస్తాయి. ఇలా తేనెను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువు నుంచి కూడా ఉపశమనం పొందచ్చు. చర్మ సౌందర్యమై ఇనుమడిస్తుంది.



**తులసి...** అలాగే రోజూ తులసి ఆకులను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చు. ఐదు తులసి ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ ఆకులు తినాలి. నీటిని తాగాలి. తద్వారా దగ్గు, జలుబు లాంటి ఇన్ఫెక్షన్ల నుంచి తక్షణ ఉపమశమనం పొందచ్చు. అంతేకాదు తులసి రసంతాగితే చర్మానికి, శిరోజాలకు, దంతాలకు కూడా ఎంతో మంచిదంటున్నారు నిపుణులు.

**వెల్లుల్లి...** సహజసిద్ధమైన యాంటీ బయాటిక్‌గా పిలిచే వెల్లుల్లిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు లాంటి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించి గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా కాపాడతాయి. అందుకే వెల్లుల్లిని రోజూ తినే ఆహారంలో భాగం చేసుకోవడంతోపాటు పరగడుపునే వెల్లుల్లిని తీసుకోమంటున్నారు



నిపుణులు. ఈ క్రమంలో ఉదయాన్నే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవాలి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు కూడా దూరమవుతాయి. ఉదయాన్నే కాఫీ, టీలు తాగే బదులు పైన చెప్పిన పదార్థాలను ట్రై చేయండి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ❑

# ఆమె ముందు వైకల్యమే తలవంచింది..



**పోలియో ఆమె అడుగులని తడబడేలా చేసిందే కానీ.. ఆమె లక్ష్యాలు, ఆశయాలని చేరుకోకుండా ఆపలేకపోయింది. జుబేదా పట్టుదల ముందు వైకల్యమే తలవంచింది. ఆమె తనలాంటి వారికి అండగా నిలబడటం కోసం ఏవ చేసిందో తెలుసుకుందాం..**

మాది మెదక్ జిల్లా సంగారెడ్డి మండల కేంద్రం కంది గ్రామం మేం నలుగురు అక్కాచెల్లెళ్లం, ఒక తమ్ముడు పోలియో వల్ల నా ఎడమ కాలు పని చేయదు. దాంతో చేతులతోనే నడిచేదాన్ని. బడికి వెళ్లడానికి చాలా కష్టమయ్యేది. నాన్న ఎత్తుకొని తీసుకొచ్చి, తీసుకెళ్లే వారు. ఆ తర్వాత క్రసాయంతో నడవడం మొదలుపెట్టాను. అలా కష్టపడి తొమ్మిదో తరతి వరకు చదువుకున్నా. ఒకసారి తెలిసిన వాళ్లు నీలాంటి వాళ్లకి ప్రభుత్వం టెలిఫోన్ బూత్‌లు పెట్టుకోవడానికి అవకాశం కల్పిస్తుంద'ని అన్నారు. దాంతో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం చుట్టూ తిరిగేదాన్ని. ఎనిమిది నెలల పాటు తిరిగిన ఆ పని కాకపోవడంతో నిరాశ పడ్డాను. నా కష్టం చూసి ఇంట్లోవాల్లు 'ఇదంతా అవసరమా' అనేవారు. ఓ దశలో చనిపోవాలని పించింది. సరిగ్గా అదే సమయంలో నాలో ఆశలు నింపుతూ బిఎస్ఎన్ఎల్ నుంచి ఫోన్ వచ్చింది. ఈ క్రమంలోనే ఒక ఆర్జీ సరైన వాల్లకి చేరుకోడానికి ఏం చేయాలి. ఎవరిని సంప్రదించాలి అనే విషయాలు తెలిశాయి.


**సౌర ఉత్పత్తులతో..** గూడు ఒక్కటే సరిపోదు కదా.. ఉపాధి కూడా దొరికినప్పుడే జీవితం సజావుగా సాగుతుంది. ఇందుకోసం వైకల్యం ఉన్నవారికి ఉపాధినందించే విషయాల్లో శిక్షణ ఇప్పించాలనుకున్నా. అప్పటి పాలనాధికారి రోనాల్డ్‌రోస్‌ను కలిసి విజ్ఞప్తి చేశాను హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఎన్ఐఆర్‌డి శిక్షణ కేంద్రం అధికారులతో ఆయన మాట్లాడారు. సోలార్ మినీ ఎల్ఇడి దీపాల తయారీలో శిక్షణ ఇప్పించారు. చర్లపల్లికి చెందిన త్రైవ్ మినీ సోలార్ ప్రైవేటు పరిశ్రమలో మేమంతా శిక్షణ పూర్తి చేసుకున్నాం. శిక్షణ అనంతరం సంగారెడ్డిలోని పాత డిఆర్‌డిఎ కార్యాలయం ఆవరణలో దివ్యాంగ్ సోలార్ సొసైటీని ఏర్పాటు చేశాం. దీని ఆధ్వర్యంలో సోలార్ లైట్లను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్నాం. సోలార్ దీపాల తయారీ తోపాటు మరింతమందికి ఉపాధి చూపాలన్న లక్ష్యంతో ఏకరూప దుస్తుల తయారీ పైదృష్టిసారించా. ప్రస్తుతం అధికారుల అనుమతితో రామచంద్రాపురం మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందిస్తున్నాం.

**నాలాంటి వాళ్లకోసం..** కలెక్టర్ కార్యాలయం ఎదురుగానే మా టెలిఫోన్ బూత్ ఉండేది. నాలాగే ఎంతోమంది కలెక్టరేట్‌లో ఆర్జీలు పెట్టుకోవడం, చెప్పులు అరిగేలా తిరగడం గమనించాను. నాకు తెలిసినంతలో అలాంటి వారికి సాయపడాలని అనుకున్నాను. టెలిఫోన్ బూత్ బాధ్యతలు నాన్నకు అప్పగించా. వికలాంగులకు అండగా ఉండే యాక్షన్ ఇండియా అనే ఎన్జీవోతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొనేదాన్ని. వికలాంగులందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశా. చైతన్యం సంఘాన్ని ఏర్పాటు చేసి వాళ్ల టెలిఫోన్ బూత్‌లు పెట్టుకోడానికి సహకరించాం. వాళ్లకి ఓ నీడ కల్పించడం కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డా. చివరికి మా ఊర్లోనే 126 మందికి 100 గంజాల చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించారు. ❑

# ముఖానికి వ్యాయామం..

ముప్పయ్యో పడిలోకి అడుగుపెట్టామో లేదో.. ముడతలు, వృద్ధాప్యఛాయలంటూ కంగారుపడే అమ్మాయిలెందరో. అందుకే క్రీములకు తెగ ఖర్చు పెట్టేస్తుంటాం. పూర్తిగా వాటిపైనే ఆధారపడక ఈ ఫేస్ ఎక్సర్‌సైజ్‌లనూ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.

- మెడ దగ్గర చర్మం ముడతలు పడినట్లు అనిపిస్తోందా? నెమ్మదిగా అది డబుల్ చిక్‌కీ దారి తీయొచ్చు. అలాంటప్పుడు.. నిటారుడగా నిల్చొని తలను వీలైనంత వెనక్కి వంచండి. నాలుకను పై పెదవికి ఆన్చి కొద్దిసేపు అలాగే ఉంచండి. మెడ నొప్పి అనిపించగానే యధాస్థితికి వచ్చేయాలి. ఇలారోజూ ఐదు సార్లు చేస్తే సరి.



- నుదుటిమీద గీతల్ని తగ్గించుకోవాలా? అయితే ఆశ్చర్యపోండి. ఏం లేదూ.. కళ్లను వీలైనంత పెద్దగా చేసి,వీలైనంత సేపు ఉంచండి. ఇలా రోజుకు 8-10 సార్లు చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.
- ఉబ్బిన కళ్లు, కంటి చివరన గీతలు.. వృద్ధాప్యఛాయలకు సంకేతాలే. వీటిని తగ్గించాలంటే, మధ్య వేళ్లను కనుబొమల వద్ద ఉంచి రెండు చూపుడు వేళ్లతో కను కొనలవద్ద ఒత్తినట్లుగా ఉంచాలి. తలను నిటారుగా ఉంచి, పైకి చూడటం, గట్టిగా కళ్లు మూయడం లాంటివి చేయాలి. ఇలా 6-10 సార్లు చేసి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- నోరు తెరచి పెదాలను లోపలికి ముడవాలి. తలను పైకెత్తి గడ్డం దగ్గర వేలితో గట్టిగా లాగి పట్టి ఉంచాలి. నెమ్మదిగా నోరు మూయడం తెరవడం చేయాలి. ఇలా అయిదుసార్లు చేశాక పళ్ల కనిపించకుండా నవ్వినట్లుగా చేయాలి. దీన్ని రోజూ అయిదారుసార్లు చేస్తే సరి. బుగ్గల దగ్గర సాగినట్లుగా తయారవుతున్న చర్మానికి చెక్ పెట్టేయొచ్చు. ❑

# పిల్లలకు పనుల్లో అవగాహన..

సంస్థలు నియామకాల్లో అభ్యర్థుల నుంచి కొన్ని నైపుణ్యాలను ఆశిస్తా యని తెలుసు కదా! ఇవి ఉద్యోగానికే పరిమితం కావు వ్యక్తిత్వానికీ ముడిపడి ఉంటాయి! వీటిలో కొన్నింటిని చిన్న వయసులోనే నేర్పించొచ్చు. అవేంటంటే..

- పిల్లలకు ఏదైనా సమస్య వచ్చిందనుకోండి! మీరు హైరానా పడకండి. చిన్నదే అనిపిస్తే సాయం చేయకండి. పరిష్కారాన్ని వాళ్లనే ఆలోచించమనండి. అవసరమైతే చిన్న చిన్న సూచనలు చేస్తే సరి! దాంతో వారికి సమస్యా పరిష్కార నైపుణ్యాలు అలవడతాయి.
- వాళ్ల దుస్తులు, ఆహారం, బొమ్మల ఎంపిక నిర్ణ యాన్ని వాళ్లకే ఇస్తుండండి. అయితే రెండు మాత్రమే, ఇంత ధరలోనే వంటి నిబంధనలు తప్పనిసరి. దీనివల్ల ఆలోచన శక్తి, విశ్లేషణ, ఎంపిక, నిర్ణయంతీసుకోగల నైపుణ్యాలూ అలవడతాయి.
- సమయపాలన.. ఇది పెద్దా చిన్న అందరికీ ముఖ్యమే. పొద్దున్నే లేవడం, పదే పదే సమయం గుర్తుచేస్తుండటం లాంటివి చేస్తుంటే వాళ్లకు అలవాటు అవదు కదా! ఓ అలారం కొనివ్వండి. సమయానికి వాళ్లనే సిద్ధమవమనండి. ఆలస్యమై పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వచ్చినా మీరు మనసు కఠినం చేసుకోవాల్సిందే!
- మొక్కల పెంపకం, వాటికి నీళ్ల పోయడం, చెట్ల దగ్గర చెత్తను శుభ్రం చేయడం వంటి వాటి ల్లో పిల్లల్నీ భాగస్వాముల్ని చేయండి. బాధ్యత తెలుస్తుంది. పర్యావరణంపై



అవగాహన ఏర్పడుతుంది. దీని వల్ల పిల్లల్లో సునితత్వం పెరుగుతుంది. ❑

## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



# 'జ్వాలాతోరణం'

శివకేశవులిద్దరికి అత్యంత ప్రీతికరమైన, అత్యంత మహిమాన్వితమైన రోజు 'కార్తీకపూర్ణమి' ఈ రోజున వ్రతం, స్నాన, దాన దీపదాన, జ్వాలతోరణోత్సవంవల్ల అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెప్పబడింది. కార్తీక పూర్ణమి రోజున కార్తీక స్నానం ఆచరించి శివకేశవులను పూజించడంతోపాటు సాయంత్రం శివాయాలతో జరిగే జ్వాలలాతోరణాత్సవంను దర్శించాలని చెబుతారు. కార్తీక పూర్ణమినాటి సాయంత్రం శివాలయాల్లోని ఆలయ ప్రాంగణంలో ప్రధాన ఆలయానికి ఎదురుగా రెండు ఎత్తైన క్రలను నాటి మరో క్రను ఆరెండింటిని కలుపుతూ అడ్డంగా కట్టి, ఆ క్రను ఎండుగడితో చుట్టి, ఆగడ్డిని నిప్పుతో వెలిగిస్తారు.



ఇది మండుతూ తోరణంలాగా ఉంటుంది. దీనిని 'జ్వాలాతోరణం' అంటారు. తరువాత శివపార్వతులను పల్లకిలో ఉంచి ఈ జ్వాలలాతోరణం కింద తప్పుతారు. ఈ ఉత్సవానికి 'జ్వాలాతోరణోత్సవం' అనిపేరు ఈ జ్వాలాతోరణోత్సవాని దర్శించడంతోపాటు దీపదానోత్సవం చేయాలని చెబుతారు. కార్తీక పూర్ణమినాడు శివలయాలలోగాని, వైష్ణవాలయాలలో గానీ దీపాలు వెలిగించాలి. ఆలయ గోపురం వద్దగానీ, దేవుడి సన్నిధిలోగాని ఆలయ ప్రాంగణంలోగాని దీపాలు వెలిగిస్తే జన్మ జన్మ పాపాలు హరింపబడి ఇహలో సౌఖ్యం, పరలోమోక్షం లభిస్తుందని చెబుతారు. ఈ రోజున ఉసిరికాయపైన ఆవునెయ్యితో తడిపిన వత్తులను ఉంచి వెలిగించడం అత్యంత శ్రేష్టం. అలాగే అరటి దోప్పలోగానీ, తమలపాకు మీదగాని దీపం ఉంచి నీటిలో వదలడం కూడా పుణ్యమే.

-కాయల నాగేంద్ర



ఆధ్యాత్మికం

# స్వెట్టర్ల జాగ్రత్త..

చలికాలం మొదలైది రాత్రి చల్లగా ఉంటుంది. చలికాలం కాకపోయినా వాతావరణం చలిగా అనిపిస్తే పిల్లలకు స్వెట్టర్లను వేస్తాం. జ్వరం, జలుబు వంటి అంటురోగాలకు దూరంగా ఉండేందుకు ముందుజాగ్రత్తల్ని పాటిస్తాం. ఇలా స్వెట్టర్లను వాడుతున్నప్పుడు ఒకటి ఉతికినపుడు మరొకటి వేయవచ్చు. మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది.



వాటినెలా ఉతకాలో, మరో సంవత్సరానికి ఎలా భద్రపరచుకోవాలో తెలుసుకుందాం.


◆ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏమాత్రం దెబ్బ తగలకుండా బ్రష్ చేయాలి. ◆ బాగా వేడినీటిని వాడకూడదు. సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలే గానీ పిండ కూడదు. ◆ ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆర వేయాలి. అంతేగాని క్లిప్పులకు పెట్టి వేలాడ దీయ కూడదు. ◆ ఎక్కువ సమయం ఎండలో ఆరవేయ కూడదు. రంగుపోయే అవకాశం ఉంది. ◆ ఇస్త్రీ చేసేట పుడు స్వెట్టర్‌పైన కాగితంగాని లేదా (వేరుచేసిన) వస్త్రంగాని ఇస్త్రీ చేసుకోవాలి. స్వెట్టర్లను రగ్గులను లాండ్రీకి వేయడం కంటే సొంతంగా ఇంట్లో ఉతుక్కోవడం స్వెటర్ల మన్నిక విషయంలో ఎంతైనా అవసరం. ❑





# అందమైన 'లేయర్ జ్యుయెలరీ'

నగల్లో సరికొత్త ట్రెండ్లు నిరంతరం పుడుతూనే ఉంటాయి. వాటి ఆదరణ కూడా అలాగే సాగుతూ ఉంటుంది. అలా చెప్పుకోదగిన జ్యువెలరీ ట్రెండ్.. 'లేయర్ జ్యువెలరీ'! ఈ తరహా స్టయిల్‌లో నెక్లెస్‌లు, మొదలుకుని ఉంగరాల వరకూ ఉన్నాయి.



**లేయర్ నెక్లెస్ :** వేర్వేరు పొడవులతో ఉన్న గొలుసులను ఒకదాని కింద ఒకటిగా అమర్చి తయారుచేసే ఈ రకం నెక్లెస్ మెడలో నిండుగా కనిపిస్తుంది. సన్నటి చెయిన్లే అయినా ఐదు లేదా ఆరు ఉండటం వల్ల భారీ లుక్ కూడా వస్తుంది. నాలుగు వరసలను కలుపుతూ ఓ వైపు పెద్ద పెండెంట్ ఉన్నవి సరికొత్త ఫ్యాషన్. వేడుకల్లో ఈ రకం నగపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు రెండింటికీ నప్పుతుంది.

**లేయర్ బ్యాంగిల్స్:** ఇది కూడా కొత్త ట్రెండే ! పెద్ద సైజు మొదలుకుని చిన్న సైజు వరకూ మోచేతి దిగువ నుంచి ముంజేతి వరకూ ధరిస్తే. దాన్నే



లేయర్ బ్యాంగిల్ స్టయిల్ అంటారు. ఇందుకోసం పెద్దవి కాకుండా మధ్యస్తంగా ఉండే గాజులు ఎంచుకోవాలి. అన్ని గాజులూ ఒకే రకంగా ఉండాలి. రాళ్లు పొదిగి నవైతే అన్నీ అవే ఉండాలి. సాదా గాజులైనా అన్నీ అవే గాజులుండాలి. లేయర్ బ్యాంగిల్స్ టీనేజీ అమ్మాయిలకు చక్కగా నప్పుతాయి.

**లేయర్ బ్రేస్‌లెట్స్:** గాజులువేసుకోవటానికి ఇష్టపడని వాళ్ల కోసమే ఈ స్టయిల్. ఫ్యాన్సీ డ్రెస్సులను ఇష్టంగా ధరించే అమ్మాయిలకు లేయర్ బ్రేస్‌లెట్లు బాగా సూటవుతాయి. ఒకే చేతికి వేసుకునే ఈ బ్రేస్‌లెట్లు మోకాళ్ల వరకూ ఉండే స్కర్ట్‌లు, మినీలు వేసుకునే వాళ్లకు సూటవుతాయి.



**లేయర్ రింగ్స్ :** వేలి ఉంగరాలు నాలుగైదు కలిపి పెట్టుకుంటే చేతికే అందమొస్తుంది. ఒకే ఒక భారీ ఉంగరం బదులు ఇలా సైజులవారీ గా ఉంగరాలు ధరించటం లేటెస్ట్ ఫ్యాషన్. ఆధునికం లేదా సాంప్రదా యం.. ఎలాంటి వస్త్రధారణకైనా ఈ రకం ఉంగరాల స్టయిల్ బాగుం టుంది. కొన్ని సాదా, మరికొన్ని రాళ్లు పొదిగినవి.. ఇలా ప్రయోగాలు చేసి నప్పిన ఉంగరాలను లేయర్లుగా ధరించాలి. ❑



# జింబాబ్వేపై విజయంతో సెమీస్‌కు భారత్ ఎంట్రీ

## 71 పరుగుల తేడాతో భారత్ విక్టరీ

### ఇంగ్లండ్‌పై సెమీస్‌లో తలపడుతున్న టీమిండియా

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో సిడ్నీలో జరిగిన చివరి సూపర్12 మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ 71 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 186 పరుగులుచేసింది. సూర్యకుమార్‌యాదవ్ 25 బంతుల్లో నాలుగు సిక్స్‌లు ఆరుఫోర్లతో 61 పరుగులుచేసాడు. కెఎల్‌రాహుల్ 35 బంతుల్లో మూడు సిక్స్‌లు మూడు ఫోర్లతో 51పరుగులు చేసాడు. టాస్ గెలిచిన భారత్‌మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే మరోసారి కెప్టెన్ రోహిత్‌శర్మ నిరాశపరిచాడు. 13 బంఒతుల్లో రెండుఫోర్లతో 15పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ముజారబానీ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి మసకద్జాకు చిక్కాడు. తర్వాత వచ్చిన కోహ్లీ ఉన్నంతసేపూ స్వేచ్ఛగా ఆడాడు. 25 బంతుల్లో రెండుఫోర్లతో 26 పరుగులుచేసాడు. సిక్స్ కొట్టేప్రయత్నంలో క్యాచౌట్ అయ్యాడు. దినేశ్‌కార్తీక్‌స్థానంలో జట్టులోకి వచ్చిన రిషబ్‌పంత్ ఐదు బంతుల్లోమూడు పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక జింబాబ్వే బౌలర్లలో సీన్ విలియమ్స్ రెండు వికెట్లు తీయగా రిచర్డ్ నగరవ, ముజారబానీ, సికిందర్‌రజా ఒక్కో వికెట్ తీసారు. 187 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 17.2ఓవర్లలో 115 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్‌మూడు వికెట్లు తీయగా మహ్మద్ షమీ హార్ధిక్‌పాండ్యా రెండేసి వికెట్లు తీసారు. భువనేశ్వర్, హార్ష్‌దీప్‌సింగ్ ఒక్కో వికెట్ తీసారు. సెమీస్ భారత్ ఇంగ్లండ్‌తో తలపడుతోంది. పాకిస్థాన్ న్యూజిలాండ్‌తోపోటీపడుతుంది.

## లైంగిక వేధింపులకేసులో శ్రీలంకక్రికెటర్ అరెస్టు

**మెల్‌బోర్న్:** టి20ప్రపంచకప్‌కోసం ఆసీస్‌పర్యటనకు వచ్చినశ్రీలంకక్రికెటర్ దనుష్క గుణతిలక లైంగికవేధింపులకేసులో అరెస్టు అయ్యాడు. సిడ్నీపోలీసులు ఆదివారం మధ్యాహ్నం దనుష్కను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. డేటింగ్ వెబ్‌లో పరిచయం అయిన 29 ఏళ్ల మహిళను లైంగిక వాంఛ తీర్చాలని వేధించాడని ఫిర్యాదుచేసింది. ఆమె ఫిర్యాదుమేరకు సిడ్నీ నగరపోలీసులు కేసునమోదుచేసి దనుష్కను విచారిస్తున్నారు. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత సెమీస్‌రేసునుంచి తప్పుకుని స్వదేశానికి బయలుదేరిన శ్రీలంకజట్టు దనుష్క గుణతిలక లేకుండానేవెళ్లిపోయింది. అయితే దనుష్క పేరు చెప్పనిపోలీసులు లేంగిక వేధింపుల కేసులో శ్రీలంక ఆటగాడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. నిందితుడికి కొంతకాలం క్రితమే ఆన్‌లైన్‌డేటింగ్ వెబ్‌లో29ఏళ్ల మహిళపరిచయం అయిందని, నవంబరు 2న ఆ మహిళను కలుసుకునేందుకు ఆతడు రోజ్‌బేలోని ఆమె ఇంటికి వెళ్లాడని అక్కడ ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడని సిడ్నీక్రైమ్ విభాగం వెల్లడించింది. నమీబియాతో జరిగిన తొలిమ్యాచ్‌లో గుణతిలకను ఆడించింది. ఈమ్యాచ్ తర్వాత గాయంతో టోర్నమెంట్‌కు దనుష్క దూరం అయ్యాడు. జట్టుసభ్యులతోకలిసి అక్కడే ఉంటున్నాడు. ఈక్రమంలోనే లైంగికవేధింపులకు పాల్పడినట్లు సిడ్నీపోలీసులు చెపుతున్నారు.

# దటీజ్ సూర్యభాయ్!

## జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన ఎస్కేవై



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా మెల్‌బోర్న్‌వేదికగా జరిగిన భారత్ జింబాబ్వేమ్యాచ్‌లో సూర్యకుమార్‌యాదవ్ ప్రత్యర్థులకు చుక్కలుచూపించాడు. 360 డిగ్రీస్ ఆటతో బౌలర్లకు వణుకుపుట్టించాడు. కళ్లుచెదిరే షాట్లతో జింబాబ్వే బౌలర్లను ఆటాడుకున్నాడు. సూర్యకుమార్‌యాదవ్ కొట్టేషాట్లు అర్థం కాక జింబాబ్వే బౌలర్లు తికమక పడ్డారు. ఎలా బౌలింగ్ వేయాలో అర్థంకానిపరిస్థితిలోకివెళ్లారు. 244 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 25 బంతుల్లోనే 61 పరుగులుచేసాడు. ఈక్రమంలో టి20 ప్రపంచకప్‌లో తన నాలుగో ఫాస్ట్ ఫిఫ్టీని నమోదుచేసాడు. దీనితో ఎస్కేవైపై నెట్టింట ప్రశంసలు కురుస్తున్నాయి. స్కై ఈజ్‌ది లిమిట్ అంటూ సూర్యను ఆకాశానికెత్తేస్తున్నారు. సూర్యకు చెందిన పాతఫోటోలను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తున్నారు. మనోడు చిన్నప్పటినుంచీ అంతే అంటూ వ్యాఖ్యలుచేస్తున్నారు. సూర్య తన తండ్రితో ఉన్న ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. 1990 సెప్టెంబరు 14న సూర్యకుమార్ అశోక్‌యాదవ్‌జన్మించాడు. దేశీయ క్రికెట్‌లోముంబై జట్టుకు ఆడాడు. ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు డాడాడు. 2021 మార్చి 14న ఇంగ్లండ్‌పై టీమిండియాలో తన తొలి టి20 మ్యాచ్ ఆడాడు. 2022 నవంబరు1న ఐసిసి ర్యాంకింగ్‌లో నంబర్‌వన్ అంతర్జాతీయ టి20 బ్యాటరన అయ్యాడు. 2021 జులై 18న శ్రీలంకపై భారత్ తరపున తన వన్డే అంతర్జాతీయ వన్డేతో అరంగేట్రంచేసారు. సూర్యజెర్సీ నంబర్63.




# సఫారీలకు నెదర్లాండ్స్ షాక్

## 13పరుగులతో గెలిచిన డచ్‌జట్టు

### సెమీస్‌చేరకుండానే సఫారీల ఇంటిదారి

అడిలైడ్: టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాకు నెదర్లాండ్స్ షాకిచ్చింది. సెమీఫైనల్‌కు చేరుతుందని భావించిన సఫారీలను నెదర్లాండ్స్ ముంచేసింది. చోకర్స్‌గా ఉన్న సౌతాఫ్రికా జట్టు మరోసారి కీలకపోరులో చిత్తయింది. దాంతో సెమీస్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. సెమీస్‌చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై నెదర్లాండ్స్ 13 పరుగులతో నెగ్గింది. 159 పరుగుల భారత లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 145పరుగులే చేసి ఓటమి పాలయింది. దాంతో సెమీఫైనల్‌రేసునుంచి తప్పుకుంది. దక్షిణాఫ్రికా ఓడిపోవడంతో జింబాబ్వే మ్యాచ్‌లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా భారత్ సెమీఫైనల్‌కు చేరింది. నెదర్లాండ్స్ బౌలర్లలో బ్రాండన్‌గ్లోవర్ మూడు వికెట్లతో సఫారీ నడ్డి విరిచాడు. బాస్‌డీలీడ్ రెండు, ఫ్రెడ్‌క్లాసెన్ రెండేసి వికెట్లుతీసారు. రైలీ రోసో 25 టాప్ పరుగులచేసినట్లు నమోదయింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీలను నెదర్లాండ్స్ బౌలర్లు కట్టడిచేసారు. క్వింటన్ డీకాక్ 13, బవుమా 20, మార్కరమ్ 17, క్లాసెన్ 21, మిల్లర్ 17 పరుగులేచేసి కట్టకట్టుకుని ఓటమి చెందారు. కేశవ్‌మహారాజ్ ఒంటికాలితోకుంటుతూ 13 పరుగులుచేసి పోరాడినా జట్టుగెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఓడటంతో పాకిస్థాన్ బంగ్లాదేశ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుతుంది. అనుకున్నట్లుగానే పాక్ సెమీస్‌కు చేరింది. టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 158 పరుగులుచేసింది. కోలిన్ అకర్‌మన్ 41పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టామ్‌కూర్‌కూడా 35పరుగులుచేసాడు. ఇక ఓపెనర్లుమైబర్గ్ 37, మ్యాక్స్ ఓడౌడ్ 29 పరుగులతో తమ వంతు కీలకంగా నిలిచారు. మైబర్గ్, ఓడౌడ్‌లు తొలివికెట్‌కే 58 పరుగులుజోడించారు. చివరిలో అకర్‌మన్ సఫారీల పేస్‌బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. చివరి రెండు ఓవర్లలో ఏకంగా 31పరుగులురావడంతో నెదర్లాండ్స్ భారీ స్కోరు నమోదుచేసింది.

# బంగ్లాపై ఎట్టకేలకు పాకిస్థాన్ విజయం

## ఐదు వికెట్ల తేడాతో గెలిచి సెమీస్‌కు రెడీ

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై ఐదు వికెట్ల తేడాతో 11 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌గెలిచి సెమీస్ పోరుకు సిద్ధం అయింది. పాకిస్థాన్ 18 ఓవర్లలో ఐదు వికెట్లునష్టానికి 128 పరుగులుచేసింది. మహ్మద్‌రిజ్వాన్ 32 బంతుల్లో 32పరుగులుచేసాడు. మహ్మద్ హ్యారిస్ 18 బంతుల్లో 31పరుగులుచేసి జట్టు విజయానికి కీలకంగా నిలిచారు. ఈ విజయంతోగ్రూప్‌వన్‌లో ఆరుపాయింట్లు సాధించిన పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరింది. స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు ఓపెనర్లు బాబర్ ఆజమ్ 25, రిజ్వాన్‌లు బోణీచేసారు. రిజ్వాన్ ఇచ్చిన క్యాచ్‌ను బంగ్లా కీపర్‌నురుల్‌హసన్ జారవిడిచాడు. దాంతో బతికిపోయిన రిజ్వాన్ మంచి ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపు ఇబ్బంది పడ్డ బాబర్ ఆజమ్‌ను నసుమ్ అహ్మద్ పెవిలియన్‌కు పంపాడు. కాసేపటికే రిజ్వాన్‌కూడా ఔట్ అయ్యాడు. నవాజ్ నాలుగుపరుగులకే రనౌట్ అయ్యాడు. క్రీజులోకి వచ్చిన హ్యారిస్ రవూఫ్ భారీ షాట్లు ఆడటంతో పాకిస్థాన్ విజయానికి చేరువయింది. చివరిలో హ్యారిస్‌తోపాటు ఇఫ్తికర్ అహ్మద్‌లు ఔట్‌కావడంతో పాక్ జట్టులో ఆందోళన కలిగింది. అయితే షాన్‌మసూద్ చివరివరకూ ఉండి జట్టును గెలిపించాడు. అంతకుముందు టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 127 పరుగులుచేసింది. షాహీన్ ఆఫ్రిది నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించాడు. షాదాబ్‌ఖాన్ రెండు వికెట్లతో రాణించాడు. బంగ్లా బ్యాటింగ్‌లోనజ్ముల్ షాంటో 48 బంతుల్లో 54 పరుగులుచేసాడు. సౌమ్యసర్కార్ 20పరుగులతో పర్వాలేదనిపించాడు. చివరిలో ఆషిఫ్ హుస్సేన్ 20 బంతుల్లో 24 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ధీటైన బ్యాటింగ్‌చేసాడు.



# తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి


**న్యూఢిల్లీ, నవంబరు 6:** తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ రాబడిని పొందాలంటే పోస్టాఫీసుల్లో అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. బ్యాంకుల మాదిరిగానే పోస్టాఫీసుల్లో పలు రకాల పథకాలు ఉన్నాయి. ప్రజలు మరింతగా రాబడి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం పోస్టా



ఫీసుల్లో పథకాలను ప్రవేశపెడుతోంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు వివిధ రకాల పథకాలలో చేరి ఇన్వెస్ట్‌మెంట్ చేసే పెట్టిన పెట్టుబడి కంటే ఎక్కువ మొత్తంలో లాభాలు పొందవచ్చు. ఆదాయపు పన్ను సెక్షన్ 80సి కింద మినహాయింపు ప్రయోజనాలను పొందేటువంటి కొన్ని పథకాలు ఉన్నాయి. అవి సుకన్య సమృద్ధి యోజన. ఈ పథకం ద్వారా కూడా మెచ్యూరిటీ తర్వాత మంచి రాబడి పొందవచ్చు. ఈ పథకం బ్యాంకులతో పాటు పోస్టాఫీసుల్లో కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పథకం కూతురు వివాహం, చదువుల నిమిత్తం ఉపయోగపడనుంది. ఈ పథకంలో పెట్టిన పెట్టుబడిపై 7.6శాతం వడ్డీ లభిస్తుంది. మీరు 90 రోజుల నుంచి 10 సంవత్సరాల వయసు గల ఆడపిల్లల కోసం ఈ పథకంలో చేరేందుకు ఖాతాను తీయవచ్చు. ఇందులో మీరు ప్రతి సంవత్సరం కనిష్టంగా రూ.250, గరిష్టంగా రూ.1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ఆదాయపు పన్ను సెక్షన్ 80సి కింద మినహాయింపుపొందవచ్చు. ఆడపిల్లకు 21యేళ్లు నిండిన తర్వాత మీరు మొత్తాన్ని ఖాతా నుంచి ఉపసంహరించుకోవచ్చు. అదేవిధంగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల మంచి లాభాలు పొందవచ్చు. అలాగే పన్ను ఆదా చేసుకునే ప్రయోజనం కూడా పొందవచ్చు. ఈ పథకంపై 7.1శాతం రాబడిని పొందవచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాల పాటు డబ్బును ఇన్వెస్ట్‌మెంట్ చేయాల్సి ఉంటుంది. ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీస పెట్టుబడి మొత్తం రూ.500, గరిష్ట మొత్తం రూ.1.లక్షలు. మూడేళ్ల తర్వాత మీరు దానిపై రుణం కూడా పొందవచ్చు. ఐదేళ్ల తర్వాత అవసరమైతే మీరు ఈ ఖాతా నుంచి పాక్షిక ఉపసంహారణ కూడా చేసుకునే వెసులు బాటు ఉంటుంది. అదేవిధంగా సీనియర్ సిటిజన్‌ల కోసం పోస్టాఫీసుల్లో వివిధ రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టి మంచి రాబడి పొందవచ్చు. ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటే 60 యేళ్లు పైబడి ఉండాలి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే పన్ను ఆదా ప్రయోజనాలతో పాటు బ్యాంకు ఎఫ్‌డిల కంటే ఎక్కువ రాబడి పొందవచ్చు. ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మీరు 7.4శాతం వడ్డీరేటు లభిస్తుంది. మీరు చేసిన డిపాజిట్లపై ప్రతి మూడు నెలల తర్వాత వడ్డీ జమ అవుతుంది.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ సర్వీస్ ఛార్జీల్లో మార్పులు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపిపిబి) ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ సర్వీస్ ఛార్జీలను సవరించింది. సవరించిన రేట్లు డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. పేమెంట్స్ బ్యాంకు కాకుండా వేరే నెట్‌వర్క్‌కు చెల్లింపు చేస్తే, నెలకు ఒక లావాదేవీ ఉచితం. తదుపరి లావాదేవీలకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. వీటిలో నగదు డిపాజిట్లు, ఉపసంహారణలు, మినీ స్టేట్‌మెంట్‌లు ఉన్నాయని పేమెంట్స్ బ్యాంకు నోటిఫికేషన్‌లో తెలిపింది. నగదు ఉపసంహారణ, డిపాజిట్ కోసం ఉచిత లావాదేవీ పరిమితి తర్వాత 20 చెల్లించాల్సి ఉంటుంది. వస్తువులు, సేవల పన్ను చెల్లించాలి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మినీ స్టేట్‌మెంట్ కోసం పేమెంట్స్ బ్యాంకు రూ.5. సర్వీస్ ఛార్జీ వసూలు చేయబడుతుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, ఎఇపిఎస్ అనేది బ్యాంకు నేతృత్వంలోని మోడల్. ఇది ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించి ఏదైనా బ్యాంకు వ్యాపార కరస్పాండెంట్ ద్వారా మైక్రో ఎటిఎంలో ఆన్‌లైన్ ఇంటర్ ఆపరబుల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లావాదేవీలను అనుమతిస్తుంది. ఈ పద్ధతిలో ఆరు రకాల లావాదేవీలు చేయవచ్చు. ఆధార్ ఆధారితచెల్లింపు వ్యవస్థ అనేది నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన బ్యాంకు నేతృత్వంలోని మోడల్. ఈ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్ లావా దేవీలు మైక్రో ఏటిఎం. కియోస్క్, మొబైల్ పరికరాల ద్వారా ఆధార్ ప్రామాణీకరణతో ఏదైనా బ్యాంకు అధీకృత వ్యాపార కరస్పాండెంట్ ద్వారా చేయవచ్చు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆధార్ అనుసంధానిత ఖాతాదారులకు ధృవీకరణ ద్వారా వివిధ సేవలను అందించడానికి ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది.




# వాణిజ్యం


## 50% పడిపోయిన ఐటి కొలువులు

**ముంబై, నవంబరు 6:** గత మూడేళ్లలో తొలి సారిగా ఈ అక్టోబర్ నెలలో వైట్ కాలర్ జాబ్స్ మార్కెట్లో భారతీయ ఐటి రంగం వాటా 50 శాతం కంటే దిగువకు పడిపోయింది. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, అక్టోబర్‌లో ఐటి రంగం 1,06,000 యాక్టివ్ జాబ్ వేకెన్సీలను పోస్ట్ చేసిది. ఇది సెప్టెంబర్‌లో 1,21,000గా ఉంది. అంటే కేవలం ఒక్క నెలలో ఐటి ఉద్యోగ నియామకాల సంఖ్య ఏకంగా 12శాతం క్షీణించింది. ఇతర వైట్ కాలర్ జాబ్‌లతో పోలిస్తే ఐటి పరిస్థితి దిగజారింది. అయితే ఇదే సమయంలో ఇతర యాక్టివ్ ఉద్యోగ అవకాశాలు 5 నెలల కాలంలో తొలిసారిగా అక్టోబర్‌లో 2,25,000కి పెరిగాయి. గడచిన రెండు త్రైమాసికాల్లో వివిధ రంగాల్లో 80 లక్షల ఉద్యోగాల భర్తీకి పోస్ట్ చేయటంతో నియామకాల్లో భారీ పెరుగుదల నమోదైంది. ఐటి సేవల రంగం అక్టోబర్‌లో 60వేల యాక్టివ్ ఓపెనింగ్‌లతో డీలా పడింది. నియామకాల్లో విలువ ఏకంగా 14 శాతం తగ్గింది. ఇది గడచిన 22 నెలల్లోనే కనిష్టమైన సంఖ్య. ఆగస్టు నెలలో ఐటి సేవల సంస్థల నుంచి ఉద్యోగ నియా మకాల్లో 10శాతం తగ్గింపు ఉన్నట్లు నౌక్రిడాట్ కాం వెల్లడించింది. దేశంలో కరోనా మహమ్మారికి ముందు వైట్ కాలర్ జాబ్స్ మార్కెట్లో ఐటి రంగం 80శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రస్తుతం మాంద్యం, పెరిగిన ద్రవ్యోల్బణం కారణంగా కంపెనీలు ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కొత్త నియామకాలకు తాత్కాలికంగా బ్రేక్ చెప్పాయి. అమెరికా, యూరోప్, జపాన్, చైనా వంటి కీలక మార్కెట్లలో వృద్ధి క్షీణించడం, పెద్ద టెక్‌కంపెనీలు కూడా రిక్రూట్‌మెంట్ ప్లాన్లను తగ్గించుకుంటున్నాయి. అక్టోబర్‌లో నాన్-టెక్ సెక్టార్లో 53శాతం యాక్టివ్ ఉద్యోగాలు, ఆతిథ్యం అండ్ పర్యాటకం, బ్యాంకింగ్ అండ్ ఆర్థికసేవలు, తయారీ, ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్, ఆయిల్‌అండ్‌ఎనర్జీ, టెలికం రంగాలు వృద్ధిని నమోదు చేస్తున్నాయి. ఈ రంగాల్లో కొత్తనియామకాలు భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది.



## ఇన్వెస్టర్లకు రిలాక్సో ఫుట్‌వేర్ భారీ రిటర్నులు

**ముంబై, నవంబరు 6:** సుప్రసిద్ధ మనీ మేనేజర్ సౌరభ్ ముఖర్జీ కొనుగోలు చేసిన రిలాక్సో ఫుట్‌వేర్ లిమిటెడ్. ద్రవ్యోల్బణంతో పెరిగిన ముడి సరుకుల ధరల కారణంగా కంపెనీ రెండవ త్రైమాసిక లాభాలు 67 శాతం క్షీణించి రూ.22.4 కోట్లుగా నమోదైంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.939.45గా ఉంది. ఈ స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,448గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.910గా ఉంది. సుప్రసిద్ధ మనీ మేనేజర్ సౌరభ్ ముఖర్జీ మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్. ఇటీవలి కాలంలో ఒక టివి ఇంటరాక్షన్‌లో ఆయన మేనేజ్‌మెంట్ బృందం ఫుట్‌వేర్ రంగంలపై బలంగా ఉంది. ప్రస్తుతం మార్జిన్లు తగ్గడాన్ని తాము నెగెటివ్‌గా చూడడం లేదని వారు అన్నారు. గత త్రైమాసికంలో రిలాక్సో పనితీరుతో తాము సంతోషిస్తున్నామన్నారు. రిలాక్సో ఫుట్‌వేర్ షేర్లు సెప్టెంబర్ 2009 నుంచి



6,500శాతం మల్టీబ్యాగర్ రాబడులను అందిస్తోంది. రానున్న కాలంలో స్టాక్ మంచి పనితీరును కనబరుస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ధరల పెరుగుదల వల్ల మార్జిన్‌లపై ప్రభావం పడి తీవ్ర ఒత్తిడికి గురిచేయడం వల్ల త్రైమాసిక ఫలితాలు కొంత తగ్గినట్లు బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ప్రస్తుతం షేర్ ధర యేడాది కనిష్టానికి దగ్గరగా ఉన్నందున రానున్న కాలంలో 50శాతం వరకు ధర పెరగవచ్చని తెలుస్తోంది. రిలాక్సో ఫుట్‌వేర్ లిమిటెడ్ భారతదేశంలోని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న భారతీయ బహుళజాతి పాదరక్షల తయారీదారు. కంపెనీ విలువపరంగా దేశంలో అతిపెద్ద పాదరక్షల తయారీదారుగా ఉంది. ఆదాయంపరంగా రెండవ అతిపెద్ద కంపెనీగా కొనసాగుతోంది.

## ప్రాపర్టీలకు పెరుగుతున్న డిమాండ్

**ముంబై, నవంబరు 6:** కరోనా నేపథ్యంలో మొదలైన వర్క్ ఫ్రం హోం నేటికీ కొనసాగుతుండడంతో ద్వితీయ శ్రేణి పట్టణాలలోని ప్రాపర్టీలకు డిమాండ్ ఏర్పడింది. ప్రధాన నగరంలో ఇరుకిళ్ల మధ్యన ఉండడం బదులు శివారు ప్రాంతాలకు, హరిత భవనాలు, విస్తీర్ణం ఎక్కువగా ఉండే గృహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. కరోనా రెండోదశ ఉధృతి నేపథ్యంలో సూరత్, జైపూర్, పాట్నా, మొహాలీ, లక్నో, కోయంబత్తూరు వంటి ద్వితీయ శ్రేణిపట్టణాలలో ఆన్‌లైన్‌లో ప్రాపర్టీల శోధన గణనీయమైన వృద్ధిని నమోదు చేశాయని ఐఆర్ఐఎస్ తెలిపింది. ఆయా ద్వితీయ శ్రేణి పట్టణాలలో గృహ కొనుగోళ్లకు కొనుగోలు దారులకు ఆసక్తినికనబరుస్తున్నారని పేర్కొంది. నోయిడాలోని నోయిడా ఎక్స్‌టెన్షన్, ముంబైలోని మీరా రోడ్ ఈస్ట్, అంధేరి వెస్ట్, బోరివలీ వెస్ట్, బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతాలు ఈ యేడాది దేశీయ నివాస సముదాయ మార్కెట్‌ను లీడ్‌చేస్తాయని తెలిపింది. ఆన్‌లైన్‌లో రూ.2 కోట్లకు పైబడిని ప్రాపర్టీని శోధన ఒకటిన్నర శాతం వృద్ధి చెందిందని పేర్కొంది. గతంలో ప్రాపర్టీ కొనాలంటే ధర, వసతులు ప్రధాన అంశాలుగా ఉండేవి. కరోనా తర్వాతి నుంచి గృహ కొనుగోలుదారుల ఎంపికలో మార్పులొచ్చాయి. వైద్యసదుపాయాలకు ఎంత దూరంలో ఉంది? భద్రత ఎంత? అనేవి ప్రాధామ్యాలుగా మారాయని తెలిపింది. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వైద్య సదుపాయాలు, భద్రత, ఓపెన్ స్పేస్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్ట్‌లకు డిమాండ్ ఉంటుందని హౌసింగ్‌డాట్‌కామ్ గ్రూప్ సిఇఒ ధ్రువ్ అగర్వాలా తెలిపారు. 3 బిహెచ్‌కె, ఆపై పడక గదుల గృహాలలో అంతకుముందు యేడాదితో పోలిస్తే 2021లో 15శాతం వృద్ధి నమోదయిం దని పేర్కొన్నారు. అదే సమయంలో గతేడాది పెద్ద సైజు ప్లాట్లలో 42శాతం పెరుగుదల కనిపించింది. ప్రాజెక్ట్‌ల ఆలస్యం, దివాలా డెవలపర్లు వంటి ప్రతికూల వాతావరణం లోనూ నేషనల్ కేపిటల్ రీజియన్‌లో ప్రాపర్టీ శోధనలు గణనీయమైన స్థాయిలో పెరిగాయి. నోయిడా ఎక్స్‌టెన్షన్ ప్రాంతం ఆన్‌లైన్ ప్రాపర్టీ సెర్చింగ్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు ఈ రీజియన్‌లో పలు మౌలిక సదుపాయ ప్రాజెక్టులను ప్రకటించడం, ధరలు అందుబాటులో ఉండడం వంటివి ఈ రీజియన్‌లో ప్రాపర్టీల వృద్ధికి కారణమని తెలిపింది. ఐటి, ఫార్మా కంపెనీలు ఉద్యోగ నియామకాలను పెంచడంతో ముంబై, బెంగళూరు, ఢిల్లీ మార్కెట్లలో అద్దెలకు గిరాకీ పెరిగిందని పేర్కొంది. ఈ యేడాది దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ వృద్ధికి మరీ ముఖ్యంగా నివాస సముదాయ మార్కెట్లో ముంబై, బెంగళూరు, హైదరాబాద్ అత్యంత కీలకం కానున్నాయని అంచనా వేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.